అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శనివారం 27-1-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 26 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఢిల్లీలో ఎన్‌సీసీ క్యాడెట్‌ల కవాతు



తన నివాసంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి



ఖమ్మంలో ట్రాక్టర్లతో రైతుల ర్యాలీ

బీజేపీ విధానాలపై సమరశంఖం

కార్మిక, కర్షక ఐక్యపోరు షురూ..

- కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలపై నిరసన
- రాష్ట్రవ్యాప్తంగా ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాల ర్యాలీ
- నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్
- మద్దతు ధరకు చట్టం చేయాలని నినాదాలు
- 16న దేశ్యాప్త బంద్

నవతెలంగాణ- విలేకరులు

కార్మికులు, కర్షకులు ఐక్యపోరుకు సమర శంఖం పూరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన గళం విప్పారు. సంయుక్త కిసాన్ మోర్చా, అఖిల భారత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ సంయుక్త పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలతో ర్యాలీలు చేపట్టారు. పెద్దఎత్తున రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పాల్గొన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పండిన పంట మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని నేతలు కోరారు. రైతు చట్టాలకు వ్యతిరేకంగా ...13లో

మోడీ సర్కార్‌కు ఇదో హెచ్చరిక

- దేశవ్యాప్తంగా ఎస్‌కెఎం కిసాన్ ట్రాక్టర్ పరేడ్ విజయవంతం వివరాలు 5లో

నియంతృత్వానికి చరమగీతం



భిన్న జాతులు, మతాలు, కులాలను ఐక్యం చేసిన ఘనత రాజ్యాంగానిదే

- దాని స్ఫూర్తికి భిన్నంగా పాలకులు వ్యవహరిస్తే ప్రజాపోరాటాలు తప్పవు
- గత పదేండ్లలో రాజ్యాంగ విలువలు ధ్వంసమయ్యాయి
- సామాజిక న్యాయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వం
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"పదేండ్ల నియంతృత్వానికి తెలంగాణ ప్రజలు చరమ గీతం పాడారు. భిన్న జాతులు, మతాలు, కులాలను ఐక్యం చేసిన ఘనత భారత రాజ్యాంగానిది. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచ మన్ననలు అందుకుంటూ 74 ఏండ్లుగా ఆ రాజ్యాంగ మార్గదర్శకత్వంలో ముందుకు సాగడమనేది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. ఈ ఘనత రాజ్యాంగ నిర్మాతలకు, ఈ దేశ ప్రజలకు దక్కుతుంది. దానికి భిన్నంగా పాలకులు వ్యవహరిస్తే ప్రజాపోరాటాలు తప్పవు. గత పదేండ్లలో రాష్ట్రంలో రాజ్యాంగ విలువలు ధ్వంసం అయ్యాయి. నియంతృత్వానికి సమాధికట్టి కొత్తగా ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం సామాజిక న్యాయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది" అని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజలకు, ముఖ్యమంత్రి, మంత్రివర్గ సహచరులకు, ప్రభుత్వ యంత్రాంగానికి శుభాకాంక్షలు తెలిపి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్న లక్ష్యంతో పని చేస్తోందని గవర్నర్ ఈ సందర్భంగా చెప్పారు., ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణ మొదలైందని తెలిపారు. గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. మిగిలిన గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాం. లబ్దిదారులను ఎంపిక చేసేందుకు డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాం. మొత్తం 1,25,84,383 దరఖాస్తులు ప్రభుత్వానికి అందగా, అందులో ఐదు గ్యారెంటీలకు సంబంధించి 1,05,91,636 దరఖాస్తులు వచ్చాయి. ఇతర అభ్యర్థనలకు సంబంధించి 19,92,747 దరఖాస్తులు అందాయి. వీటిని శాఖల వారిగా క్రోడీకరించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం ...13లో



ఘనంగా గణతంత్రం

కర్తవ్యపథ్‌పై మువ్వన్నెల జెండా రెపరెపలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రోన్
- నారీ శక్తిని చాటేలా సాగిన రిపబ్లిక్ డే పరేడ్
- పలు కంటెంజెంట్లను ముందుండి నడిపిన మహిళా అధికారులు
- దేశ సైనిక శక్తిని చాటిన త్రివిధ దళాలు, పారా మిలటరీ బలగాలు
- పరేడ్‌లో తెలంగాణ, ఏపీ శకటాలు వివరాలు 5లో

ఇండియా బ్లాక్‌తోనే ఉన్నాం..

అయితే కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలన్న జేడీ(యూ)



పాట్నా : ఇండియా బ్లాక్‌తో ధృడంగా ఉన్నామని, అయితే భాగస్వామి పార్టీలు, సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్ 'ఆత్మపరిశీలన' చేసుకోవాలని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు చెందిన జేడీ(యూ) శుక్రవారం స్పష్టం చేసింది. ఈ విషయాన్ని జేడీ(యూ) రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ సింగ్ కుస్వాహా ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలోకి జేడీ(యూ) తిరిగి వెళుతుందని పుకార్లు వెళువెత్తుతున్న నేపథ్యంలో ఉమేష్ సింగ్ కుస్వాహా ఈ ప్రకటన విడుదల చేశారు. 'బీహార్‌లో అధికారంలో ఉన్న మహా కూటమిలో అంతా బాగానే ఉంది. అయితే ఒక ఎజెండాలో భాగంగా మీడియాలో ఊహాగానాలు నడుస్తున్నాయి' అని మీడియా ...13లో



సినీ పరిశ్రమకు మీరు మూడో కన్ను

- చిరంజీవిని అభినందించిన వెంకయ్యనాయుడు 14లో..

తెలంగాణ బలం, గళం వినిపించండి

ఎంపీలకు కేసీఆర్ దిశా నిర్దేశం • ఎర్రవల్లిలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం



నవతెలంగాణ-గజ్వేల్

త్వరలో జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో తెలంగాణ బలం, గళం వినిపించాలని ఎంపీలకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కుక్ మండలం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఎంపీలు, రాజ్యసభ సభ్యులతో సమావేశం నిర్వహించారు. త్వరలోనే పార్లమెంట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో సభలో అనుసరించిన అంశాలపై చర్చించారు.

పార్లమెంట్ సమావేశంలో ప్రెసిడెన్షియల్ అడ్రస్, ఓట్ ఆన్ అకౌంట్ రెండు అంశాలపై ఎంపీలు, రాజ్యసభ సభ్యులు తమ వాణిని వినిపించాలని సమావేశంలో చర్చించినట్టు సమాచారం. పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించేది భారత రాష్ట్ర సమితి ఎంపీలేనని కేసీఆర్ అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన వాటాలు, కృష్ణా బేసిన్‌లో పెండింగ్ అంశాలపై పార్లమెంటులో లేవనెత్తాలని ఎంపీలకు సూచించారు. పెండింగ్ అంశాలతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని చర్చకు తీసుకురావాలన్నారు. పార్లమెంటు సమావేశాల్లో విభజన చట్టంలో పొందుపరిచిన విషయాలపై చర్చకు తీసుకురావాలని ఎంపీలను ఆదేశించారు. బీసీ జన గణన, ఎస్సీ వర్గీకరణ, ప్రజల పక్షాన నుంచి ప్రజల కోసం మాట్లాడాలని కేసీఆర్ ఎంపీలకు సూచించారు. తెలంగాణకు సంబంధించిన అన్ని అంశాలను పార్లమెంటులో లేవనెత్తాలని చర్చకు తీసుకొచ్చినట్టు తెలిసింది. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు కేశవరావు, ఎంపీ రంజిత్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. పార్లమెంటరీ పార్టీ సమావేశంలో అనేక ...13లో

మా వాళ్లలో కనిపించని అర్హతలు

కోదండరాంలో కనిపించాయా?

ఒక పార్టీకి అధ్యక్షునిగా ఉన్నవ్యక్తిని ఎమ్మెల్సీగా ఎలా ఆమోదిస్తారు..?

- మీరు రేవంత్‌కు బాధ్యులు కారు..
- ప్రజలకు బాధ్యులని గుర్తించుకోండి : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్‌పై కేటీఆర్ విమర్శలు



వివరాలు 13లో

తమ్మినేనికి సీఎం రేవంత్ పరామర్శ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలను అడిగి సీఎం తెలుసుకున్నారు. ఏఐజీ ఆస్పత్రి చైర్మెన్ నాగేశ్వర్ రెడ్డి, ఇతర వైద్యులని అడిగి మరిన్ని వివరాలు తెలుసుకున్నారు. వాటి పట్ల సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. తమ్మినేని త్వరగా కోలుకోవాలనీ, ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సమయంలో పలు రాజకీయ, ఇతర అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసినప్పుడు ఇచ్చిన విజ్ఞాపన పత్రంలోని సమస్యల పరిష్కారం ఎంత వరకు వచ్చిందని తమ్మినేని ప్రస్తావించారు. వాటిని పరిష్కరిస్తామంటూ సీఎం హామీ ఇచ్చారు. అయితే రాష్ట్రంలో తమ్మినేని చేపట్టిన మహాజన పాదయాత్రలో పాల్గొన్నట్టు గత స్మృతులను రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు.

ఏఐజీ ఆస్పత్రిని సందర్శించిన వారిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీపీఆర్వో అయోధ్యరెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా నాయకులు నవీన్, తమ్మినేని కుమారుడు సంఘమిత్ర తదితరులు ఉన్నారు. గురువారం ఆయనకు మైనర్ ఆపరేషన్ చేసి గుండె వద్ద పేస్ మేకర్‌ను డాక్టర్లు అమర్చారు. ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందనీ, సాధారణ స్థితికి చేరుకుంటున్నారని వారు వివరించారు.

మద్యం మత్తులో రాష్ట్రం

గుప్పుమంటున్న గుడుంబా

- 579 నుంచి 1,874కు పెరిగిన నకిలీ మద్యం కేసులు
- పల్లెలను ముంచెత్తుతున్న చీప్ లిక్కర్
- రోడ్డున పడుతున్న కుటుంబాలు

మద్యం మత్తులో రాష్ట్రం తూగుతోంది. పల్లెలు, పట్టణాల నుంచి మొదలుకుని రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం వరకు లిక్కర్ ఏరులై పారుతోంది. 2022 సంవత్సరంలో నకిలీ మద్యం, దేశీదారుకు సంబంధించి 579 కేసులు నమోదు కాగా 2023లో 1,874కు చేరుకుని మూడు రెట్లు పెరిగాయి. గుడుంబా కేసులు రెండు రెట్లు పెరిగాయి. సమయ పాలన లేకుండా ఇష్టారాజ్యంగా మద్యం లభిస్తుండటంతో తాగుడుకు బానిసలయ్యే వారి సంఖ్య భారీగా పెరిగి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రం ఏర్పడిన తొలి ఏడాదైన 2014లో మద్యం ద్వారా ఖజానాకు రూ. 10,863 కోట్లు సమకూరగా, అ తర్వాత ఏడాది రూ.12,500 కోట్ల మార్కును దాటింది. వరుసగా పెరుగుదల రేటును నమోదు చేసుకుంటూ 2021లో రూ.30 వేల కోట్లు, 2022లో రూ.36 వేల కోట్లకు చేరింది. ఈ రకంగా రాష్ట్ర ఖజానాకు మద్యమే ప్రధాన ఆదాయ వనరుగా మారింది. పదేండ్లలో దాదాపు రూ.2.5లక్షల కోట్లకు పైగా ఆదాయం ఈ విభాగం నుంచే సర్కారుకు వచ్చింది. గత ప్రభుత్వం ఖజానా నింపుకునేందుకు లిక్కర్ దందాను పెంచి పోషించింది. ఫలితంగా పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా బెల్ట్ షాపులు విస్తరించాయి. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలుండగా... ఒక్కో గ్రామంలో అనధికారికంగా 5 నుంచి 10 వరకు బెల్ట్ షాపులున్నాయి. మొత్తంగా చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్షకుపైగా బెల్ట్ షాపులుంటాయని గణాంకాలు చెబుతున్నాయి. గ్రామాల్లో కిరణా షాపులు, కిళ్లీ కొట్లు, బెల్ట్ షాపులకు నిలయాలుగా మారాయి. మద్యం దుకాణాల్లో ప్రభుత్వం సూచించిన నిర్దేశిత సమయంలో లిక్కర్ ...13లో

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్‌గా మహేందర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

సభ్యులుగా అనితా రాజేంద్ర, యాదయ్య, పాల్వాయి రజనీకుమారి

- ప్రమాణం చేయించిన గవర్నర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చైర్మెన్‌గా మాజీ డీజీపీ పి మహేందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆయనతోపాటు సభ్యులు అనితా రాజేంద్ర, ప్రొఫెసర్ ఎన్ యాదయ్య, పాల్వాయి రజనీకుమారితో ప్రమాణం చేయించారు. అనంతరం వారు కూడా బాధ్యతలను స్వీకరించారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో చైర్మెన్ మహేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్‌తోపాటు ఐదుగురు సభ్యులను ఎంపిక చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన ప్రతిపాదనలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ గురువారం ఆమోదించిన విషయం తెలిసిందే. టీఎస్‌పీఎస్సీకి కొత్త పాలకమండలి రావడంతో ఉద్యోగ నియామకాల ప్రక్రియ వేగవంతం అవుతుందని నిరుద్యోగులు ఆశిస్తున్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ పదవికి డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి గతనెల 11న, ...13లో



ఎస్పీడీసీఎల్‌లో...



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్‌లోని దక్షిణ తెలంగాణ విద్యుత్‌ పంపిణీ సంస్థ (టీఎస్‌-ఎస్పీడీసీఎల్‌) ప్రధాన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ చైర్మెన్‌ అండ్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ ముషారఫ్‌ ఫరూఖీ జాతీయ జెండా ఎగురవేసి, ఉద్యోగులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటూ విద్యుత్‌ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేలా ప్రతి ఒక్కరు పట్టుదలతో పని చేయాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్‌లు టీ శ్రీనివాస్‌, జే శ్రీనివాసరెడ్డి, కే రాములు, జీ పర్వతం, సీహెచ్‌ మదన్‌మోహన్‌ రావు, ఎస్‌ స్వామిరెడ్డి, జీ గోపాల్‌, సీవీఓ శ్యామ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీడీసీఎల్‌లో...



తెలంగాణ రాష్ట్ర ఉత్తర ప్రాంత విద్యుత్‌ పంపిణీ సంస్థ (టీఎస్‌ఎన్పీడీసీఎల్‌) ప్రధాన కార్యాలయం హన్మకొండ విద్యుత్‌ భవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సంస్థ చైర్మెన్‌ అండ్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ కర్నాటి వరుణ్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్‌ ఉద్యోగుల అమరుల స్థూపం వద్ద పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ నష్టాలను అధిగమించాలంటే సరఫరా, పంపిణీ నష్టాలను తగ్గించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించిన 44 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బీ వెంకటేశ్వరరావు, గణపతి, సంధ్యారాణి, పీ మోహన్‌రెడ్డి, ఇంఛార్జ్‌ డైరెక్టర్‌(ఫైనాన్స్‌) వీ తిరుపతిరెడ్డి, చీఫ్‌ విజిలెన్స్‌ ఆఫీసర్‌ బీ జనార్థన్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం..



భట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్‌ హైస్కూల్‌ పెడన, ఎస్‌ఎస్‌సీ 1975-76 బ్యాచ్‌ విద్యార్థినీ, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు శుక్రవారం తమ ఆత్మీయ సమ్మేళనాన్ని హైదరాబాదులోని వాసవి శ్రీనిలయం, ఎల్బీ నగర్‌లో ఆనంద ఉత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్ధమాన హీరో మరియు ఈ బ్యాచ్‌ విద్యార్థి కెఎస్‌ఎన్‌ మూర్తి కుమారుడు అయిన చేతన్‌ శ్రీను పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కుమారి నక్షత్ర కూచిపూడి నత్యం చేసి ప్రేక్షకులను అలరించారు. మొదటగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వీరు తమ తమ స్కూలు అనుభవాలను, వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను స్మరించుకుంటూ, ఆరోగ్య చిట్కాలు వివరించు కుంటూ, కొంతమంది పాటలతో ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఓటాఫ్‌ థాంక్స్‌తో ఈ కార్యక్రమాన్ని బొడ్డు రామమూర్తి ముగించారు. కార్యక్రమానికి గుత్తి తిరుపతి రావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. దక్షిణా మూర్తి, శివ కుమార్‌, మోతుమర్రి శ్రీనివాస్‌,ఉదయ్‌ శంకర్‌ ల నేతత్వంలో జరిగిన ఈ కార్యక్రమం అందర్నీ అలరించింది. మళ్లీ మళ్లీ ఇలాంటి తమ కార్యక్రమాలను మరెన్నో జరుపుకోవాలని ముక్త కంఠంతో అందరూ ఆకాంక్షను వ్యక్తం చేశారు.

పాలస్తీనియన్లపై ఊచకోతను నివారించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి : అంతర్జాతీయ న్యాయస్థానం

స్వాగతించిన పాలస్తీనా

ఆత్మరక్షణ చర్యలు కొనసాగుతాయి : ఇజ్రాయిల్‌

ది హేగ్‌ : గాజాలోని పాలస్తీనియన్లపై ఊచకోతను నివారించేందుకు సాధ్యమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా ఇజ్రాయిల్‌ను అంతర్జాతీయ న్యాయస్థానం శుక్రవారం ఆదేశించింది. ఇజ్రాయిల్‌ మిలటరీ మారణకాండకు పాల్పడకుండా వుండేందుకు, పాలస్తీనియన్లపై రెచ్చగొట్టడాన్ని ఆపేందుకు, సాక్ష్యాధారాలను పరిరక్షించేందుకు, మానవతా సాయం అందేలా చూసేందుకు తక్షణమే తన అధీనంలో గల అన్ని చర్యలను తీసుకోవాలని ఇజ్రాయిల్‌ను కోర్టు ఆదేశించింది.

ఈ ప్రాంతంలో జరుగుతున్న మానవ విషాదం గురించి కోర్టుకు తెలుసునని న్యాయస్థానం అధ్యక్షుడు, న్యాయమూర్తి జాన్‌ ఇ.డొనొగూ వ్యాఖ్యానించారు. ముఖ్యంగా అభం శుభం తెలియని చిన్నారుల పరిస్థితి మరీ దయనీయంగా వుందన్నారు. గాజాలో మొత్తంగా పిల్లలందరూ భయకంపితులవుతున్నారు. వారి భవితవ్యం అంతా గందరగోళంలో పడిందని అన్నారు.

ఈ ఆదేశాలకు సంబంధించి తీసుకున్న చర్యలపై నెల రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని కోర్టు ఇజ్రాయిల్‌ను కోరింది. ఈ ఆదేశాలు చట్టపరంగా కట్టుబడాల్సినవని కోర్టు స్పష్టం చేసింది. గాజాలో మిలటరీ ఆపరేషన్‌ను తక్షణమే నిలుపు చేయాలని మాత్రం కోర్టు ఆదేశించలేదు. దక్షిణాఫ్రికా చేసిన ప్రధాన అభ్యర్ధనల్లో ఇదొకటి. అలాగే ఇజ్రాయిల్‌ బందీలందరినీ విడుదల చేయాలంటూ హమస్‌ను కూడా కోర్టు కోరింది. ఈ కేసును విడిచి పెట్టాలంటూ ఇజ్రాయిల్‌ చేసిన అభ్యర్ధనను కోర్టు తిరస్కరించింది. మారణకాండ నేరాల నిరోధానికి సంబంధించి ఐక్యరాజ్య సమితి చేసుకున్న ఒప్పందం పరిధిలోకే ఈ మారణకాండ వస్తుందని, అందువల్ల తమకు రూలింగ్‌ ఇవ్వడానికి అధికారం వుందని పేర్కొంది.

స్వాగతించిన పాలస్తీనా

ఐసిజె నిర్ణయాన్ని పాలస్తీనా స్వాగతించింది. గాజాలో ఊచకోతను నివారించేందుకు ఇజ్రాయల్‌ అన్ని చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించడం పట్ల పాలస్తీనా విదేశాంగ మంత్రి రియాద్‌ అల్‌ మలికి హర్షం వ్యక్తం చేశారు. ఇక ఈ యుద్ధం ఆపేందుకు స్పష్టమైన చట్టపరమైన బాధ్యతలు వున్నాయని అన్నారు. ఏ దేశమూ కూడా చట్టానికి అతీతం కాదని ఈ ఆదేశాలతో స్పష్టమైందని అన్నారు. ఇజ్రాయిల్‌కు ఇదొక మేల్కొలుపు వంటిదన్నారు.

హమస్‌కు వ్యతిరేకంగా మా రక్షణను సాగిస్తాం : ఇజ్రాయిల్‌

అంతర్జాతీయ చట్టం పట్ల ఇజ్రాయల్‌ నిబద్ధత తిరుగులేనిదని ఇజ్రాయిల్‌ ప్రధాని బెంజమిన్‌ నెతన్యాహు వ్యాఖ్యానించారు. హమస్‌కు వ్యతిరేకంగా తమని తాము రక్షించుకోవడం కొనసాగుతుందని స్పష్టం చేశారు. గాజాలో తాము సాగించే దాడులు హమస్‌కు వ్యతిరేకంగానే తప్ప పాలస్తీనా పౌరులకు వ్యతిరేకంగా కాదని పేర్కొన్నారు. దక్షిణాఫ్రికా పేర్కొన్న ఊచకోత, మారణకాండ ఆరోపణలను నెతన్యాహు తిరస్కరించారు. అవి తప్పుడు ఆరోపణలన్నారు. మానవతా సాయం అందేలా వెసులుబాటు కల్పించడం కొనసాగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి హానీ లేకుండా చూసేందుకు తాము కట్టుబడి వున్నామని చెప్పారు.

త్వరలో డ్రైవర్‌, కండక్టర్ల నియామకాలు

- మహాలక్ష్మి స్కీం ద్వారా రోజుకు 27 లక్షల మంది మహిళలు ప్రయాణం
- టీఎస్‌ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్‌



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో 'మహాలక్ష్మి' స్కీం ద్వారా రోజుకు సగటున 27 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆ సంస్థ మేనేజింగ్‌ డైరెక్టర్‌ వీసీ సజ్జనార్‌ తెలిపారు. శుక్రవారంనాడిక్కడి బస్‌భవన్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. 'మహాలక్ష్మి' స్కీంను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 48 గంటల్లో సమర్థవంతంగా అమల్లోకి తెచ్చామనీ, సంస్థకు చెందిన 7,200 పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్‌, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌ బస్సుల్లో ఈ స్కీంను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ స్కీం సక్సెస్‌కు సంస్థ అధికారులు, సిబ్బందే కారణమనీ, వారి సేవల్ని ప్రభుత్వం కూడా మెచ్చుకున్నదని తెలిపారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా 1,325 డీజిల్‌, 1,050 ఎలక్ట్రిక్‌ బస్సులు సహా మొత్తం 2,375 బస్సుల్ని విడతల వారీగా అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. కొత్త బస్సుల్లో విధులు నిర్వర్తించేందుకు ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా డ్రైవర్లు, కండక్టర్ల రిక్రూట్‌మెంట్‌ను చేపడతామన్నారు. కారుణ్య నియామకాల ద్వారా 813 మంది కండక్టర్ల నియామక ప్రక్రియను ప్రారంభించామని అన్నారు. వారికి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ ఆదివారం కరీంనగర్‌లో నియామకపత్రాలు అందజేస్తారని తెలిపారు. 80 మంది ఆర్టీసీ కానిస్టేబుళ్ల ట్రైనింగ్‌ ప్రస్తుతం కొనసాగుతున్నదనీ, ఫిబ్రవరి మొదటి వారంలో వారంతా విధుల్లో చేరుతారని వివరించారు. ఆర్టీసీ సిబ్బంది పెండింగ్‌ అంశాలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి యాజమాన్యం తీసుకెళ్లిందనీ, వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని చెప్పారు.

ఈ సందర్భంగా విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజిలెన్స్‌ అండ్‌ సెక్యూరిటీ విభాగం అధికారులకు ఆయన మెడల్స్‌ అందచేసి, సత్కరించారు. గౌరవవందనం స్వీకరించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిబిరాల్లో అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించిన హకీంపేట, చెంగిచర్ల, కంటోన్మెంట్‌ డిపో మేనేజర్లకూ ప్రశంసా పత్రాలు ఇచ్చి, సన్మానించారు.

కార్యక్రమంలో చీఫ్‌ ఆపరేటింగ్‌ ఆఫీసర్‌ (సీవోవో) డాక్టర్‌ వీ రవీందర్‌, ఎగ్జిక్యూటివ్‌ డైరెక్టర్‌లు మునిశేఖర్‌, కృష్ణకాంత్‌, ఫైనాన్స్‌ అడ్వయిజర్‌ విజయ పుష్ప, సీపీఎం ఉషాదేవి, తార్నాక ఆస్పత్రి ఓఎస్డీ డాక్టర్‌ సైదిరెడ్డి, సీటీఎం జీవనప్రసాద్‌, సీసీఓఎస్‌ విజయభాస్కర్‌, సీఈఐటీ రాజశేఖర్‌, సీటీఎం కమర్షియల్‌ సుదర్శన్‌, సీసీఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జుంటా పాలనతో మయన్మార్‌ ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

- నీరుగారిన పౌర స్వేచ్ఛ - మానవ వికాస సూచీల్లోనూ పతనం

నెపిడా : ఆంగ్‌సాన్‌ సూకీ నేతృత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నేషనల్‌ లీగ్‌ ఫర్‌ డెమోక్రసీ (ఎన్‌ఎల్‌డి) ప్రభుత్వాన్ని కూలదోసి మయన్మార్‌లో సైనిక పాలన మొదలైన దాదాపు మూడేళ్ల నుండి దేశం అంతర్యుద్ధంతో ధ్వంసమై పోయింది. ఎన్నికైన పార్లమెంట్‌ సభ్యులతో పాటూ పార్టీ ప్రజా ప్రతినిధులు పలువురు ప్రవాసంలోకి వెళ్లిపోయారు. ఈ పరిస్థితుల్లో ఎన్‌ఎల్‌డీ ఏర్పాటుచేసిన జాతీయ ఐక్యతా ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు వివిధ ప్రజా రక్షణ దళాలు ఏర్పడ్డాయి. ఈ దళాలు సైన్యంతో, అనేక జాతుల సాయుధ సంస్థలు (ఇఎఓ)తో పోరాడుతున్నాయి. సుదీర్ఘంగా సాగుతున్న అంతర్యుద్ధం కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. తలసరి జిడిపి, తలసరి ఆదాయాలు వేగంగా తగ్గిపోయాయి. కుట్ర తర్వాత పౌర స్వేచ్ఛలను, రాజకీయ స్వేచ్ఛలను కూడా జుంటా రద్దు చేసింది. అరెస్టయిన జర్నలిస్టుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సుదీర్ఘమైన, ఆరోగ్యకరమైన జీవనం, మంచి విద్య, గౌరవప్రదమైన జీవన ప్రమాణాలు ఇవన్నీ కలిసిన మానవ వికాస సూచీ మరింతగా పతనమైంది. నెలల తరబడి ఉధృతంగా సాగిన ఘర్షణల ఫలితంగా అనేక పట్టణాలు, మిలటరీ ఔట్‌పోస్టులపై జుంటా పట్టు కోల్పోయింది. మూడు ఇఎఓల సంకీర్ణానికి వాటిపై నియంత్రణ వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ నెల ప్రారంభంలో చైనా మధ్యవర్తిత్వంతో అలయన్స్‌, జుంటా మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. అయినా ఇంకా ఘర్షణలు కొనసాగుతునే వున్నాయి.

జుంటా అధికారం చేపట్టడానికి కాస్త ముందుగా 2020లో మానవ వికాస సూచీ ఒక్కసారిగా ఉచ్ఛస్థితికి చేరుకుంది. 179 దేశాల జాబితాలో మయన్మార్‌ 101వ స్థానంలో వుంది. మలేసియా, భారత్‌ల కన్నా కూడా మెరుగైన స్థానం సంపాదించుకుంది. 2022లో ర్యాంకింగ్‌ 173వ స్థానానికి పడిపోయింది. ఉత్తర కొరియా, ఆఫ్ఘనిస్తాన్‌లకు సమీపంగా నిలిచింది. ప్రజాస్వామ్యానికి సంబంధించిన సూచీలో కూడా ఇదే పరిస్థితి కనబడుతోంది. 2015లో సూకీ ప్రభుత్వం ఎన్నికైన తర్వాత నెమ్మదిగా మెరుగుపడుతూ వచ్చిన సూచీ 202లో బాగా పైకి ఎగబాకింది. కానీ కుట్ర తర్వాత రెండేళ్లకే ఒక్కసారిగా పడిపోయింది. 2020లో 106వ స్థానంలో వుంటే 2022లో 168కి దిగజారింది.

వాస్తవానికి పౌరులు అనుభవించే పౌర హక్కుల సూచీలో 2022లో మయన్మార్‌ సున్నా స్థానంలో వుంది. అంటే ఆ దేశ పౌరులకు ఎలాంటి హక్కులు లేవని అర్థం. 2020లో 167 దేశాల జాబితాలో 145వ స్థానంలో నిలవగా, 2022కు వచ్చేసరి సిరియా, ఉత్తర కొరియాలతో పాటూ సంయుక్తంగా చిట్టచివరి స్థానంలో వుంది. ఇక తమ అభిప్రాయాలను ప్రజలు స్వేచ్ఛగా చెప్పగలిగే హక్కును చూసినట్లైతే 2011 ముందు నాటికన్నా దిగజారిపోయింది. ప్రస్తుతం ఈ విషయంలో 179 దేశాల్లో 171వ స్థానంలో వుంది. 2020లో జర్నలిస్టులు జైలుకెళ్ళిన సందర్భాలు లేకపోగా, 2022లో ఈ సంఖ్య 48గా వుంది.

ఎస్‌బిఐకి రాజ్యాంగ స్ఫూర్తి

- ఖాతాదారులకు మరింత ఉత్తమ సేవలు : గణతంత్ర వేడుకల్లో సిజిఎం రాజేష్‌ కుమార్‌



హైదరాబాద్‌ : స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా (ఎస్‌బిఐ) తన ఖాతాదారులకు రాజ్యాంగ స్ఫూర్తితో సేవలందిస్తుందని ఆ బ్యాంక్‌ హైదరాబాద్‌ సర్కిల్‌ చీఫ్‌ జనరల్‌ మేనేజర్‌ (సిజిఎం) రాజేష్‌ కుమార్‌ అన్నారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా శుక్రవారం కోటిలోని ఎస్‌బిఐ లోకల్‌ హెడ్‌ ఆఫీసులో ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగంలో పేర్కొన్నట్లు సార్వభౌమ, సమానత్వం, లౌకికవాద, ప్రజాస్వామ్యం లాంటి గొప్ప విలువతో తమ బ్యాంక్‌ పని చేస్తుందన్నారు. పారదర్శకత, విలువలు, సస్టెయినెబిలిటీ తదితర లక్ష్యంతో బ్యాంకింగ్‌ పరిష్కారాలను అందిస్తున్నామన్నారు. భారత అవసరాలకు అనుగుణంగా దేశ రాజ్యాంగాన్ని డాక్టర్‌ బిఆర్‌ అంబేద్కర్‌ బృందం అద్భుతంగా రచించిందని ఆయన ప్రశంసించారు. ఇటీవలి కాలంలో ఎస్‌బిఐ అనేక మైలురాళ్లను సాధించిందని రాజేష్‌ కుమార్‌ గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా టాప్‌ 25 బలమైన బ్రాండ్‌లలో ఒకటిగా నిలిచిందన్నారు. భారతదేశంలో అత్యంత లాభదాయకమైన సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ఎస్‌బిఐ హైదరాబాద్‌ సర్కిల్‌ సాధించిన విజయల పట్ల ఉద్యోగులను అభినందించారు. ఖాతాదారులకు మరింత ఉత్తమమైన సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతలో భాగంగా తపస్వి ఎస్‌జిఒకు కుట్టు మిషన్లు అందజేశారు. గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో జనరల్‌ మేనేజర్‌, సీనియర్‌ ఎగ్జిక్యూటివ్‌లు, బ్యాంకు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహాన్ని ఇచ్చాయి.

పీనల్‌ కోడ్‌ మార్పులను నిరసిస్తూ స్లొవేకియాలో వేలాదిమంది ర్యాలీలు

బ్రటిస్లావా : పీనల్‌ కోడ్‌ (శిక్షా స్మృతి)ని సవరించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా స్లొవేకియా వ్యాప్తంగా వేలాదిమంది ప్రజలు నిరసనలు, ఆందోళనలకు దిగారు. ఈ సవరణ యత్నాలతో చట్టబద్ధ పాలన స్తంభించగలదని హెచ్చరిస్తూ అధ్యక్షురాలు జుజానా కెపుతొవా మార్పులకు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసిన గంటల వ్యవధిలోనే గురువారం ప్రదర్శ నలు వెల్లువెత్తాయి. గురువారం మొత్తంగా 24 ప్రధాన నగరాలు, పట్టణాల్లో నిరసనలు జరిగాయి. డిసెంబరు 7న ఈ ఆందోళనలు మొదల య్యాయి. ఆనాడు ప్రధాని రాబర్ట్‌ ఫికో సంకీర్ణ ప్రభుత్వం ఈ ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. సంఘటిత నేరాలు, తీవ్రవాదం వంటి తీవ్రమైన నేరాలను విచారించే ప్రత్యేక ప్రాసిక్యూటర్‌ కార్యాలయాన్ని రద్దు చేయడంతో సహా పలు చర్యలు అందులో వున్నాయి. ఆ కేసులను ప్రాంతీయ కార్యాలయాల్లో ప్రాసిక్యూటర్లు చేపడతారని ప్రభుత్వం పేర్కొంటోంది. కానీ ఈ ప్రాసిక్యూటర్లు ఇటువంటి నేరాలను గత 20ఏళ్ళ నుండి చేపట్టడం లేదు. అలాగే అవినీతి, ఇతర నేరాలకు శిక్షలన కూడా తగ్గించాలని చూస్తోంది. ఈ చర్యలన్నింటినీ ఆమోదించేందుకు ఫాస్ట్‌ ట్రాక్‌ పార్లమెంటరీ ప్రొసీజర్‌ను ఆమోదించాలని భావిస్తోంది.

హైకోర్టు కొత్త భవనాల్లో అన్ని వసతులు

- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో చీఫ్‌ జస్టిస్‌ అలోక్‌ అరాధే



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్‌

హైకోర్టును రాజేంద్రనగర్‌ మండలం బుద్వేలుకు తరలించడం వల్ల పలు మౌలిక వసతులతో కూడిన కొత్త భవనాలు సమకూరుతాయని చీఫ్‌ జస్టిస్‌ అలోక్‌ అరాధే అన్నారు. పార్కింగ్‌ దగ్గర నుంచి అనేక సమస్యల పరిష్కారానికి దోహదపడేలా వాటి నిర్మాణం ఉంటుందని తెలిపారు. శుక్రవారం హైకోర్టు ప్రాంగణంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీజే ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. అంబేద్కర్‌, ఇతర పెద్దల కృషి ఫలితంగా దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు లభించాయని అన్నారు. రాజ్యాంగమనేది చట్టం కాదనీ, ప్రభుత్వం, ప్రజలూ పరస్పరం సామాజిక అవగాహనకు కట్టుబడి ఉంటేలా చేసుకున్న ఒక ఒప్పందమని తెలిపారు.

తమ జడ్జీలు న్యాయ నిర్మాణ్‌ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన విధానాలకు అనుగుణంగా కొత్త హైకోర్టు నిర్మాణం ఉంటుందని సీజే ఈ సందర్భంగా తెలిపారు. అందుకోసం ప్రభుత్వం వందెకరాలను కేటాయించడం హర్షణీయమని అన్నారు. గత ఆర్నెల్లలో హైకోర్టులో ఏడున్నర వేల కేసుల్ని పరిష్కరించామని వివరించారు. వరంగల్‌, హన్మకొండ, కరీంగనగర్‌, జగిత్యాల జిల్లా కోర్టుల్లో శనివారం నుంచి ఈ-ఫైలింగ్‌ విధానం అమల్లోకి వస్తుందని చెప్పారు. హైకోర్టులో కూడా ఈ విధానం మొదలైందని వెల్లడించారు. రాష్ట్రంలోని 37 కోర్టుల్లో కూడా ఆ విధానాన్ని అమల్లోకి తెస్తామన్నారు. హైకోర్టులో ఆన్‌లైన్‌, ప్రత్యక్ష విధానాల్లో కేసుల విచారణ జరుగుతోందని ఆయన తెలిపారు.

28న అమిత్‌షా రాక

- ఒకే రోజు మూడు కార్యక్రమాలకు హాజరు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్‌

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ నెల 28న రాష్ట్రానికి రానున్నారు. పార్లమెంట్‌ ఎన్నికల నేపథ్యంలో ఆయన ఒకే రోజు మూడు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేయనున్నారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్‌ సెగ్మెంట్లను 5 క్లస్టర్లుగా బీజేపీ విభజించిన విషయం విదితమే. వాటిలో మూడు క్లస్టర్లలో ఆయన పర్యటన సాగనున్నది. అమిత్‌ షా ఈనెల 28న ప్రత్యేక విమానం ద్వారా మధ్యాహ్నం 1:05 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి మహబూబ్‌నగర్‌కు హెలికాప్టర్‌ ద్వారా వెళ్తారు. మహబూబ్‌నగర్‌ సుదర్శన్‌ ఫంక్షన్‌ హాల్లో జరిగే క్లస్టర్‌ మీటింగ్‌లో పాల్గొంటారు. అక్కడ నల్లగొండ, మహబూబ్‌నగర్‌, నాగర్‌ కర్నూల్‌ పార్లమెంట్‌ స్థానాల పరిధిలోని అసెంబ్లీ కన్వీనర్లు, అసెంబ్లీ ఇన్‌చార్జీలు, పార్లమెంట్‌ కన్వీనర్లు, పార్లమెంట్‌ ఇన్‌చార్జీలు, జిల్లాల అధ్యక్షులు హాజరవుతారు. వారికి పార్లమెంట్‌ ఎన్నికలపై ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం మధ్యాహ్నం 2:55 గంటలకు బయలుదేరి కరీంనగర్‌కు వెళ్తారు. అక్కడ కరీంనగర్‌ లోక్‌సభ పరిధికి సంబంధించి 2000 మందితో కూడిన బూత్‌ కమిటీల సభ్యుల సమ్మేళనం పాల్గొంటారు. ఆ మీటింగ్‌ అనంతరం సాయంత్రం 5:15 గంటలకు కరీంనగర్‌ నుంచి హైదరాబాద్‌ కు వస్తారు. హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్‌లో గ్రేటర్‌ హైదరాబాద్‌ పరిధిలోని పలు రంగాలకు చెందిన మహిళలతో ప్రత్యేకంగా భేటీ అవుతారు. అనంతరం సాయంత్రం 7:45 గంటలకు బేగంపేట నుంచి అమిత్‌ షా ఢిల్లీకి వెళ్లిపోతారు.

ప్రైవేట్‌ యూనివర్శిటీల ఏర్పాటును తిరస్కరిస్తూ గ్రీస్‌లో వేలాదిమంది విద్యార్థుల నిరసనలు

ఏథెన్స్‌ : ప్రైవేటుగా కూడా యూనివర్శిటీలను నిర్వహించడానికి అనుమతించేందుక గ్రీస్‌ మితవాద ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికలను వ్యతిరేకిస్తూ సెంట్రల్‌ ఏథెన్స్‌లో గురువారం వేలాదిమంది యూనివర్శిటీ విద్యార్థులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఏథెన్స్‌లోని ప్రధాన యూనివర్శిటీ భవనం ప్లేటో, సోక్రటీస్‌ విగ్రహాల మీదుగా ఈ నిరసన ప్రదర్శన సాగింది. 2023లో భారీ మెజారిటీతో విజయం సాధించడాన్ని అవకాశంగా తీసుకుని ప్రధాని కిరియాకోస్‌ మిత్సోటకిస్‌ నేతృత్వంలోని ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. తాజాగా తీసుకోబోయే ఈ చర్య వల్ల వేలాదిమంది గ్రీకులు ప్రతి ఏటా విదేశాలకు వెళ్లకుండా ఆపడానికి వీలుంటుందని ప్రభుత్వం వాదిస్తోంది. ఆ రకంగా వారి ముఖ్యమైన నైపుణ్యాలన్నీ దేశాభివృద్ధికే పనికివస్తాయని చెబుతోంది. కానీ దీనివల్ల ప్రభుత్వ వర్శిటీలు దెబ్బ తింటాయని దీన్ని వ్యతిరేకించే వాళ్ళు వాదిస్తున్నారు. ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వర్శిటీలు ఇంకా ఇక్కట్ల పాలవుతాయంటున్నారు. చట్టపరమైన సంస్కరణలు, జీవన వ్యయ సంక్షోభం వల్ల ఇటీవలి వారాల్లో వివిధ గ్రూపుల నుండి ప్రభుత్వం నిరసనలను ఎదుర్కొంటోంది. సెంట్రల్‌ గ్రీస్‌లో గురువారం రైతులు ట్రాక్టర్లతో హైవేలను దిగ్బంధించారు. తమ ఉత్పత్తి వ్యయాలను తగ్గించేందుకు ప్రభుత్వం అదనంగా సాయం చేయాలని వారు కోరుతున్నారు.


టీపీఎస్‌కే కార్యాలయంలో...


సచివాలయంలో...


టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో...


శాసన మండలిలో...



సీపీఐ కార్యాలయంలో...


శంకరన్ ఐఏఎస్ అకాడమీలో...


టీజేఎస్ కార్యాలయంలో...

రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కృషి వెల కట్టలేనిది

- పౌరుల చావు బతుకులు సీఏఏతో ముడిపడి ఉన్నాయి : గణతంత్ర వేడుకల్లో ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భారత రాజ్యాంగం అర్థమైతేనే దాని గొప్పతనం తెలుస్తుందని నల్సార్ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయ్‌కుమార్ అధ్యక్షతన 'భారత రాజ్యాంగం దాని ఔన్నత్యం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ 'జగనగణ మన' ప్రతిజ్ఞను నిరంతరం పఠించాల్సిన సందర్భం ఏర్పడిందని చెప్పారు. రాజ్యాంగ నిర్మాణం కోసం అంబేద్కర్ చేసిన కృషి వెల కట్టలేనిదని చెప్పారు. అక్షరక్షరం పరిశీలించి, ఎప్పటికీ ఆమోదయోగ్యంగా రూపొందించారని వివరించారు. ఒకనాడు రాజ్యాంగ పీఠికను చదవినందుకు కేసయిందనీ, ప్రస్తుతం అందరూ చదవాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. పీఠిక ఔనత్యాన్ని వివరిస్తూ..దాని రచయిత అంబేద్కరని చెప్పారు. రాజ్యాంగ లక్ష్యాలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత పౌరులపైనే ఉందని గుర్తు చేశారు. ఆ నిబంధనలు ఇంకా రాలేదనీ, వాటితోనే..పౌరుల చావు బతుకులు ముడిపడి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పౌరహక్కులకు భంగం వాటిల్లుతున్న సందర్భంలో ఉన్నామని ఆందోళన వ్యక్తం చేశారు. సీఏఏ నిబంధనలు ఎన్నికలకు ముందు వస్తాయో..ఆ తర్వాత వస్తాయో చూడాలన్నారు. రాబోయే కాలంలో రాజ్యాంగంలో మార్పులు వసాయని వింటున్నామనీ, అవి ఎలాంటి మార్పులు, ఎవరికి ఉపయోగపతాయో తెలియని విషయం కాదన్నారు. మన కోసం రాసుకున్న రాజ్యాంగం, మనల్ని మనలాగా ఉండనిస్తుందా? లేదా? అనేది ఆందోళనగా ఉందని చెప్పారు. అనంతరం నేతాజీ చిత్ర ప్రదర్శన, కవి సమ్మేళనం, ఇస్త్రీ పెట్టె నాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో టీపీఎస్‌కే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు, మురళీధర్‌గౌడ్, నటుడు వంజార కృష్ణమూర్తి, బాలోత్సవ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ సోమయ్య, సుజావతి, జి బుజ్జిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను కాపాడేది కాంగ్రెస్సే

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాజ్యాంగ విలువలను కాపాడేది కాంగ్రెస్ పార్టీయేనని టీపీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ గుర్తు చేశారు. బీజేపీకి స్వతంత్ర ఉద్యమంతో సంబంధం లేదన్నారు. నెహ్రూ, రాజీవ్ గాంధీ చేసిన సంస్కరణలతో దేశం ముందుకు పోతున్నదని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో బీజేపీ పాత్ర ఏమీ లేదన్నారు. కానీ దేశానికి స్వతంత్రాన్ని తామే తెచ్చినట్టు చెబుకుంటున్నారని విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించుకుని ముందుకు పోవాలని కోరారు. దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ యాత్ర చేస్తున్నారని గుర్తు చేశారు. కుటుంబ పాలన, మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాటం చేస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్సీ వెంకట్, ఎమ్మెల్యేలు, కార్యనిర్వాహక అధ్యక్షులు అంజన్‌కుమార్ యాదవ్, జగ్గారెడ్డి, మాజీ ఎంపీలు వి. హనుమంతరావు, మల్లు రవి, మధు యాష్కీ, సీనియర్ నేత కోదండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండావిష్కరణలో మహేష్‌కుమార్‌గౌడ్



దేశంలో అన్ని వర్గాల ప్రజలకు బీజేపీ అన్యాయం చేస్తుంది సినీ నటి, కాంగ్రెస్ నేత దివ్యవాణి

దేశంలో అన్ని వర్గాల ప్రజలకు బీజేపీ అన్యాయం చేస్తున్నదని సినీనటి, కాంగ్రెస్ నేత దివ్యవాణి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడారు. యాభై రోజుల కాంగ్రెస్ పాలనలో మహిళలకు విశ్వాసం పెరిగిందన్నారు. ఉచిత బస్సుప్రయాణంతో పది కోట్ల మంది మహిళలు ప్రయోజనం పొందారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతిభవన్‌ను ప్రజా భవన్‌గా మార్చిందన్నారు. రాజకీయ విలువలు పెంచేలా కేసీఆర్ అనారోగ్యంతో ఉన్నప్పుడు సీఎం వెళ్లి పరామర్శించడం మంచి సంప్రదాయమని కొనియాడారు. .ఏపీసీసీ అధ్యక్షులుగా షర్మిల నియామించడం మంచి శుభసూచికమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నూతన ఉత్సాహంతో పనిచేయాల్సిన అవసరముందన్నారు.

ఉద్యమంలో మాదిరిగానే ఇప్పుడూ పని చేస్తాం...

ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఉద్యమకాలంలో పని చేసినట్టే భవిష్యత్తులోనూ పని చేస్తామని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్సీ ఇస్తామన్న మాటను నిలబెట్టుకున్నారని తెలిపారు. ఇది టీజేఎస్ కార్యకర్తల సేవా ఫలితమన్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగ విలువల కోసం బతకాలనే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కొంత మంది రాజ్యాంగం పనికి రాదంటున్నారనీ, అయితే ప్రజలు ఏ విలువల కోసమైతే పోరాటం చేశారో అవి రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నాయని గుర్తుచేశారు. సమాన అవకాశాలు, హక్కులు, రక్షణ ఉండాలంటూ రాజ్యాంగం సూచిస్తున్నదని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజ్యాంగం మార్చాలనే విషయాన్ని గుర్తుచేశారు. తద్వారా చైనా, సింగపూర్‌లో ఉన్న నియంతృత్వ పాలన ఇక్కడ కూడా ఉండాలని ఆయన భావిస్తున్నారని విమర్శించారు. సమాజ మార్పు దానంతట అదే జరగదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం అంతా రాజ్యాంగ విలువల ప్రకారం జరిగిందని చెప్పారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ మూడు లేకపోతే చిన్న రాష్ట్రాల స్వేచ్ఛ ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో ఆశించిన మార్పుల కోసం కృషి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పదవులు తమ సొంతానికి ఉపయోగించడానికి కాదని తెలిపారు.



గణతంత్ర వేడుకల్లో విషాదం

- విద్యుద్ఘాతంతో ఇద్దరు మృతి
- బాధిత కుటుంబాలకు మంత్రి సీతక్క పరామర్శ
- ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

నవతెలంగాణ-ములుగు

గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లలో విద్యుద్ఘాతంతో ఇద్దరు యువకులు మృతిచెందారు. ఈ క్రమంలో బాధిత కుటుంబాలను పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బోడ అంకిత్ కుమార్, ల్యాడ విజయ్, బోడ కళ్యాణ్ చక్రి జాతీయ జెండాను అమర్చుతుండగా.. కరెంట్ తీగలకు తగిలి విద్యుత్ షాక్‌కు గురయ్యారు. బోడ అంకిత్ కుమార్, ల్యాడ విజయ్ మృతిచెందారు. గాయపడిన కళ్యాణ్ చక్రిని ములుగు జిల్లా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. తక్షణ సహాయం 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. వేడుకలు జరిగేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ ఘటన దురదృష్టకరమని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. గాయపడిన కళ్యాణ్ చక్రికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రత్యామ్నాయ విద్యుదుత్పత్తిపై ప్రత్యేక దృష్టి

2030 అవసరాలకనుగుణంగా ఉత్పత్తి :డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణ-చేవెళ్ల


చందనవెల్లిలో జున్నా సోలార్ పవర్ ప్యానెల్ ప్లాంటు ప్రారంభం

రాష్ట్ర ప్రజల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలో శుక్రవారం జున్నా సోలార్ పవర్ ప్యానెల్ ఉత్పత్తి ప్లాంటును ఆయన ప్రారంభించారు. సోలార్ పవర్ ప్యానెల్ ఉత్పత్తి విధానం గురించి ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. గ్లాస్ లోడింగ్, భస్సింగ్, లే అప్, ల్యామినేటింగ్ ఫ్రేమింగ్, క్యూరింగ్ లైన్, క్లీనింగ్ సెక్షన్, సన్ సిమ్ లెటర్, ఐ పోర్టు, ఫైనల్ ఈ.ఎల్ ప్రాసెస్ యూనిట్స్‌ను పరిశీలించారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2030 నాటికి ప్రజల వినియోగానికి ఉండే డిమాండ్‌కనుగుణంగా ప్రత్యామ్నాయ విద్యుత్తును ఉత్పత్తి చేస్తామన్నారు. ప్రపంచంలో మానవ జాతికి.. విద్యుత్ శక్తికి మధ్య విడదీయరాని బంధం ఏర్పడిందన్నారు. విద్యుత్ శక్తి అవసరాల డిమాండ్ రోజు రోజుకూ పెరిగిపోతున్న క్రమంలో అందుకనుగుణంగా ప్రత్యామ్నాయంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోవాల్సి ఉంటుందన్నారు. విద్యుత్ రంగంపై గత ప్రభుత్వం రూ.81 వేల కోట్ల పైబడి అప్పుల భారం మోపిందన్నారు. ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తి కోసం మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వేసిన పునాదులు ప్రజల అవసరాలు తీర్చుతున్నాయని వివరించారు.

చంద్రన్‌వెల్లి గ్రామంలో భూసేకరణలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపిస్తామని భట్టి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఎంజాయ్‌మెంట్ సర్వే పేరిట భూమి లేని వారి పేర్లను భూ సేకరణలో చేర్చి నిజమైన రైతులకు పరిహారం ఇవ్వలేదని.. గతంలో తాను పాదయాత్రలో భాగంగా ఈ ఊరికి వచ్చినప్పుడు రైతులు తన దృష్టికి తీసుకొచ్చారని గుర్తు చేశారు.

భూ బాధితుల విజ్ఞప్తి మేరకు నిజమైన లబ్దిదారులకు పరిహారం ఇప్పించేందుకు సమగ్ర విచారణ చేయిస్తాన్నారు. పరిహారాన్ని కొల్లగొట్టిన దళారులపై విచారణ చేయించి వాస్తవాలు బయటికి తీసుకొస్తామన్నారు.

భూ బాధితులకు స్థానికంగా ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా పరిశ్రమలు అన్యాయం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, పరిశ్రమ నిర్వాహకులు జున్న శేఖర్ రెడ్డి, జున్న బస్వీ రెడ్డి, ఈదుల నరేందర్ రెడ్డి, భీమవరపు అనిల్ కుమార్ రెడ్డి, భీమవరపు దుర్గాప్రసాద్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పామేనా భీమ్ భరత్ పాల్గొన్నారు.

విలువలు, విధానాలు లేని వ్యక్తి డీకే అరుణ

సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

విలువలు, విధానాలు లేని వ్యక్తి బీజేపీ నేత డీకే అరుణ అని సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి విమర్శించారు. అవకాశవాద రాజకీయాలకు ఆమె మారుపేరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసదుద్దీన్ పిలిస్తే డీకే అరుణ ఏంఐఏం లోకి సైతం పోతారని ఎద్దేవా చేశారు. డీకే అరుణ అనడం కంటే దగాకోరు అరుణ అంటే కరెక్ట్ సెట్ అవుతుందని వ్యాఖ్యానించారు. 2019 ఎన్నికల్లో మహబూబ్ నగర్ ఎంపీగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీని లో రూ.15 కోట్లు ఇవ్వాలంటూ డీకే అరుణ డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఆమె పార్టీని డబ్బులు అడిగినట్టు ప్రమాణం చేసేందుకు నేను సిద్ధమన్నారు. ఈనెల 28న ఉదయం 11 గంటలకు మహబూబ్ నగర్‌లోని టీచర్స్ కాలనీ లోని రామ మందిరానికి వస్తాననీ, మీరు రావాలంటూ అరుణకు సవాల్ విసిరారు. అరుణది నాకంటే గొప్ప రాజకీయ చరిత్ర ఏం కాదనీ, నేను డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తిని అయితే డీకే అరుణ లాగా బంగ్లాలపై బంగ్లాలు కట్టుకునే వాడినన్నారు. అన్ని డబ్బులు తీసుకుని అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదో ప్రజలకు చెప్పాలంటూ డీకే అరుణను డిమాండ్ చేశారు. తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకోబోనని హెచ్చరించారు.

విద్యార్థులు మేధస్సుకు పదును పెట్టాలి

పదో తరగతి భవిష్యత్‌కు పునాది

- జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీశ్‌రావ్

నవ తెలంగాణ-సిద్దిపేట

సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులు మేధస్సుకు పదును పెట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిద్దిపేట గర్ల్స్ హైస్కూల్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు



మాట్లా డుతూ.. డిజిటల్ కంటెంట్ బుక్స్ మన బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ స్కూల్‌ను తలపించేలా పాఠశాలను తీర్చిదిద్దుకున్నామని, అద్భుత మైన గ్రౌండ్ ఏర్పాటు చేసుకున్నా మన్నారు. పదో తరగతి విద్యార్థులకు కేసీఆర్ డిజిటల్ కంటెంట్, టీహెచ్ఆర్ బహుమతిని అడ్వాన్స్‌గా అందజేస్తు న్నానని తెలిపారు. బాగా చదివి అత్యధిక మార్కులు సాధించాలని, అప్పుడే మీకు ఇచ్చిన ఈ గిఫ్ట్‌కు ఫలితం, సార్థకత ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సిద్దిపేట అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తుందని, అదే స్ఫూర్తితో విద్యారంగంలో ఆదర్శంగా నిలిచింద న్నారు. ఈ ఏడాది నియోజకవర్గంలో 2516 మందికి ఈ బుక్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. క్యూ ఆర్ కోడ్‌ను మీ ఇంట్లో మీ అమ్మ, నాన్న ఆన్ రైడ్ ఫోన్‌లో స్కాన్ చేస్తే వేంటనే ఆ సబ్జెక్ట్ అంశంపై టీచర్ బోర్డుపైన 3డి రూపంలో క్లాస్ చెబుతారని చెప్పారు. మీ అమ్మ నాన్నలకు ఉత్తరం రాశానని, వారికి ఫోన్ చేసి మీరు ఎలా చదువుతున్నారని అడుగు తానన్నారు. పదో తరగతి భవిష్యత్‌కు గొప్ప పునాది అని తెలిపారు. రాష్ట్రంలో సిద్దిపేట నియోజకవర్గాన్ని100 శాతం ఫలితాలు సాధించి అగ్రస్థానంలో నిలపాలన్నదే తన తాపత్రయమన్నారు.

సంపాదకీయం

హే రామ్..!

డెబ్బై నాలుగో గణతంత్ర దినోత్సవాన్ని పూర్తి చేసుకున్నాం. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రక సందర్భానికి గుర్తుగా మన దేశం ఏటా ఈ వేడుకను జరుపుకుంటున్నది. అలా డెబ్బది నాలుగేండ్లు పూర్తి చేసుకుని డెబ్బది అయిదవ వడిలోకి ప్రవేశించిన వజ్రోత్సవ సమయమిది. సాధారణంగా ఇలాంటి సందర్భంలో ఈ రాజ్యాంగ దినోత్సవ వేడుక అంగరంగ వైభవంగా, స్ఫూర్తిదాయకంగా జరుగుతుందని భావించడం సహజం. కానీ అలా జరుగకపోగా ఆ రాజ్యాంగ పునాదులే కదులుతున్న అలికిడి వినిపిస్తోంది. ఈ సందర్భంగా రాజ్యాంగ స్ఫూర్తి, లక్ష్యాలపై జరగాల్సిన కనీస చర్చ కూడా ఇటు ప్రసారమాధ్యమాల్లోనూ అటు ప్రభుత్వ వేదికల్లోనూ లేకపోగా... అది పూర్తిగా అయోధ్య రామాలయ వేడుకలతో కప్పివేయబడింది. లేదంటే ఇదే సమయంలో మందిర ప్రారంభోత్సవం (జనవరి 22) నుంచి మహాత్ముని వర్ధంతి (జనవరి 30) వరకూ రామాలయ వారోత్సవాలకు స్వయంగా ప్రధానే పిలుపునివ్వడంలోని మతలబేమిటి? రామాలయ వారోత్సవాల మీద ఉన్న శ్రద్ధ రాజ్యాంగ ఉత్సవాల మీద లేకపోవడమేమిటి? ఈ నేపథ్యంలో ఇది ప్రగతిశీలురు, రాజకీయ విశ్లేషకులనేకులకు ఉద్దేశపూరిత చర్యగా కనిపించడంలో ఆశ్చర్యమేముంది?

"ఆరోగ్యకరమైన లౌకిక ధృక్పథమే నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది" అన్నాడు అంబేద్కర్. అది మచ్చుకైనా లేకుండా పోతే అంతకంటే విషాదమేముంటుంది..? "ప్రజాస్వామ్యమనేది అసమ్మతిగుండా ప్రవహిస్తుంది" అన్నాడు మహాత్మాగాంధీ. అసమ్మతిని ప్రకటిస్తే "ఆందోళన జీవులు" అని ఎగతాళి చేస్తున్నాడు ప్రధాని మోడీ. అసమ్మతిని, విమర్శను నిర్దాక్షిణ్యంగా అణచివేయడమే ఇప్పుడొక విధానంగా సర్వసాధారణమై పోయింది. ఇది ప్రజాక్షేత్రంలోనే కాదు పార్లమెంటులోనూ పదేపదే రుజువవుతున్న సత్యం.

భారత రాజ్యాంగం ఈ దేశానికి ఏ లౌకిక, సమ్మిళిత రాజ్యాన్ని లక్ష్యంగా నిర్దేశించిందో సరిగ్గా ఇప్పుడు ఆ లక్ష్యానికే ముప్పు ఏర్పడిందని పరిస్థితులు సూచిస్తున్నాయి. లౌకికవాదం, ఆర్థిక స్వావలంబన, సామాజిక న్యాయం, ఫెడరలిజం ఆలంబనగా మన గణతంత్ర భారత్ ఆవిర్భవించింది. జాతీయోద్యమ ఆకాంక్షలకు ప్రతీకగా అది నిర్మించబడింది. స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న ఫ్యూడల్ భావజాలానికి భిన్నమైన ఆదర్శాలు, ఆధునిక వైజ్ఞానిక భావనలు పునాదిగా ఈ దేశ నిర్మాణం జరగాలని భారత రాజ్యాంగం నిర్దేశించింది. ఏ మత ప్రమేయమూ లేని పాలనా వ్యవస్థను ఆదేశించింది. లౌకిక, సామ్యవాదాలతోపాటు సమాఖ్య విధానం, స్వతంత్ర న్యాయవ్యవస్థ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ప్రాథమిక హక్కులను ఈ గణతంత్ర రాజ్య మౌలిక స్వరూపంగా పేర్కొన్నది. ఈ స్వభావమే డెబ్బది నాలుగేండ్లుగా కాలపరీక్షకు నిలిచి ఈ దేశాన్ని ఒక్కటిగా నడుపుతోంది. భిన్న మతాలు, కులాలు, విభిన్న సంస్కృతులు, ప్రాంతాలతో కూడిన భారత ప్రజలను ఒకే జాతిగా ఐక్యంగా నిలుపుతోంది. ఇప్పుడు ఈ మౌలిక స్వభావానికే ముప్పు ఏర్పడింది. ఈ ముప్పు ఈ దేశ పాలకుల నుండే ఎదురవుతుండటం ఆందోళనకరం.



లౌకిక, సామ్యవాద అనే పదాలనే రాజ్యాంగ పీఠిక నుండి తొలగించిన పాలకుల కాలమిది. వీరు నిర్లజ్జగా మతమే తమ అస్తిత్వంగా రాజకీయాలు సాగిస్తున్న వైనం బహిరంగ రహస్యం! లౌకిక స్వభావాన్ని కోల్పోతే ఏ దేశంలోనూ ప్రజాస్వామ్యం మనజాలదని చరిత్ర చెపుతోంది. నేటి ఆధునిక ప్రపంచం కూడా ఇదే రుజువు చేస్తోంది. కానీ ఈ దేశంలో ఏం జరుగుతోంది? పౌరసత్వానికి సైతం మతాన్నే ప్రామాణికంగా ఎంచుకోవడం మొదలు ఏకంగా ప్రభుత్వమే ఒక మతానికి ప్రాతినిధ్యం వహించే దశకు చేరింది..! "ఆరోగ్యకరమైన లౌకిక ధృక్పథమే నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది" అన్నాడు అంబేద్కర్. అది మచ్చుకైనా లేకుండాపోతే అంతకంటే విషాదమేముంటుంది..? "ప్రజాస్వామ్యమనేది అసమ్మతి గుండా ప్రవహిస్తుంది" అన్నాడు మహాత్మాగాంధీ. అసమ్మతిని ప్రకటిస్తే "ఆందోళన జీవులు" అని ఎగతాళి చేస్తున్నాడు ప్రధాని మోడీ. అసమ్మతిని, విమర్శను నిర్దాక్షిణ్యంగా అణచివేయడమే ఇప్పుడొక విధానంగా సర్వసాధారణమైపోయింది. ఇది ప్రజాక్షేత్రంలోనే కాదు పార్లమెంటులోనూ పదేపదే రుజువవుతున్న సత్యం. నేడు అధికారంలో ఉన్నవారు పౌరసమాజంలో ప్రశ్నించే సామర్థ్యాన్ని ఒక క్రమపద్ధతిలో బలహీన పరుస్తున్నారు.

భారత రాజ్యాంగం ఈ దేశం రాష్ట్రాల సమాఖ్య అని స్పష్టంగా చెప్పింది. కేంద్రం, రాష్ట్రాల మధ్య స్పష్టమైన అధికార విభజన చేసింది. ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతోంది. కేంద్ర పాలకులు రాష్ట్రాల హక్కులను ఒక్కటొక్కటిగా హరిస్తూ సమాఖ్య వ్యవస్థను నీరు గారుస్తున్నారు. ఇందుకు జీఎస్టీ మొదలు ఎన్ఈపీ వరకు ఉదాహరణలు కోకొల్లలు. రాష్ట్రాల ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చి సర్వాధికారాలను కేంద్రం గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయి. మరోవైపు స్వతంత్రంగా వ్యవహరించాల్సిన వ్యవస్థలన్నీ ఏలికల నిరంకుశత్వానికి బలైపోతున్నాయి. చివరికి న్యాయవ్యవస్థ కూడా ఇందుకు మినహాయింపు కాకపోవడం కలవరపెట్టే అంశం. సుప్రీంకోర్టు పనితీరులో సైతం జోక్యం చేసుకుంటున్నారు. మంత్రులే న్యాయవ్యవస్థ స్వతంత్రతను బహిరంగంగా సవాలు చేస్తున్నారు. కొలీజియం ప్రతిపాదనలను ఖాతరు చేయకుండా తమకు ఇష్టమైన వారినే న్యాయమూర్తులుగా నియమిస్తున్నారు. ఇప్పుడీ దాడుల నుండి రాజ్యాంగాన్నీ, రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవడం ద్వారానే ఈ దేశాన్నీ కాపాడుకోగలం. "భారత ప్రజలమైన మేము ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం" అంటూ రాజ్యాంగ పీఠిక భారత ప్రజలందరి తరుపునా ప్రకటిస్తోంది. ఇప్పుడు దాన్ని కాపాడుకోవడం ప్రజల బాధ్యతే....

'భారతదేశ భావన' ను పరిరక్షించుకుందాం!

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను సమర్థించే "భారతదేశ భావన" నేడు ప్రమాదంలో పడింది.అలాంటి భారతదేశ భావనకు మద్దతిచ్చే రాజకీయ శక్తులు,మతతత్వ శక్తుల హింసాత్మక దాడి నుండి ఈ దేశాన్ని రక్షించేందుకు దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, మహిళలను ఏకం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.



రామ్ పునియానీ

2019లో నరేంద్రమోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొని రావడంలో పుల్వామా విషాదం, బాలకోట్ వైమానిక దాడులు ఒక ప్రధానమైన పాత్ర పోషించాయని మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ చెప్తున్నాడు. ఆయన చెప్పేదాని ప్రకారం,2024 సాధారణ ఎన్నికల్లో తిరిగి అధికారాన్ని దక్కించు కునేందుకు బీజేపీ అలాంటి సన్నివేశాన్నే సృష్టిస్తుంది.ఆ క్రమంలోనే బీజేపీ, దాని అనుబంధ సంస్థలు అయోధ్యలోని రామ మందిరం చుట్టూ మతతత్వ పిచ్చిని సృష్టిస్తున్నాయి.ఈ పిచ్చి మధ్యలో,బాలల హక్కుల న్యాయవాది, రచయిత్రి అయిన శరణ్య అయ్యర్,తోటి ముస్లింలకు "డెబ్బై రెండు గంటల ప్రేమ, విచారం"గా వర్ణించబడే 72 గంటల ఉపవాసం, పశ్చాత్తాపాన్ని చేపడుతున్నట్లు చెప్పింది. ఆమె మొఘల్ వారసత్వంలో "గర్వాన్ని" కనుగొంటుంది.మన దేశం లాంటి వైవిధ్యమైన దేశానికి శుభసూచకం కానటువంటి ఒక విభజన వాతావరణాన్ని ఈరెండు విరుద్ధ ప్రచోధనాలు తెలియ జేస్తున్నాయి.

భారత స్వాతంత్ర్యోద్యమకాలంలో భారతదేశ భావనకు దారి చూపిన సమాజంలోని అవే వర్గాలన్నీ ఐక్యం కావడమే 'భారతదేశభావన' కు ఉన్న ఏకైక ఆశాకిరణం. ఇది వారి సమిష్టి ఉద్యమం, పుట్టుక ఆధారిత శ్రేణీగత వ్యవస్థ విలువలపై ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న శక్తులు,భారత రాజ్యాంగానికి భిన్నంగా పవిత్రమైన గ్రంథాలను సమర్థించే శక్తులను బలహీనపరిచేందుకు చేస్తున్న,వారి ముఖ్యమైన ప్రయత్నమిది. వారి ఉద్యమాలన్నీ చెల్లాచెదురుగా అయిపోయాయి. వారి సామూహిక ప్రయోజనాలు భిన్నంగా ఉండవచ్చు కానీ స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఉద్భవించిన భారత దేశ భావన,భారత రాజ్యాంగాన్ని రక్షించడంలో వారి ప్రయోజనాల్ని, పార్టీలు, గ్రూప్‌లకు అతీతంగా సమిష్టిగా వ్యక్తీకరించవలసిన అవసరం ఉంది.

అలాగే, ఆలయ ప్రారంభోత్సవాలు కూడా మత సామరస్యాన్ని ప్రోత్సహిస్తున్నాయని రెండు సందర్భాలు మనకు తెలియజేస్తాయి. 1939లో ఢిల్లీలో లక్ష్మీనారాయణ దేవాలయాన్ని (బిర్లా టెంపుల్)ను ప్రారంభిస్తూ,మహాత్మా గాంధీ ఇలా పేర్కొన్నారు," ఇది, హిందూ శ్వాసాన్నాచరించే ప్రతీ ఒక్కరి ప్రార్థనగా ఉండాలనీ,ప్రపంచంలోని ప్రతీ మతం రోజురోజుకూ వృద్ధి చెందాలని, ఇది మొత్తం మానవాళికి సేవ చేయాలి. మతాలకు సమానమైన గౌరవ భావనను ప్రచారం చేయడానికి, గత మత పరమైన అసూయలు, ఘర్షణల్ని మరచిపోవడానికి ఈ దేవాలయాలు తోడ్పడాలని నేను ఆశిస్తున్నాను." కొద్దోగొప్పో ఇదే తరహాలో ఇంతకు ముందు స్వామీ వివేకానంద కూడా ఇలా అన్నారు: "ఇక్కడ భారతదేశంలో హిందువులు, క్రైస్తవుల కోసం చర్చిలు, మహమ్మదీయుల కోసం మసీదులను నిర్మిం చారు, ఇప్పుడు కూడా నిర్మిస్తున్నారు." 'లెక్చర్స్ ఫ్రమ్ కొలంబో టూ అల్మోరా' అనే తన రచనలో వివేకానం దుడు ఇలా అంటాడు: "మన మతపరమైన భావనలు, విశ్వాసాలు భిన్నమైనవి అయినప్పటికీ మనం దాతృత్వంతో ఉండడమే కాకుండా ఒకరికి ఒకరం సానుకూలంగా సహాయంగా ఉండాలని అర్థం చేసుకోవాలి. భారతదేశంలో మనం ఇదే పని చెయ్యాలి."

శరణ్య ఉపవాస దీక్షదీనికి పూర్తి విరుద్ధంగా ప్రస్తుత వాతావరణం ఉన్నట్లు ప్రతిబింబిస్తుంది. ఆనంద్ పట్వర్ధన్ చేత నిర్మించబడి, సెన్సార్ బోర్డు ఆమోదించిన ప్రసిద్ధమైన 'రామ్ కే నామ్' సినిమాను ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యకర్తలను జనవరి 20న హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి, నాన్‌బెయిలబుల్ వారెంట్లను జారీచేసిన సంఘటనలో కూడా ఇది ప్రతిబింబిస్తుంది. అయోధ్యలోని రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట కార్యక్రమం అనేది కేవలం దశాబ్దాల ప్రాచీన రామ జన్మభూమి ఉద్యమానికి పరాకాష్ట మాత్రమే కాక, జాతీయ చైత న్య పునర్నిర్మాణానికి ప్రారంభం కూడా అని, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పత్రిక 'ఆర్గనైజర్' సంపాదకుడు ప్రఫుల్లకేత్కర్ వాదన. అంటే ప్రాథమికంగా దీనర్థం, మొత్తం సామాజిక మార్పు ప్రక్రియ, స్వాతంత్ర్యోద్యమానికి తోడుగా ఉన్న భారతదేశ భావన, ('హిందూ భారతదేశం' అని పిలువబడే దాని రాకతో) ఇప్పుడు ఉనికిలో లేకుండా చేస్తున్నారు. బహుళ దశల ద్వారా మతతత్వ శక్తులు హిందూ రాజ్యాన్ని సాధించాయి. అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం కోసం కృషి చేయడానికి, వలసవాద అధికారానికి వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు సమాజంలోని భిన్న వర్గాల వారి ఏకీకరణ 'భారతదేశ భావన' కు తోడైంది. 'భారతదేశ భావన' ఉన్న ఈ మహోన్నత ఉద్యమం భారత రాజ్యాంగం విలువలతో పరాకాష్టకు చేరింది.

ఈ భారతదేశ భావనకు సవాళ్ళున్నాయి. రాజ్యాల విలువల్లో వాటి మూలాలున్నాయి, దానినే మనం స్థూలంగా ఫ్యూడల్ సమాజం అంటున్నాం. ఆలయ ప్రాణప్రతిష్ట చుట్టూ పిచ్చిని సృష్టించే ఈ శక్తులు కొనియాడుతున్న ఈ విలువల్లో పుట్టుకపై ఆధారపడే కులం, వర్గం, లింగ శ్రేణీగత వ్యవస్థలు ప్రధానమైనవి. ముస్లింలీగ్, హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌గా ముందుకు వచ్చిన భిన్న మతాల రాజులు, భూస్వాములు, వారి సిద్ధాంతకర్తలలో వీటి మూలాలున్నాయి. ముస్లిం మతతత్వ శక్తులు వారి ఫ్యూడల్ విలువల భావనల్ని పాకిస్థాన్‌లో అమలు చేస్తుంటే, ఇప్పుడు హిందూ మతతత్వ శక్తులు సంతోషిస్తున్నాయి, క్రమంగా పెరుగుతున్న తీవ్రతతో, ఇప్పుడు రామ మందిర ప్రతిష్టాపనతో అర్ధ ఉన్నత శిఖరానికి చేరుకుంటుంది.

అయోధ్యలోని రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట కార్యక్రమం అనేది కేవలం దశాబ్దాల ప్రాచీన రామజన్మభూమి ఉద్యమానికి పరాకాష్ట మాత్రమే కాక, జాతీయ చైతన్య పునర్నిర్మాణానికి ప్రారంభం కూడా అని, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పత్రిక 'ఆర్గనైజర్' సంపాదకుడు ప్రఫుల్లకేత్కర్ వాదన. అంటే ప్రాథమికంగా దీనర్థం,మొత్తం సామాజిక మార్పు ప్రక్రియ, స్వాతంత్ర్యోద్యమానికి తోడుగా ఉన్న భారతదేశ భావన,('హిందూ భారతదేశం' అని పిలువబడే దాని రాకతో) ఇప్పుడు ఉనికిలో లేకుండా చేస్తున్నారు. బహుళ దశల ద్వారా మతతత్వ శక్తులు హిందూ రాజ్యాన్ని సాధించాయి. అందరికీ స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం, న్యాయం కోసం కృషి చేయడానికి,వలసవాద అధికారానికి వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు సమాజంలోని భిన్న వర్గాల వారి ఏకీకరణ 'భారతదేశ భావన'కు తోడైంది.

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లేక స్నేహభావంపై దృష్టిని కేంద్రీకరించిన భగత్‌సింగ్, అంబేద్కర్, గాంధీల విలువలలో స్వాతంత్ర్యోద్యమ భారతదేశ భావన తనను తాను వ్యక్తీకరించింది. జాతిపితతో కొన్ని అభిప్రాయ భేదాలున్నప్పటికీ, సుభాష్ చంద్రబోస్ కూడా నికరంగా ఈ 'భారతదేశ భావన'కు బద్ధుడై ఉన్నాడు.

ఉన్నతవర్గాల భూస్వామ్య మనుస్మృతి ఆరాధనా భావజాలం హిందూ రాజ్యం, హిందుత్వకు సాంఘిక పునాదిగా ఉండేది. ఈ శక్తులు, ఈ భావజాలం, ముఖ్యంగా గడచిన నాలుగు దశాబ్దాల కాలంలో బాగా వృద్ధి చెందాయి, పాక్షికత్వం (సెక్టేరియనిజం) రోజురోజుకూ మరింత బలపడుతుండడంతో సంతోషిస్తున్నాయి. గాంధీజీ, వివేకానందుడు దేనినైతే బలపరి చారో దానికి భిన్నంగా వారు సంకుచితమైన మందిర ప్రతిష్ఠ ప్రణాళికను ముందుకు తీసుకొని వస్తున్నారు. మనుస్మృతిలో అంతర్లీనంగా ఉండే బ్రాహ్మణవాదం అని పిలువబడే ప్రత్యేకమైన 'నాగరిక విలువలను' మరింత లోతుగా పెంచడం కోసమే ఏకపక్షీయ (సెక్టేరియన్) జాతీయ వాదులున్నారు. మనుస్మృతి విలువలను వదిలించుకునేందుకు నిలబడినవారు, భారతీయత అనే గొడుగుకింద అందరినీ కలుపుకొని పోతున్నవారు కులం, వర్గం, లింగ భేదాలకు అతీతంగా కలిసి నిలబడే వారు,



ఈ భారతదేశ భావనకు సవాళ్ళున్నాయి. రాజ్యాల విలువల్లో వాటి మూలాలున్నాయి, దానినే మనం స్థూలంగా ఫ్యూడల్ సమాజం అంటున్నాం. ఆలయ ప్రాణప్రతిష్ట చుట్టూ పిచ్చిని సృష్టించే ఈ శక్తులు కొనియాడుతున్న ఈ విలువల్లో పుట్టుకపై ఆధారపడే కులం, వర్గం,లింగ శ్రేణీగత వ్యవస్థలు ప్రధానమైనవి. ముస్లింలీగ్, హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌గా ముందుకు వచ్చిన భిన్న మతాల రాజులు, భూస్వాములు, వారి సిద్ధాంతకర్తలలో వీటి మూలాలున్నాయి. ముస్లిం మతతత్వ శక్తులు వారి ఫ్యూడల్ విలువల భావనల్ని పాకిస్థాన్‌లో అమలు చేస్తుంటే, ఇప్పుడు హిందూ మతతత్వ శక్తులు సంతోషిస్తున్నాయి, క్రమంగా పెరుగుతున్న తీవ్రతతో, ఇప్పుడు రామమందిర ప్రతిష్టాపనతో అర్ధ ఉన్నత శిఖరానికి చేరుకుంటుంది.

హిందూ భారతదేశం వారి వివిధ రకాల బెదిరింపులకు గురవుతున్నారు. ముస్లిం పాకిస్థాన్‌కు సమాంతర, వ్యతిరేకమైన వర్గాలు పుట్టుకొస్తున్నాయి.

భారత స్వాతంత్ర్యోద్యమకాలంలో భారతదేశ భావనకు దారిచూపిన సమాజంలోని అవే వర్గాలన్నీ ఐక్యం కావడమే 'భారతదేశ భావన'కు ఉన్న ఏకైక ఆశాకిరణం. ఇది వారి సమిష్టి ఉద్యమం, పుట్టుక ఆధారిత శ్రేణీగత వ్యవస్థ విలువలపై ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న శక్తులు, భారత రాజ్యాంగానికి భిన్నంగా పవిత్రమైన గ్రంథాలను సమర్థించే శక్తులను బలహీనపరిచేందుకు చేస్తున్న, వారి ముఖ్యమైన ప్రయత్నమిది. వారి ఉద్యమాలన్నీ చెల్లాచెదురుగా అయిపోయాయి. వారి సామూహిక ప్రయోజనాలు భిన్నంగా ఉండవచ్చు కానీ స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఉద్భవించిన భారత దేశ భావన,భారత రాజ్యాంగాన్ని రక్షించడంలో వారి ప్రయోజనాల్ని, పార్టీలు, గ్రూప్‌లకు అతీతంగా సమిష్టిగా వ్యక్తీకరించవలసిన అవసరం ఉంది.

ఏకపక్షీయం కాని (నాన్ సెక్టేరియన్) అనేక పార్టీలు నేడు ఉనికిలో ఉన్నాయి. ఎన్ని భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ కూడా ఈ పార్టీలకు చెందిన పూర్వీకులు చాలా మంది బ్రిటీష్ వలసవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడారు. సమాజంలోని ఈ వర్గాల సామాజిక, రాజకీయమైత్రికి ప్రాధాన్యత ఇవ్వవలసిన సమయం ఆసన్నమైంది. వలసపాలన సమాజంలోని పెద్ద వర్గాల ప్రయోజనాలకు హానికరంగా ఉండేది, అదేవిధంగా విభజన ద్వారా పాలన సాగిస్తున్న అధికార పార్టీ సమాజంలోని బలహీన వర్గాల హక్కులను కాలరాస్తుంది.ఇది గడచిన పది సంవత్సరాల కాలంలో చాలా స్పష్టంగా కనిపించింది.

పిచ్చి,పిచ్చితో పోరాడలేదు. దళితులు, మతపరమైన మైనార్టీలు, మహిళలు, కార్మికులు, ఆదివాసీల లాంటి సమాజంలోని బలహీన వర్గాల్ని ఐక్యం చేసే భావజాలం మనకు అవసరం. స్వాతంత్ర్య ఉద్యమంతో పాటే వచ్చిన 'భారతదేశ భావన' యొక్క విలువలను కాపాడే ఉమ్మడి బాధ్యత పై తరగతుల వారందరిదీ.

("ద వైర్" సౌజన్యంతో)

అనువాదం : బోడపట్ల రవీందర్, 9848412451

ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు నాయకుల్ని నమ్మి ఓటేసి అధికార పీఠాన్ని అప్పగిస్తే?. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. విలాసవంతమైన జీవితాల్లో పాలకులు, ధనికులు బిజీగా ఉన్నారు. జీవన భారం భరించలేక కడుపులు మాడ్చుకుంటూ పేదలు దరిద్రపు కబంధహస్తాల్లో నలిగిపోతూనే ఉన్నారు. వీరికి నిలువ నీడ లేదు, పూట గడవడం లేదు. దేశంలో అప్పులు పెరిగిపోతున్నాయి. ధనవంతుల ఆస్తులూ కూడా రెట్టింపు అవుతున్నాయి. మరి ఎక్కడ పోతుంది దేశ సంపద? స్వాతంత్ర్యం తరువాత ప్రజాపాలనలో దేశ సంపద ఎవరిపాలైందో ప్రభుత్వ గణాంకాలే రూఢీ చేస్తున్నాయి. దేశంలో ప్రాణం లేని దేవుళ్లకుకు ఉన్న విలువ ఆకలితో అలమటిస్తున్న అభాగ్యులకు లేదు. ప్రజలకు సేవ చేస్తామని పాలన పగ్గాలు చేపట్టిన వారు దేశంలో నింగి నుండి నేల వరకు అన్నింటిని టోకున కార్పొరేట్, పారిశ్రామికులకు కారు చౌకగా అమ్మేస్తున్నారు. మరోవైపు వారికి రాయితీలు, పన్నులు మినహాయింపులిస్తూ, ఆర్థిక ఎదుగుదలకు మనం ఎంచుకున్న పాలకులే తోడ్పడుతున్నారు. ఓటేసిన ప్రజల బాగోగులు విస్మరిస్తున్నారు. అలా దేశంలో గుప్పెడు మంది చేతిలో జాతి సంపద చేరడం అభివృద్ధి అని చెప్పడం భావ్యమేనా?

లౌకిక రాజ్యం ఎటుపోతోంది!?




మన దేశంలో సాధారణ ఎన్నికలకు చేరువవుతున్న వేళ చివరి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల చివరి నుంచి పది రోజుల పాటు జరగబోతున్నాయి. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాల అనంతరం ఏ క్షణమైనా ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇంకొన్ని ఓటు బ్యాంక్ కీలక నిర్ణయాలు తీసుకోవచ్చనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. అయితే ఈ క్రమంలో గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకలేదన్న వాస్తవం ప్రజలు మరచిపోరాదు. నల్లధనం తెస్తామని ఉన్న కరెన్సీని రద్దుచేసి ఆ తర్వాత రిజర్వ్‌బ్యాంకు వేదికగా ధనికులకు పక్షపాతం వహిస్తూ దేశాన్ని అప్పుల పాలు చేసింది. బుల్లెట్ ట్రైన్ చూపిస్తూ, రైల్వేలనే అమ్మేసింది. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలే ఊడపీకింది. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ అని విద్యను ప్రభుత్వం ఆధీనంలో లేకుండా అమ్మేస్తూ, అశాస్త్రీయతను పెంచిపోషిస్తోంది. ప్రతిపక్ష పార్టీ(నాయకు)లపై ఈడీ, ఐటీ, సీబిఐలను ఉసిగొలుపుతున్న అప్రజాస్వామిక విధానం, మరోవైపు జీఎస్టీ, సెస్సులు, పన్నులతో ప్రజల అరకొర ఆదాయాన్ని జలగల్లా పీల్చుచూ భారాన్ని మోపుతూనే ఉన్నది. దీనికి కారణం ప్రజలు ఎంచుకున్న నేతలే. కేంద్రంలో తమకు ఇష్టం వచ్చినట్టు పాలన సాగిస్తున్నారు.

పేదరికం, ఉపాధిలేమి, నిరుద్యోగం, రైతు ఆత్మహత్యలు, అధిక ద్రవ్యోల్బణం, పెట్రోల్, డీజిల్, పంట గ్యాస్ వంటి వాటిపై పన్నులతో పాటు ఆకాశాన్ని తాకుతున్న నిత్యావసర వస్తువుల ధరల కారణంగా ప్రజల పరిస్థితి ఇప్పుడు "మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా" ఉంది. కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని దుస్థితిలో పేద, మధ్యతరగతి ప్రజలు విలవిల్లాడుతున్నారు. తాజాగా బిల్కిస్‌బానో కేసులో సుప్రీంకోర్టు తీర్పు గుజరాత్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను తప్పు పట్టిన తీరు ఇలాంటి పరిస్థితుల నుండి దేశ ప్రజలను దృష్టి మళ్లించడానికి మత రాజకీయాలను, భావోద్వేగాలను రెచ్చగొట్టి రాబోవు ఎన్నికల్లో లబ్ధికోసం ఓటు బ్యాంకు విన్యాసాలకు పూనుకుంటున్న విషయం గమనించాలి. ప్రజాస్వామ్య, లౌకిక రాజ్యంలో రామ మందిరం ప్రాణప్రతిష్ఠ ఎన్నికల స్టంట్‌లో ఒక భాగమే. రాబోయే ఎన్నికల్లో పార్టీకి రాజకీయ ప్రయోజనం చేకూర్చేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుంటోంది. ఎన్నికల విజయం కోసం మతాన్ని వాడుకోవడం లౌకిక రాజ్యంలో అప్రజాస్వామికం.

రాబోయే ఎన్నికల్లో గత పదేండ్ల ప్రభుత్వ వ్యతిరేకతను దృష్టి మళ్ళించడానికి పాన్ ఇండియా కథనాన్ని వండి వార్చారు. ఈ కథనం కాశ్మీరు లేదా పాకిస్తాన్ అంశాల కంటే భావోద్వేగాలను పురికొల్పే విధంగా ఉంది. ఈ అంశాల గురించి ప్రతిపక్షాలు, మీడియా, ప్రజాసంఘాలు వాస్తవాలను ప్రజలకు, ఓటర్లకు అవగాహన కల్పించాలి. రాముడు రాజకీయాలకు అతీతుడు అన్న విషయాన్ని ప్రజల మనసులో నాటేలా చేయాలి. ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుకుంటున్న రాజకీయ పార్టీకి, ప్రజల మత విశ్వాసాలకు సాధనంగా మారడాన్ని అనుమతించకూడదని స్పష్టం చేయాలి. ఓ హిందువు రాముడిని విశ్వసించేవాడు బీజేపీ ఓటర్ కానక్కర్లేదని నచ్చచెప్పాలి. సుప్రీంకోర్టు తీర్పు మేరకే రామ మందిరాన్ని నిర్మిస్తున్న వాస్తవాన్ని ప్రతిపక్షాలు, మీడియా, ప్రజా సంఘాలు ప్రజలు గుర్తించేలా ప్రయత్నించాలి. రాజకీయ మందిరంగా మార్చిన ఈ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్న హిందూ సమాజం కూడా ఉంది. రాజకీయ పార్టీ వేరు? రాముడు వేరు? అనే భావన కల్పించే మతగురువులు కొందరు దీన్ని బహిరంగంగానే వ్యతిరేకిస్తున్న వాస్తవాన్ని ప్రజలకు చెప్పాల్సి ఉంది.


ఇక భారత పౌరులు ఎన్నికలు సమీపిస్తున్న వేళ సంక్లిష్ట భావోద్వేగ పరిస్థితులను విచక్షణతో ఆలోచిస్తూ.. ఎన్నికల్లో ఓటు కోసం వచ్చిన వారిని తన రోజువారి జీవితంపై ప్రభావం చూపే అంశాలపై ప్రశ్నించాలి. ఎందుకంటే ప్రజల జీవితాలను బాగు చేయాలంటే ఈ అవగాహన అవసరం. ప్రజలు ఎలా జీవిస్తున్నారు, ఏం పని చేస్తున్నారు. విద్యా నైపుణ్యాలు ఏ స్థాయిలో ఉన్నాయి? వంటి వాటిని ప్రభుత్వం వాస్తవాలు తెలియజేయకుండా, దాస్తున్నది. వీటిపై దృష్టి సారించకుండా ప్రజల్ని హిందూవాదంతో రెచ్చగొడుతూ మతాలకు రాజకీయ రంగు పులుముతోంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల్ని తప్పుదారి పట్టించే విధానాలు ఇంకా పెరుగుతాయి. అయితే వాటికి ప్రభావితం కాకుండా లౌకిక సంక్షేమ రాజ్యాన్ని కాపాడే దిశగా ప్రతి పౌరుడు ఆలోచించి అడుగేయాల్సిన తరుణమిది.



- మేకిరి దామోదర్, 9573666650

'ధరణి' లోపాలు - ఒక పరిశీలన

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని "భూమాత" పథకంగా మార్చి అందులోని లోపాలను సరిచేయడానికి ఐదుగురితో కమిటీ వేయడం హర్షించదగ్గ విషయం. ఈ దిగువ లోపాలను సరిచేయడం ద్వారా భూమాత పథకాన్ని రైతులకు అందుబాటులోకి తేవాలి.గత ప్రభుత్వం రెవెన్యూ చట్టం "పాసు పుస్తకాల చట్టం - 1971" లోని సెక్షన్ 26ను మార్పు చేస్తూ 2020 సెప్టెంబర్ 9న శాసనసభలో ప్రవేశపెట్టి చట్టంగా రూపొందించారు. దానికి "ధరణి పథకం" అని పేరు పెట్టారు. 17 సెక్షన్లతో ఈ చట్టాన్ని రూపొందించారు. ఈ చట్ట మార్పిడితో రైతుల సమస్యలు అన్ని పరిష్కారం అయ్యా యని ప్రభుత్వం ప్రకటించింది. కానీ గత లోపాలకు తోడు, అదనపు లోపాలతో రైతులు ఇబ్బందులు పడ్డారు. గత ప్రభుత్వం నాటి ఆర్థికమంత్రి హరీశ్‌రావు నాయకత్వాన వేసిన కమిషన్ కూడా ధరణిలో 20లోపాలు ఉన్నట్లు గుర్తించింది. మీ సేవ ద్వారా లోపాలు సరిదిద్దుకోవాలని చెప్పినప్పటికీ ఇంతవరకు ఏ ఒక్క లోపం సరికాలేదు. ధరణిని ప్రారంభించిన ప్రభుత్వం దళితుల, వెనకబడిన వర్గాలకు ఇచ్చిన అసైన్డ్ భూములను తమ ఫాంహౌస్‌ల కొరకు బలవంతపు రిజిస్ట్రేషన్లు చేసుకున్నట్టు 'ప్రజాపాలన'లో వేల దరఖాస్తులు వచ్చాయి. పల్లెవనం, డబుల్‌బెడ్ రూం, ప్రాజెక్టులు, రహదారుల పేరుతో పేదల భూములను నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ప్రభుత్వ అధికారులు చేసిన తప్పుల వలన, అనగా రికార్డులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు రాయడంతో లక్షలమందికి పాసుపుస్తకాలు రాలేదు. దీనిపై వేసిన కేబినెట్ కమిటీ ధరణి లోపాలవల్ల 13లక్షల మందికి పాసు పుస్తకాలు ఇవ్వలేదని నివేదిక ఇచ్చింది.



సారంపల్లి మల్లారెడ్డి

ధరణి చట్టంలోని సెక్షన్-8లో వారసత్వంగా వచ్చిన ఆస్తిని కూడా వారసులకు రిజిస్ట్రేషన్ చేయాలని, అందుకు మ్యుటేషన్ ఫీజు చెల్లించాలని నిర్ణయించారు. వారసత్వంగా వచ్చే ఆస్తికి ధరణి నాటికి ఎలాంటి రిజిస్ట్రేషన్లు గాని, ఛార్జీలు గాని లేవు. ప్రస్తుతం ఉన్న చట్టాన్ని సవరించి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి. కుటుంబ "భాగస్వామ్య పత్రం (ఫైస్లానామ)" ద్వారా వారసత్వ హక్కులు మార్చాలి.పురాతన కాలం నుండి వస్తున్న రెవెన్యూ రికార్డుల్లోని "సాగుదారుల కాలం (కాస్తు కాలం)"ను తొలగించారు. దీని వల్ల వాస్తవ సాగుదారులకు నష్టం వాటిల్లింది. తెలంగాణలో సాదాబైనామాలపై కొనుగోలు చేసినవారు, కౌలుకు చేసేవారు, భూములు తాకట్టుపెట్టుకున్నవారు తమ హక్కులు కోల్పోయారు. రెవెన్యూ చట్టం లోని సెక్షన్-26 ప్రకారం (1) పట్టాదారుకు (2) వాస్తవ సాగుదారుకు (3) కౌలుదారుకు (4) స్వాధీనపు దారుకు పాసుపుస్తకాలు ఇవ్వాలి. పట్టాదారుకు ఇచ్చే పాసు పుస్తకంతో పాటు, వాస్తవ సాగుదారుకు మరో పాసు పుస్తకం ఇవ్వాలని చట్టం చెప్పింది. దాన్ని గత ప్రభుత్వం తొలగించడం వల్ల లక్షల మంది తమ స్వాధీనపు హక్కును కోల్పోయారు. రెవెన్యూ రికార్డుల్లో తిరిగి సాగుదారుల కాలం (కౌలుదారులకాలం)ను పెట్టాలి. గతంలో తహశీల్దారు, ఆర్డీవో, కలెక్టర్ కోర్టుల్లో రెవెన్యూ కేసులు ఫైల్ చేసారు. ఈ మూడు కోర్టులను గత ప్రభుత్వం రద్దు చేసింది. ఫలితంగా ఆ కోర్టుల్లో నడుస్తున్న 16,140 కేసులను రద్దు చేసారు. ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరి స్తామని చెప్పినప్పటికీ పరిష్కారం కాలేదు. ప్రతి వివాదం ఉన్న రైతు సివిల్ కోర్టుకు వెళ్ళడం సాధ్యంగాని పని. అందువల్ల రైతులకు అందుబాటులో ఉన్న రెవెన్యూ కోర్టులను పునరుద్ధ రించాలి. భూముల రిజిస్ట్రేషన్‌లో "22ఎ నిషేధ రిజిస్టర్"ను విస్తరించారు. గతంలో ప్రభుత్వ భూములకు, అసైన్డ్ భూ ములు, అడవి బంజర్లకు మాత్రమే వర్తించిన ఈ నిషేధ చట్టా న్ని పట్టాదారులకు కూడా అన్వయింపజేసారు. ఒక భూమిలో కొంతభాగం రిజిస్ట్రేషన్ చేసినచో మిగతా భూమిని 22ఎ క్రింద నిషేధించారు. నిషేధపు రిజిస్టర్‌లోని వాస్తవ హక్కుదారుల భూములను తొలగించాలి.

కౌలుదారులు

గ్రామసభల ద్వారా కౌలుదారులను గుర్తించాలి. ఏడాదికి ఉపయోగపడే విధంగా "లోన్ ఎలిజిబులిటీ కార్డు"ను ఇవ్వాలి. గతంలో 2011 చట్టం ప్రకారం కార్డులను ఇచ్చినప్పటికీ దానిలో "ఈ కార్డు పట్టాదారుకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యంగా చెల్లనేరదు" అని రాయబడింది. అందువల్ల ఒక సంవత్సరానికి సంబంధించి (1) బ్యాంకు రుణాలు (2) పంటల బీమ (3) ప్రభుత్వ పరిహారాలు (4) ప్రభుత్వ పథకాలు - సబ్సిడీలు వగైరాకు మాత్రమే ఉపయోపడతాయి. అందువల్ల గ్రామ సభలు జరిపి ప్రతియేటా మే చివరి నాటికి కౌలుదారులకు కార్డులు ఇవ్వాలి. ప్రస్తుతం ధరణి చట్టంలోని లోపాలను సవరించుటకు కొత్తగా సవరణ చట్టాలు చేయాలి.

ధరణి లోపాలు

ధరణి వెబ్‌సైట్ అమలులోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం చేసిన లోపాలన్నీ ఒక్కొక్కటిగా బయటికి వచ్చాయి. 1) చనిపోయిన పట్టాదారు పేరు మీద పాసు పుస్తకాలు వచ్చినవి 2)ఆధార్ తప్పుగా నమోదైనవి 3) పాసు పుస్తకాలలో ఫొటోలు తప్పుగా ఉన్నవి 4) పట్టాదారు పేరు తప్పుగా రాయబడినవి 5) వ్యవసాయేతర భూములకు (నాలా) పాసుపుస్తకాలు ఇచ్చినవి 6) పాసుపుస్తకంలో తక్కువ విస్తీర్ణం రాయబడినవి 7) పాసుపుస్తకంలో ఎక్కువ విస్తీర్ణం రాసినవి 8)ఒకే ఖాతాను రెండుచోట్ల రాసినవి 9)సర్వే నెంబర్లలో తప్పులు రాసినవి 10)అమ్ముకున్న అసైన్డ్ భూములకు పాసుపుస్తకాలు ఇచ్చినవి 11)అటవీశాఖతో వివాదాలున్న భూములకు పాసుపుస్తకాలు ఇచ్చినవి. ఇవేకాక మరిన్ని లోపాలు ఉన్నాయి. గత ప్రభుత్వం 13 లోపాలను సరిచేయడానికి "ఒక మాడ్యూల్" నిర్ణయించి ప్రతి రైతునుండి రు.1650లు మీ సేవద్వారా చెల్లించి పై లోపాలను సరిచేసుకోవాలని ప్రకటించింది. లక్షల మంది మీ సేవలో ఫీజు చెల్లించారు. వాస్తవానికి పైలోపాలు ప్రభుత్వ అధికారుల ద్వారా జరిగినవి మాత్రమే. వాటిని సరిచేయడానికి రైతులు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ వేలాది రూపాయలు రైతుల నుండి అక్రమంగా వసూలు చేసింది. ఫీజు చెల్లించినవారికి కూడా నేటికీ ఎలాంటి సవరణలు చేయలేదు. అందువల్ల ధరణి చట్టం ద్వారా వచ్చిన లోపాలను "డిజిటలైజేషన్ లోపాల పేరుతో" గత ప్రభుత్వం దాట వేసింది. ప్రస్తుత ప్రభుత్వం ఈ లోపాలను సరిచేయడానికి గ్రామాల్లో సభలు ఏర్పాటు చేయడం ద్వారా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి సరిచేయాలి. వ్యవసాయేతర భూములను విడిగా రిజిస్టర్ చేసి, వెబ్‌సైట్‌లో పొందుపర్చాలి. హార్టికల్చర్ భూములను కూడా విడిగా రిజిస్టర్ మెయింటైన్ చేయాలి. ఆ విధంగా చేయడం వల్ల రైతుబంధు నిధులు దుబారా కాకుండా ఉంటాయి. "భూమాత" పథకాన్ని సమగ్రంగా తయారుచేయడానికి వ్యవసాయ భూములకు మాత్రమే పాసుపుస్తకాలు ఇవ్వాలి. వానాకాలం సాగుచేస్తున్న భూములలో 50శాతం యాసంగిలో సాగుచేయరు. దీని వల్ల బడ్జెట్‌పై అదనపు భారం పడుతున్నది. 1940లో రాష్ట్రంలో భూసర్వే జరిగింది. నేటి వరకు ఎలాంటి సర్వేలు జరగలేదు. అక్రమార్కులు రికార్డులను మార్పులు చేసారు. భూసర్వే జరపడానికి ఈ ప్రభుత్వం యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. సాదా బైనామాలను రెగ్యులరైజ్ చేయాలి. కొనుగోలు చేసిననాటి రిజిస్ట్రేషన్ ఛార్జీలను వసూలు చేయడం ద్వారా రికార్డ్స్ ఆఫ్ రైట్స్ (ఆర్‌వోఆర్)ను అమలు చేయాలి. దేవాదాయ, ధర్మాదాయ, వక్ఫ్, భూదాన భూములను సర్వే చేసి భూ అక్రమణల నుండి రక్షించాలి.

కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను అమలు చేయడం ద్వారా ప్రభుత్వ, సీలింగ్, బంజర్లను పేదలకు పంచాలి.1973 భూ సంస్కరణల చట్టంలోని లోపాలను సరిదిద్దాలి. క్యాబినేట్ ఆమోదంతో సీలింగ్ చట్టాలకు తూట్లు పొడిచే విధంగా గత ప్రభుత్వం భూములను కేటాయించింది. ఫాంహౌస్‌ల సంస్కృతి విస్తరించి అసైన్డ్ భూములను లాక్కున్నారు. వీటిని విడుదల చేసి తిరిగి లావాణీ పట్టాదారులకు భూములను ఇవ్వాలి. భూసేకరణ సందర్భంగా లావోణి, అసైన్డ్ భూములకు మార్కెట్ ధర చెల్లించాలి. లేదా భూమికి భూమి ఇచ్చి భూసేకరణ చేయాలి. ధరణి చట్టం-సెక్షన్లలోని లోపాలను సవరణ చేస్తూ శాసనసభలో ఆమోదించి చట్టం చేయాలి.

పట్టాదారుకు ఇచ్చే పాసుపుస్తకంతో పాటు, వాస్తవ సాగుదారుకు మరో పాసుపుస్తకం ఇవ్వాలని చట్టం చెప్పింది. దాన్ని గత ప్రభుత్వం తొలగించడం వల్ల లక్షల మంది తమ స్వాధీనపు హక్కును కోల్పోయారు. రెవెన్యూ రికార్డుల్లో తిరిగి సాగుదారుల కాలం (కౌలుదారుల కాలం)ను పెట్టాలి.గతంలో తహశీల్దారు, ఆర్డీవో, కలెక్టర్ కోర్టుల్లో రెవెన్యూ కేసులు ఫైల్ చేసారు. ఈ మూడు కోర్టులను గత ప్రభుత్వం రద్దు చేసింది. ఫలితంగా ఆ కోర్టుల్లో నడుస్తున్న 16,140 కేసులను రద్దు చేసారు. ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరిస్తామని చెప్పినప్పటికీ పరిష్కారం కాలేదు.



పూలే విగ్రహం కోసం త్వరలో మహాధర్నా

రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నవతెలంగాణ- సిటీబ్యూరో

అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ప్రతిష్ఠించాలన్న డిమాండ్‌తో త్వరలో మహాధర్నా చేస్తామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. వివిధ రూపాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని చెప్పారు. ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం కోసం భారత్ జాగృతిలో ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పలు రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజాసంఘాలు, మేధావులు, రచయితలు, ప్రొఫెసర్లు హాజరై మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. 9 తీర్మానాలను ఆమోదించారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాల్సిందేనని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అలాగే బీసీ రిజర్వేషన్ బిల్లును తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, 8, 9, 10వ తరగతుల పాఠ్యపుస్తకాల్లో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పొందుపర్చాలని తీర్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ఇచ్చిన సూచనలు, సలహాలను స్వీకరించి తదుపరి కార్యాచరణలో చేర్చుతామని తెలిపారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటు కోసం రాజకీయ పార్టీలు ప్రభుత్వానికి లేఖలు రాయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి జిల్లాలో, యూనివర్సిటీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం పోరాటం చేసి సాధించామని గుర్తు చేశారు. బీసీల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు కోసం పోరాటం చేస్తామని ప్రకటించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు కోసం ఉద్యమించి సాధించామని, మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నామని అన్నారు. పదేండ్లలో గత బీసీల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.50 వేల కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం అయినప్పటికీ నిఖార్సయిన ఎర్రజెండా స్ఫూర్తితో రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరైన సీపీఐకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల మాజీ చైర్మెన్లు వి.ప్రకాశ్, అంజనేయగౌడ్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, బీఆర్ఎస్ నాయకుడు గట్టు రామచందర్‌రావు, సీపీఐ(ఎంఎల్) నాయకుడు సుభాష్, రచయిత సంఘిశెట్టి శ్రీనివాస్, పద్మశాలి సంఘం నాయకుడు శివశంకర్, ప్రొఫెసర్ తాటికొండ రాజయ్య, ఓయూ జేఏసీ నేత రాజారామ్ యాదవ్, సంచార జాతుల సంఘం ప్రొ. కోలా శ్రీనివాస్, సీపీఐ నేత బాలమల్లేశ్, సాహిత్య అకాడమీ మాజీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్, వడ్డెర సంఘం నాయకులు మురళీ, బీఎస్పీ నాయకులు అనితా రెడ్డి పాల్గొన్నారు.

ప్రతిష్ట పెరిగేలా పని చేయాలి

-డీ.ఎస్ చౌహాన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పౌరసరఫరాల శాఖ పేరు ప్రతిష్టలు పెరిగేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆ శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహన్ అన్నారు. తద్వారా రాష్ట్రంలో అన్ని శాఖల కంటే తమశాఖ ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.శుక్రవారం హైదరాబాద్ లోని ఎర్రమంజిల్‌లోని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చౌహన్ జాతీయ జెండాను ఎగురవేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు.

'నరకం' గా గాజా :డబ్ల్యూహెచ్ఓ చీఫ్

జెనీవా : గాజా పరిస్థితులు నరకంగా మారాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ పేర్కొన్నారు. కాల్పుల విరమణే ఇజ్రాయెల్- పాలస్తీనా వివాదానికి శాశ్వత పరిష్కారమని స్పష్టం చేశారు. గాజా ఇప్పుడు నరకంగా మారిందని, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని గాజా ఆరోగ్య అత్యవసర పరిస్థితులపై జరిపిన చర్చలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇథియోపియాకు చెందిన టెడ్రోస్ చిన్నతనంలో స్వయంగా యుద్ధ పరిణామాలను ఎదుర్కొన్నారు. 1998-2000 మధ్య ఎరిత్రియాతో సరిహద్దు యుద్ధ సమయంలో ఆయన పిల్లలూ బంకర్లలో తలదాచుకున్న సందర్భాలు ఉన్నాయి.

ప్రస్తుతం గాజాలో నెలకొన్న పరిస్థితులను వివరిస్తూ ఆయన చిన్నప్పటి పరిస్థితులను గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఘర్షణలు, ద్వేషం, ఆవేదన, విధ్వంసం తప్ప.. యుద్ధం ఎలాంటి పరిష్కారం ఇవ్వదని తన సొంత అనుభవంతో చెబుతున్నానని అన్నారు. అందుకే శాంతియుతంగా, రాజకీయంగా ఈ వివాదాన్ని పరిష్కరించుకుందామని అన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే గాజాలో ఆకలి, వ్యాధులతో మరింత మంది చనిపోతారని టెడ్రోస్ అన్నారు. టెడ్రోస్ వ్యాఖ్యలు నాయకత్వ వైఫల్యానికి నిదర్శనమని ఐరాసలోని ఇజ్రాయెల్ రాయబారి మీరవ్ ఐలాన్ షహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడి చేసినప్పటి నుంచి డబ్ల్యూహెచ్ఓ వైఖరి భిన్నంగా ఉందని విమర్శించారు.

న్యాయ వివాదాలను త్వరగా పరిష్కరించాలి

- డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల్లో న్యాయ వివాదాలను త్వరగా పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ, గురుకుల బోర్డు నిర్వహించిన పలు ఉద్యోగాల పరీక్షల ఫలితాలు న్యాయవివాదాల్లో చిక్కుకుని పెండింగ్‌లో ఉన్నాయని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు నోటిఫికేషన్లు కోర్టు కేసుల్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖ, గురుకుల బోర్డు, టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్లపై మహిళలకు సంబంధించి వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ల అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. దీంతో లక్షల మంది అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. కోర్టు కేసులను పరిష్కరించి వివిధ పరీక్షల ఫలితాలను వెల్లడించాలని కోరారు.

ఎస్‌సీఈఆర్టీలో 28 మంది తొలగింపు

- విద్యాశాఖ ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్టీ)లో డిప్యూటేషన్, ఓడీ, విదేశీ సర్వీసులో ఉన్న 28 మందిని ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఎస్‌సీఈఆర్టీలో ఫారిన్ సర్వీసులో ఉన్న వారు, రెండేండ్లకు పైగా డిప్యూటేషన్, ఓడీలను రద్దు చేస్తున్నట్టు విద్యాశాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా డిప్యూటేషన్ లేదా ఓడీలో ఉన్న 28 మంది తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. వారు సొంత స్థానానికి వెళ్లాలని కోరారు.

ఇందులో 26 మందికి సంబంధించిన వివరాలను ప్రకటించారు. మరో ఇద్దరిని తొలగిస్తున్నట్టు వారికే సమాచారమిచ్చినట్టు తెలిసింది. రెండేండ్లలోపు డిప్యూటేషన్‌పై వచ్చిన ఆరుగురు కొనసాగుతున్నారు. ఎస్‌సీఈఆర్టీలో డిప్యూటేషన్ లేదా ఓడీ, విదేశీ సర్వీసులో ఉన్న వారు సుమారు 55 మంది వరకు ఉన్నట్టు సమాచారం. అక్కడ రెండేండ్లకు పైగా కొనసాగుతున్న మిగతా వారిని తొలగించే అవకాశమున్నది.

మోడీ సర్కార్‌కు ఇదో హెచ్చరిక...

- దేశవ్యాప్తంగా ఎస్‌కెఎం కిసాన్ ట్రాక్టర్ పరేడ్ విజయవంతం
- 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 484 జిల్లాల్లో కవాతు
- కార్పొరేట్ దోపిడీ అంతం, లౌకిక ప్రజాస్వామ్య రక్షణకు ప్రతిజ్ఞ
- ఎన్నికల వాగ్దానాన్ని ఉల్లంఘించి రైతులకు సర్కారు ద్రోహం
- దేశంలో ఎన్నడూ లేనంత రైతు వ్యతిరేక ప్రధాని మోడీ



నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

కార్పొరేట్ దోపిడీని అంతం చేయడానికి, వ్యవసాయాన్ని, దేశాన్ని రక్షించడానికి సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపునిచ్చిన కిసాన్ ట్రాక్టర్, వాహన కవాతు దేశమంతటా రైతుల, కార్మికుల భాగస్వామ్యంతో విజయవంతంగా జరిగింది. ప్రతికూల పరిస్థితుల్లో ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో పదివేల ట్రాక్టర్లు, ఇతర వాహనాలతో లక్షలాది మంది రైతులు కవాతులో పాల్గొన్నారు. 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 484 జిల్లాల్లో కవాతు జరిగింది. పంజాబ్, హర్యానా, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో ట్రాక్టర్, వాహన కవాతు విజయవంతమైంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశభక్తితో ముందుకొచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రైతులు, కార్మికులకు ఎస్‌కేఎం అభినందనలు తెలిపింది.



పరేడ్‌లో పాల్గొన్నవారు మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని, రిపబ్లిక్ ఆఫ్ ఇండియా లౌకిక, ప్రజాస్వామ్య స్వభావాన్ని బలోపేతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలుచేస్తే ప్రజల విస్తృత, బలమైన ప్రతిఘటనను ఎదుర్కొంటుందని బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఒక హెచ్చరిక అని ఎస్‌కేఎం విమర్శించింది.

2021 డిసెంబర్ 9 నాటి రాతపూర్వక హామీని, అన్ని పంటలకు గ్యారెంటీ సేకరణతో పాటుగా సి2ప్లస్ 50 శాతంతో కూడిన ఎంఎస్‌పీ సహా రైతుల ఇతర ముఖ్యమైన డిమాండ్‌లను అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడానికి రైతుల పోరాటంలో ఇది భాగమని ఎస్‌కేఎం పేర్కొంది. రైతు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ, విద్యుత్ రంగ ప్రైవేటీకరణను నిలిపివేయడం, ప్రీ-పెయిడ్ మీటర్ల ఏర్పాటు నిలిపివేయటం, ఇన్‌పుట్‌ల ఖర్చు తగ్గించడం, ప్రభుత్వ నియంత్రిత సాధారణ, సార్వత్రిక పంటల బీమాను నిర్ధారించడం, లఖింపూర్ ఖేరీ రైతుల హత్యాకాండకు ప్రధాన కుట్రదారుడు కేంద్ర హెూం వ్యవహారాల సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా తొలగింపు, ప్రాసిక్యూషన్ చేయాలని డిమాండ్ చేసింది. ఎస్‌కేఎం ఇప్పటికే ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఆ రోజున కార్మిక సంఘాలు కూడా పారిశ్రామిక, సెక్టోరల్ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ పోరాటాన్ని రాబోయే రోజుల్లో మొత్తం రాష్ట్రాలు, జిల్లాల వరకు గ్రామాల వరకు విస్తరించి, అన్ని డిమాండ్లను మోడీ ప్రభుత్వం నెరవేర్చే వరకు మరింత ఉధృథం చేస్తామని పేర్కొంది.

త తొమ్మిదేళ్లలో 14.64 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేసినా ఒక్క రూపాయి కూడా రైతుల రుణమాఫీ చేయలేదని తెలిపింది.

ఇన్‌పుట్‌లకు సబ్సిడీల ఉపసంహరణ, ధరల పెరుగుదల వ్యవసాయంలో ఉత్పత్తి వ్యయం, రైతు కుటుంబాల రోజువారీ ఖర్చులను పెంచిందని పేర్కొంది. ఎంఎస్‌పి, రుణమాఫీ, ఏడాదికి 2 కోట్ల ఉపాధి హామీ ఎన్నికల వాగ్దానాన్ని ఉల్లంఘించి రైతులకు ద్రోహం చేసిన నరేంద్ర మోడీ, దేశంలో ఎన్నడూ లేనంత రైతు వ్యతిరేక ప్రధానమంత్రి అని ఎస్‌కెఎం పునరుద్ఘాటించింది.

మోడీని గద్దెదించాలి..దేశాన్ని కాపాడాలి

ఢిల్లీ ట్రాక్టర్ పరేడ్‌లో ఏఐకేఎస్ నేత హన్నన్ మొల్లా, ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక రైతాంగాన్ని మరింత దెబ్బతీసిందని ఏఐకేఎస్ నేత హన్నన్ మొల్లా, ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ విమర్శించారు. దేశ జీడీపీలో అగ్రభాగాన నిలుస్తున్న వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే చట్టాలకు వ్యతిరేకంగా 2020లో కిసాన్ ఉద్యమాన్ని రైతులు ప్రారంభించారని తెలిపారు. 2021లో భారత రాజ్యాంగం అమలైన రోజున వేలాది ట్రాక్టర్లలతో మార్చ్ టూ పార్లమెంట్ నిర్వహించారని ఈ సందర్భంగా నాడు మోడీ ప్రభుత్వం రైతులపై దమనకాండకు పాల్పడిందని, ఈ సందర్భంగా రైతాంగాన్ని కాపాడాలని ప్రతి ఏడాది జనవరి 26న రైతుల కార్మికుల, కర్షకుల పరేడ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ దేశ వ్యాప్తంగా జరుగుతున్న ట్రాక్టర్లు, వాహనాల పరేడ్ లో ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన ర్యాలీలో ఏఐకేఎస్ అఖిల భారత ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ఫల్వాల్ సరిహద్దుల్లో పాల్గొన్నారు. 21 కిలో మీటర్ల మేర ఈ పరేడ్ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లడుతూ దేశంలో రానున్న ఎన్నికల్లో ఆరెస్సెస్ ఎజెండాతో నడుస్తున్న బీజేపీని, మోడీ ఫాసిస్టు చర్యలను ఓడించాలని అన్నారు.

మోడీ విధానాలు దేశంలో వ్యవసాయం వినాశనకర విధానాలుగా ఉన్నాయని, వ్యవసాయ రంగం పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కొవిడ్ సమయంలో కూడా 30 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాలు పండించారనీ, అలాంటి రైతాంగంపై మోడీ నిరంకుశత్వం వ్యవరిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో దేశంలో మోడీని ఓడించాలని నేతలు పిలుపునిచ్చారు.

బీజేపీ విధానాలను తిప్పికొట్టండి

- సహకార రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు కుట్ర
- రైతులకిచ్చిన హామీని తుంగలో తొక్కి విద్యుత్ సవరణ బిల్లు
- కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త బంద్ :ఎస్‌కేఎం కార్మిక సంఘాల నిరసన ర్యాలీలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ, కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. వాటిని తిప్పి కొట్టాలని కార్మిక, కర్షకులకు పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ నుంచి ఇందిరాపార్క్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.సాగర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి పశ్యపద్మ మాట్లాడుతూ మోడీ సర్కార్ కార్పొరేట్లకు దేశసంపదను అప్పనంగా అప్పగించేందుకు వ్యవసాయ, కార్మిక రంగాలను నిర్వీర్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. 13 నెలల పాటు ఢిల్లీలో వీరోచితంగా పోరాటం చేసి, 750 మంది రైతుల ఆత్మబలిదానంతో సాధించుకున్న 3 వ్యవసాయ చట్టాలను పార్లమెంట్ సాక్షిగా రద్దు చేసారని వాపోయారు. వాటిని దొడ్డిదారిన అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. మల్టీస్టేట్ కోఆపరేటివ్ సొసైటీ పేరుతో వ్యవసాయ, సహకార రంగాన్ని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసిందని విమర్శించారు. రైతులు, రైతు సంఘాలతో చర్చించకుండా విద్యుత్ సవరణ బిల్లును ప్రవేశ పెట్టబోమనే హామీని తుంగలో తొక్కిన పార్లమెంట్‌లో బిల్లును అమోదించిందని గుర్తు చేశారు. పెట్రోల్, డిజీల్ ధరల పెంపుతో నిత్యావసరాల ధరలు 35 నుంచి 50 శాతానికి పెరిగాయని విమర్శించారు. కనీస వేతనాలు అమలు చేయక పోవడం, పనికి ఆహర పథకానికి నిధులు తగ్గించడం తదితర విధానాలు పేదల పట్ల బీజేపీ వైఖరిని స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు మతత్వాన్ని ప్రజల నరనరాల్లో ఎక్కించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ఫాసిస్టు విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశాన్ని తిరోగమనంలోకి తీసుకెలుతున్న బీజేపీ ప్రభత్వాన్ని గద్దెదింపేందుకు అందరూ కలిసిరావాలని కోరారు. 2024లో బీజేపీ మరోసారి అధికారం చేపడితే రాజ్యాంగానికి పెను ప్రమాదమని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్‌కేఎమ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న చేపట్టిన కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ప్రతి పక్షాలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బాలమల్లేశ్, ఎస్‌కేఎమ్ నాయకులు రాయల చంద్రశేఖర్, ఎం.వెంకన్న, జక్కుల వెంకటయ్య, బిక్షపతి, కన్నెగంటి రవి, విస్సా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం నిర్మాణ అక్రమాలపై విచారణకు సిద్ధం

హైకోర్టులో సీబీఐ కౌంటర్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలోని అక్రమాలపై దర్యాప్తుకు సిద్ధంగా ఉన్నామని సీబీఐ స్పష్టం చేసింది. హైకోర్టుగానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ ఆదేశిస్తే విచారణ చేస్తామని ప్రకటించింది. కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తుపై సీబీఐ హైకోర్టులో కౌంటర్ దాఖలు వేసింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణకు అవసరమైన వనరులు, సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలని అభిప్రాయపడింది. ఒక అదనపు ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, ఆరుగురు ఇన్స్‌పెక్టర్లు, నలుగురు ఎస్ఐలతో పాటు ఇతర సిబ్బంది కావాలని కోరింది. సీబీఐ కౌంటర్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఫిబ్రవరి రెండున మరోసారి విచారిస్తామంటూ తదుపరి విచారణను వాయిదా వేసింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు తమకు ఎలాంటి సమాచారం లేదనీ, ఉత్తర ప్రత్యుత్తరాలు జరగలేదని హైకోర్టుకు తెలియజేసింది. కాళేశ్వరంలో అవినీతిపై దర్యాప్తు చేయాలని ఫిర్యాదు చేసినా సీబీఐ నుంచి స్పందన లేదని పేర్కొంటూ న్యాయవాది రామ్మోహన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు.

దీనిపై సీబీఐ హైదరాబాద్ విభాగం హెడ్, ఐపీఎస్ అధికారి డీ కళ్యాణ్ చక్రవర్తి తన కౌంటర్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులు రుణాలుగా ఇచ్చిన బ్యాంకుల కన్సార్షియం నుంచి సైతం ఎలాంటి ఫిర్యాదు అందలేదని హైకోర్టుకు తెలిపారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై నేరుగా జోక్యం చేసుకుని దర్యాప్తు చేసే అంశంపై సీబీఐకి పరిమితులు ఉన్నాయనీ, దాన్ని దష్టిలో పెట్టుకుని ఫిర్యాదులపై స్పందించలేదని కౌంటర్‌లో పేర్కొన్నారు. పిటిషనర్ అందజేసిన ఫిర్యాదుపై పరిశీలన జరుపుతున్నామనీ, ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ పాత్ర ఏంటనే విషయమై తేలాల్సి ఉందన్నారు.

కేవలం రాష్ట్ర ఉద్యోగులే ఉంటే నేరుగా జోక్యం చేసుకోవడానికి తమకు అవకాశం ఉండదని తెలిపారు. ఈమేరకు ఇటీవల సీబీఐ హైకోర్టులో కౌంటర్ పిటిషన్ వేసింది.

ఘనంగా గణతంత్రం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధాని ఢిల్లీ కర్తవ్యపథ్‌పై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. దేశ ప్రజలు గర్వించేలా భారత 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సాగాయి. పరేడ్ ఆద్యాంతం భారత నారీశక్తిని ప్రపంచ నలుమూలలకు చాటింది. కత్తితో కవాతు చేయడం మొదలు... సాంప్రదాయ బ్యాండ్లు వాయిస్తూ, రక్షణ వ్యవస్థలను లీడ్ చేస్తూ, రాష్ట్ర/కేంద్ర శకటాలను వివరిస్తూ, మోటర్ బైక్స్‌పై ఒళ్లు గగురుపొడిచేల విన్యాసాలు ఈ వేడుకలకే హైలెట్ గా నిలిచాయి. కాగా 40 ఏండ్ల తరువాత... గుర్రపు బగ్గీలో కర్తవ్య పథ్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము... అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సారి వేడుకలకు ముఖ్య అతిథిగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమాన్యూవల్ మాక్రాన్ హాజరుకాగా... ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. తొలిసారి 112 మంది మహిళా కళాకారులు భారతీయ సంగీత వాయిద్యాలను వాయిస్తూ.. పరేడ్‌ను ప్రారంభించారు. అనంతరం ప్రారంభమైన కవాతు దేశ నారీ శక్తిని చాటింది. తొలిసారి ఢిల్లీ పోలీస్, ట్రై సర్వీస్‌కు చెందిన డాక్టర్లు, నర్సులు, సెంట్రల్ ఆర్మడ్ ప్రొటెక్షన్ ఫోర్స్‌కు చెందిన మహిళా కంటింజెంట్లు తమ పాటవాలను ప్రదర్శించారు. అలాగే త్రివిధ దళాలు, పారా మిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీస్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ కంటింజెంట్లకు మహిళలు నేతృత్వం వహించగా, వాళ్ల వాయించిన బ్యాండ్ అందర్నీ ఆకట్టుకుంది.

శక్తి సామర్థ్యాలు చాటేలా...

దేశ సత్తాను, సైనిక పాటవాలను చాటేలా త్రివిధ దళాలు భారత అమ్ముల పొదిలోని అత్యాధునిక ఆయుధాలు, యుద్ధ ట్యాంకులు, అణ్వాయుధాలను ప్రదర్శించాయి. నాగ్ మిస్సైల్ వ్యవస్థ, మొబైల్ మైక్రో వేవ్, బీఎంపీ 2/2, ఆల్ టెర్రియన్ వెహికల్స్, పణిక, సర్వత్ర మొబైల్ బ్రిడింగ్ సిస్టం సగర్వంగా ముందుకు సాగాయి. అలాగే సిగ్నల్ వ్యవస్థ, డ్రోన్ జామర్ సిస్టం, అడ్వాన్స్ రేడియో ఫ్రిక్వెన్సీ మానిటరింగ్ సిస్టం, సర్ఫేస్ ఎయిర్ మిజెస్ సిస్టం, మల్టీఫంక్షన్ రాడార్, మూడు అత్యాధునిక రుద్ర, ఒక ప్రచండ హెలికాప్టర్స్‌ను ఈ వేడుకల్లో ప్రదర్శించారు.

'మథర్ ఆఫ్ డెమోక్రసీ' థీంతో శకటాల ప్రదర్శన

'మథర్ ఆఫ్ డెమోక్రసీ' థీంలో భాగంగా మొత్తం 25 శకటాల కర్తవ్యపథ్‌పై సందడి చేశాయి. ఇందులో 16 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, 9 కేంద్ర మంత్రిత్వ శాఖ శకటాలు ఉన్నాయి. ఇందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, లడఖ్, అరుణాచల్ ప్రదేశ్, హర్యానా, మణిపూర్, మధ్యప్రదేశ్, ఒడిసా, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, మేఘాలయ, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌లు ఉన్నాయి. చివరిలో 54 యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు నింగిలో విన్యాసాలు చేశాయి.

ఇందులో మూడు ఫ్రెంచ్ ఎయిర్ ఫోర్స్, 46 ఇండియాన్ ఎయిర్ ఫోర్స్, ఒక నేవి విమానం, 4 హెలికాప్టర్లు ఉన్నాయి. ప్రచండ్, తంగైల్, అర్జున్, నేత్ర, వరుణ, భీమ్, అంరీట్, త్రిశూల్, అమత్, వజ్ రాంగ్, విజయ్, ఆకారంలో ఫైటర్ జెట్లు చేసిన విన్యాసాలు స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచాయి. ఇక చివర్లో రాఫేల్ యుద్ధ విమానం నేలకు నిటారుగా నింగిలోకి దూసుకుపోతు చేసిన విన్యాసం పరేడ్‌కే హైలెట్‌గా నిలిచింది.

ఈసారి ఇవే ప్రత్యేకతలు...

రాష్ట్రపతి బాడీ గార్డ్స్(అంగరక్షక్ అశ్వదళం రెజిమెంట్) 250 ఏండ్లు పూర్తి చేసుకోనున్న సందర్భంగా ...40 ఏండ్ల తర్వాత గుర్రపు బగ్గీలో పరేడ్‌కు హాజరైన ప్రెసిడెంట్ ముర్ము, ఆమె వెంటే వేదిక కర్తవ్య పథ్ చేరుకున్న ఫ్రెంచ్ ప్రెసిడెంట్ మాక్రాన్.

నారీశక్తి, క్షిత్ భారత్, భారత్ - లోక్‌తంత్రకి మాతృక వంటి ప్రధాన ఇతివత్తాలతో జరిగిన వేడుకలు.

'ఆవాహన్' మ్యూజికల్ ఇనిస్ట్రూమెంట్ తో 112 మంది ఉమెన్ ఆర్టిస్ట్‌ల ప్రదర్శన.

పరేడ్‌లో పాల్గొన్న తెలంగాణకు చెందిన ప్రధాని బాల పురస్కార్ గ్రహిత పెంద్యాల లక్ష్మీ ప్రియా.

తొలిసారి 144 మందితో పరేడ్‌లో పాల్గొన్న ఆర్మ్డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ కంటింజెంట్(త్రివిధ దళాలకు చెందిన డాక్టర్లు, నర్సులు)

కవాతులో తొలిసారి సత్తా చాటిన మహిళలతో కూడిన ఢిల్లీ పోలీస్ కంటింజెంట్, బ్యాండ్ టీం. 'శాంతి, సేవా, న్యాయం' నినాదంతో సాగిన పరేడ్

తొలిసారి 148 మందితో కూడిన ఎన్‌సీసీ గర్ల్స్, 148 మందితో కూడిన ట్రై-సర్వీస్(గర్ల్స్ కంటింజెంట్, 200 ఫిమెల్ వాలీంటర్స్ తో ఎన్ఎస్ఎస్ మార్చింగ్ కంటింజెంట్‌లు

ఈసారి మథర్ ఆఫ్ డెమోక్రసీ పేరుతో శకటాల ప్రదర్శన. 'డెమోక్రసీ ఎట్ ది గ్రాస్ రూట్స్' నినాదంతో తెలంగాణ శకటం ప్రదర్శన.

సందడిగా గవర్నర్ 'ఎట్‌హోం'

- సీఎం, డిప్యూటీసీఎం, పలువురు మంత్రుల హాజరు
- ఈసారీ దూరంగానే ప్రతిపక్ష బీఆర్ఎస్
- కనిపించని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ ముఖ్యనేతలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గణతంత్ర దినోత్సవ వేడుకుల సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ఎట్ హోమ్ కార్యక్రమంలో భాగంగా అతిథులకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తేనీటి విందు ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దంపతులు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆయా శాఖల ఉన్నతాధికారులు, తదితరులు హాజరయ్యారు. ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు చెందిన ముఖ్యనేతలెవ్వరూ ఈ సారి కూడా ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఎమ్మెల్సీలు బండ ప్రకాశ్, గోరటి వెంకన్న మాత్రం హాజరయ్యారు. బీజేపీ నుంచి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డితో పాటు ఆ పార్టీ ఎంపీలెవ్వరూ హాజరు కాలేదు. బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి మాత్రం కనిపించారు. ఎట్‌హోం కార్యక్రమానికి హాజరైన వారిదగ్గరకెళ్లి మరీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పలుకరించారు. తమిళిసై తండ్రి, తమిళనాడు పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీ కుమారి అనంతన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కతో పాటు మిగతా మంత్రులు కూడా ఆయన దగ్గరకెళ్లి పలుకరించారు.



హైదరాబాద్‌లో..
బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	63,050	▲	100
22 క్యారెట్లు	57,800	▲	100
కిలో వెండి	78,000	▲	500



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	107
రిటైల్ (లైవ్)	రూ.	129
స్కిన్‌తో	రూ.	187
స్కిన్‌లెస్	రూ.	213

బిజినెస్

బోయింగ్‌కు అమెరికా భారీ షాక్

- 737 మ్యాక్స్ విమానాలపై నిషేధం
- భారత సంస్థలపైనా ప్రభావం..!



వాషింగ్టన్ : దిగ్గజ విమానాల తయారీ కంపెనీ బోయింగ్‌కు అమెరికా ఊహించని షాక్ ఇచ్చింది. ఆ కంపెనీ తయారు చేసే బోయింగ్ 737 మ్యాక్స్ విమానాల తయారీ విస్తరణపై నిషేధం విధిస్తూ అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (యుఎస్ ఎఫ్ఎఎ) నిర్ణయం తీసుకుంది. ఈ విమానాలు పలు ప్రమాదాలకు గురి కావడంతో వేటు వేసింది. జనవరి ప్రారంభంలో అలష్కా ఎయిర్ లైన్స్‌కు చెందిన 737 మ్యాక్స్ విమానం టైర్ ఆకాశంలోనే పేలిపోయింది. ఈ విమానాన్ని పూర్తి స్థాయి తనిఖీలు చేసిన తర్వాతే సర్వీస్‌లను తిరిగి ప్రారంభించినప్పటికీ తాజాగా తయారీ, విస్తరణపై నిషేధం విధించడం బోయింగ్ సహా విమానయాన కంపెనీల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇప్పటికే అనేక 737 మ్యాక్స్ విమానాలను పలు కంపెనీలు కొనుగోలు చేసి ఉండటం.. ఆర్డర్లు కూడా ఇచ్చి ఉండటంతో ఇరు వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇప్పటికే అలస్కా ఎయిర్‌లైన్స్, యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌లు 737 మ్యాక్స్ సేవలను రద్దు చేసుకున్నాయి. ఐదేళ్ల క్రితం నెలల వ్యవధిలోనే ఇండోనేషియా, ఇథియోపియాల్లో రెండు బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలు కూలి 346 మంది ప్రయాణికులు మరణించారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఏడాదిన్నర పాటు ఈ రకం విమానాలను పక్కనపెట్టారు.

కాగా.. పరిశ్రమలో మ్యాక్స్ 737 విమానాలకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి పెంచేందుకు అనుమతించాలని ఎఫ్ఎఎను బోయింగ్ కోరినప్పటికీ తిరస్కరించింది. 737 మ్యాక్స్ విమానాల్లో క్వాలిటీ కంట్రోల్ సమస్యలు పరిష్కారం అయ్యాయని తాము సంతృప్తి చెందే వరకు ఎలాంటి విజ్ఞప్తులను అంగీకరించమని ఎఫ్ఎఎ అడ్మినిస్ట్రేటర్ మైక్ వైటేకర్ తెలిపారు. నాణ్యతమపై బోయింగ్ యాజమాన్యం ఇచ్చే హామీలు ఆమోదయోగ్యంగా లేవన్నారు.

ప్రస్తుతం నెలవారీగా ఇచ్చిన లక్ష్యం వరకు మాత్రం బోయింగ్ 737 మ్యాక్స్ విమానాల తయారీకి మాత్రమే అనుమతిస్తామన్నారు. తయారీ పెంపుపై విధించిన ఆంక్షలు ఎంత కాలం అమల్లో ఉంటాయనేది ఇప్పుడే చెప్పలేమన్నారు. భారత్ నుంచి మ్యాక్స్ 737 విమానాల కోసం ఎయిరిండియా 181 విమానాలను, ఆకాశ్ఎయిర్ 204, స్పైస్‌జెట్ 142 చొప్పున ఆర్డర్ల కోసం ఒప్పందాలు చేసుకున్నాయి. ప్రస్తుత పరిణామంతో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

29న బవేజా స్టూడియోస్ ఐపీవో

హైదరాబాద్: పబ్లిక్ ఇష్యూకు రావడం ద్వారా రూ.97.20 కోట్లు సేకరించే యోచనలో ఉన్నట్లు చలన చిత్రాల ప్రొడక్షన్ సంస్థ బవేజా స్టూడియోస్ తెలిపింది. ఇందుకోసం ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు వస్తున్నట్లు వెల్లడించింది. జనవరి 29న ఇష్యూ ప్రారంభమై ఫిబ్రవరి 1న ముగియనుంది. ఈ ఇష్యూలో రూ.10 ముఖ విలువ కలిగిన 54 లక్షల ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు ప్రకటించింది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.170-180గా నిర్ణయించింది. అప్లికేషన్ కొరకు కనీస లాట్ 800 షేర్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కనీస అప్లికేషన్ మొత్తం రూ.1.44 లక్షలుగా ఉంది. సమీకరించిన నిధులు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించనున్నట్లు వెల్లడించింది.

స్కై 2.0లో వికాస్ లైఫ్‌కేర్‌కు వాటాలు

హైదరాబాద్ : దుబాయ్‌లోని స్కై2.0 క్లబ్‌లో వాటాలను కొనుగోలు చేసినట్లు వికాస్ లైఫ్ కేర్ లిమిటెడ్ తెలిపింది. ఇందుకోసం 79 మిలియన్ల పెట్టుబడులు పెడుతోన్నట్లు పేర్కొంది. ఇందుకోసం బ్లూ స్కై ఈవెంట్ హాల్ ఎఫ్‌జడ్-ఎల్ఎల్‌సిఒ ఒప్పందం చేసుకున్నట్లు వికాస్ లైఫ్‌కేర్ లిమిటెడ్ తెలిపింది. దీంతో స్కై2.0లో 60 శాతం వాటాలు దక్కించుకోనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రక్రియ పూర్తి కానుందని తెలిపింది.

వేడుకగా హైబిజ్ టీవీ రియాల్టీ అవార్డ్స్ ప్రధానోత్సవం




హైదరాబాద్ : హైబిజ్ టివి రియాల్టీ అవార్డ్స్ -2024 ప్రధానోత్సవం వేడుకగా జరిగింది. హైటెక్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ వకుళభరణం కృష్ణ మోహన్ రావు హాజరై విజేతలకు అవార్డులను ప్రధానం చేసారు. రియాల్టీ రంగం ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందటానికి సహకారం అందిస్తున్న సంస్థలు, వ్యక్తులకు, 25 వివిధ విభాగాలలో అవార్డులను అందజేశారు.

రియాల్టీ అవార్డ్స్-2024 మొదటి ఎడిషన్ అవార్డుల కార్యక్రమంలో క్రెడాయ్ జాతీయ ప్రధాన కార్యదర్శి జి రామ్ రెడ్డి, మహా సిమెంట్ సీనియర్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ విజయ్ వర్ధన్ రావు, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ రీజినల్ మేనేజర్ జై ప్రకాష్ బాబు, సుధాకర్ గ్రూప్ ఎండి జైదేవ్ మీలా, హైబిజ్ టివి ఎండి ఎం రాజ్ గోపాల్, సిఇఒ జె సంధ్య రాణి తదితరులు పాల్గొని వివిధ విభాగాలలో విజేతలకు అవార్డులను అందజేశారు.

కేరళ గవర్నర్ తీరుతో విభేదించిన సీపీఐ(ఎం)

రాజ్యాంగ స్థాయికి తగినట్లుగా వ్యవహరించలేదంటూ విమర్శ



తిరువనంతపురం : వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ విధానాలను తెలియచేస్తూ సాగాల్సిన ప్రసంగాన్ని బాధ్యతారాహిత్యమైన, అసమర్థమైన రీతిలో చేయడం ద్వారా కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ తన స్థాయికి తగినట్లు కాకుండా దిగజారి వ్యవహరించారని సిపిఎం విమర్శించింది.

ఇక్కడ ఎకెజి సెంటర్‌లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గం సమావేశానికి అధ్యక్షత వహించిన తర్వాత సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ విలేకర్లతో మాట్లాడుతూ, జనవరి 25న అసెంబ్లీలో గవర్నర్ ఖాన్ తన రాజ్యాంగ విధుల పట్ల నిర్లక్ష్యంగా, పట్టీపట్టని రీతిలో వ్యవహరించారని విమర్శించారు. "సహకార సమాఖ్యవాదం ప్రాముఖ్యతను నొక్కి చెబుతున్న పేరాగ్రాఫ్‌ను చదవడం ద్వారా ప్రభుత్వ విధాన ప్రసంగంలోని సారాన్ని ఖాన్ ఆచరణాత్మక రీతిలో వెల్లడించారు. అయితే, సభలో గవర్నర్ వ్యవహార శైలి చాలా అవమానకరంగా వుంది. ఆయన ఉన్నత స్థాయికి తగినట్లుగా లేదు." అని గోవిందన్ పేర్కొన్నారు.

గవర్నర్ వివాదాస్పద రీతిలో విధాన ప్రసంగాన్ని చేయడంపై విమర్శలు చేయడం ద్వారా ఖాన్‌ను నిర్బంధించాలని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం భావిస్తోందనడాన్ని గోవిందన్ తోసిపుచ్చారు.

"గవర్నర్ తన సంప్రదాయ ప్రసంగంలో కోత పెడతారని తొలుత మేం ఊహించాం. కానీ ఆయన రిపబ్లిక్ డే ప్రసంగాన్ని చేసి, శుక్రవారం రాజధానిలో జరిగిన పరేడ్‌కు కూడా హాజరయ్యారని తెలిపారు.

మైనారిటీలపై దాడులు

ఇటీవల రామ మందిరం ప్రారంభోత్సవం తర్వాత దేశంలో పలు చోట్ల మత ఘర్షణలు జరిగినట్లు వార్తలందుతున్నాయని గోవిందన్ చెప్పారు. యుపి, గుజరాత్, మహారాష్ట్ర, న్యూఢిల్లీ, కర్నాటక, తెలంగాల్లో ముస్లింలు, క్రైస్తవులపై దాడులు చేసేలా సంఘపరివార్ ఉద్దేశ్యపూర్వకంగా ప్రోత్సహిస్తోందని ఆయన విమర్శించారు. హిందూ ఓట్లను రాబట్టుకునే లక్ష్యంతో మతసామరస్యతను దెబ్బ తీసేలా, మైనారిటీలను చెడ్డగా చిత్రీకరించేలా చేస్తోందని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అధికారులు మైనారిటీల ఇళ్లను ధ్వంసం చేస్తూ, చర్చిలు, మసీదులను ధ్వంసం చేసేలా సంఘపరివార్ శక్తులు రెచ్చగొడుతున్నాయని వార్తలు వస్తున్నాయన్నారు.

రాష్ట్ర స్థాయిలో బిజెపి వ్యతిరేక ఓట్ల సంఘటితం

ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో కేంద్రంలో మూడోసారి ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడకుండా నివారించేందుకు 63శాతం బిజెపి వ్యతిరేక ఓట్లను సంఘటితం చేయాల్సిన అవసరం వుందని ఆయన చెప్పారు. ప్రతి రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా భావించి, బిజెపి వ్యతిరేక అభ్యర్థుల రాజకీయ సంబంధాలు లేదా వ్యక్తిగత వివరాలతో నిమిత్తం లేకుండా వారికి మద్దతివ్వాలని ఇండియా బ్లాక్ పక్షాలకు సీపీఐ(ఎం) విజ్ఞప్తి చేసింది.

వేగంగా మెట్రో ఫేజ్-2 విస్తరణ సర్వేలు

- ట్రాఫిక్ సర్వేలు, డీపీఆర్ తయారీ : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మెట్రో రైలు రెండో దశ(ఫేజ్-2) విస్తరణ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపినట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి శంషాబాద్ విమానాశ్రయాన్ని అనుసంధానం చేస్తూ.. 70 కిలోమీటర్ల మేర రెండో దశలో విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. దీనికి సంబంధించిన ట్రాఫిక్ సర్వేలు, డీపీఆర్‌ల తయారీ వేగంగా జరుగుతున్నట్టు చెప్పారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని మెట్రో రైలు భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ మెట్రో రైలు ప్రగతిని సంస్థ ఎండీ వివరించారు. ఫేజ్-2లో చేపట్టబోయే మెట్రో సేవలు రాజధానిలోని అన్ని వర్గాలకు అందుతాయని వెల్లడించారు. సంస్థ ఇంజినీర్లు, ఉద్యోగులు తమను తాము పునరంకితం చేసుకోవాలని, కొత్త శక్తితో పనిచేయాలని ఎన్వీఎస్ రెడ్డి కోరారు.

రాహుల్‌కు ఘన స్వాగతం

పశ్చిమ బెంగాల్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్ర

ఆయనను చూసేందుకు వేలాదిగా గుమిగూడిన ప్రజలు



కోల్‌కతా : కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర విజయవంతంగా కొనసాగుతున్నది.రాహుల్ గాంధీ యాత్రం అసోం నుంచి పశ్చిమ బెంగాల్‌లోకి ప్రవేశించింది. ఆయనకు కూచ్ బెహార్ ప్రజలు ఘన స్వాగతం పలికారు. వేలాది మంది స్థానికులు, ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారులు ఆయనను చూడటానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రాహుల్ రాకతో వారంతా రోడ్లపై గుమికూడారు. దీంతో రాహుల్ గాంధీ ప్రజల కోసం ఆగాల్సి వచ్చింది.

అయితే, అసోంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరించినట్టుగానే పశ్చిమ బెంగాల్‌లోని మమత సర్కారు ప్రవర్తిస్తున్నది. రాహుల్ యాత్రకు ఆటంకాలు కలిగించే చర్యలకు దిగింది. న్యాయ్ యాత్రకు అనుమతివ్వ కుండా మధ్యలోని ఆపటానికి పోలీసులు ప్రయత్నించారు.

రాహుల్ యాత్రపై అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ నాయకులు, కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో ట్రోల్స్ చేయటం కనిపించింది. రాహుల్ 'రాష్ట్రాన్ని వీడాలి' అని, కాంగ్రెస్ 'బెంగాల్‌ను విడిచిపెట్టాలి' అని పలు రకాల మీమ్స్, పోస్టులతో టీఎంసీ కార్యకర్తలు న్యాయ్ యాత్రకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ప్రచారాలు చేశారు. దీదీ (సీఎం మమత బెనర్జీ) రాష్ట్రంలో బీజేపీని ఒంటి చేతితో ఎదుర్కోగలరని ఆ పోస్టుల్లో టీఎంసీ కార్యకర్తలు పేర్కొనటం గమనార్హం. కాగా, టీఎంసీ తీరును కాంగ్రెస్ తప్పుబట్టింది.

బెంగాల్‌లో బీజేపీ, ఆరెస్సెస్ ప్రజల మధ్య ద్వేషం, హింస, శత్రుత్వాన్ని వ్యాప్తి చేస్తున్నాయని రాహుల్ ఆరోపించాడు. ఈ అనిశ్చిత పరిస్థితిని అధిగమించేందుకు తాము న్యాయ్ యాత్రను ప్రారంభించామని తెలిపారు. కాగా, రాహుల్ యాత్ర పశ్చిమ బెంగాల్‌లోకి ప్రవేశించినపుడు తన మొదటి ప్రసంగంలో.. "ఎలా ఉన్నారు? నేను మాట్లాడటానికి కాదు, మీరందరూ చెప్పేది వినడానికే వచ్చాను" అని తెలిపారు.కాగా, రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఎక్కడ ఆహ్వానం వచ్చినా చేరాలని సీపీఐ(ఎం) నిర్ణయించింది. న్యాయ్ యాత్రలో పార్టీ ప్రాంత నాయకత్వం ఉంటుందనీ, పార్టీ పనుల నిమిత్తం కూచ్‌బెహార్‌లో ఉన్న సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు సూర్యకాంత మిశ్రా తెలిపారు.

కోహెడ పండ్ల మార్కెట్ పనులకు రూ. 399 కోట్లు

మంత్రి తుమ్మల వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కోహెడ పండ్ల మార్కెట్ అభివృద్ధి పనులకు మొదటి దశలో రూ.399.69 కోట్లను ప్రతిపాదించినట్టు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలో మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు. పండ్ల మార్కెట్ అభివృద్ధి పనుల పురోగతిపై మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి వివరించారు. కోహెడ పండ్ల మార్కెట్‌ను భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా నిర్మిస్తామని మంత్రి ఈసందర్భంగా తెలిపారు. సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, సహకార శాఖ డైరెక్టర్ హరిత, అదనపు డైరెక్టర్ ఆర్ లక్ష్మణుడు, సూపరింటెండింగ్ ఇంజినీరు బి.రాధాకృష్ణమూర్తి, గడ్డి అన్నారం మార్కెట్ కార్యదర్శి సీహెచ్ నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

టెకీలపై ఆగని వేటు

- తాజాగా మైక్రోసాఫ్ట్‌లో 1900 మంది
- సేల్స్‌ఫోర్స్‌లో 700 మంది ఉద్యోగుల తొలగింపు



న్యూఢిల్లీ : గతేడాదిలోని లక్షలాది టెకీల ఉద్వాసనలు మర్చిపోకముందే.. కొత్త ఏడాదిలోనూ టెక్నాలజీ కంపెనీలు ఉద్యోగుల తొలగింపునకు వరుస కడుతున్నాయి. ఇప్పటికే గూగుల్, మెటా, అమెజాన్ సహా పలు టెక్ కంపెనీలు సిబ్బందిని ఇంటికి పంపించడానికి ప్రకటనలు చేయగా.. తాజాగా మైక్రోసాఫ్ట్ వేలాది మందిపై వేటు వేయడానికి సిద్ధం అయ్యింది. అదే విధంగా సేల్స్‌ఫోర్స్ కూడా వందలాది మందిని రోడ్డున పడేసే పనిలో పడింది. ఆర్థిక మందగమనం, వ్యయ నియంత్రణ చర్యలు, పునర్ వ్యవస్థీకరణ ప్రణాళిక పేరుతో టెక్ కంపెనీలు సిబ్బందిని తొలగిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మైక్రోసాఫ్ట్ గేమింగ్ డివిజన్‌లో 1900 మంది ఉద్యోగులపై వేటు వేయనున్నట్లు ప్రకటించింది. యాక్టివిజన్ బ్లిజర్డ్, ఎక్స్‌బాక్స్ సహా గేమింగ్ డివిజన్‌లో తొలగింపులు ఉంటాయని వెల్లడించింది. నూతన ప్రాజెక్టులపై దృష్టి సారించడం, కార్యకలాపాల క్రమబద్ధీకరణతో ఈ సంక్లిష్ట బాధాకర నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. ఈ ప్రక్రియను గేమింగ్ నాయకత్వ బృందంతో పాటు తాను సాఫీగా సాగేలా కృషి చేస్తామని మైక్రోసాఫ్ట్ గేమింగ్ సిఇఒ ఫిల్ స్పెన్సర్ ఉద్యోగులకు పంపిన మెయిల్‌లో స్పష్టం చేశారు.

సేల్స్‌ఫోర్స్‌లో 700 మందిపై వేటు..

క్లౌడ్ ఆధారిత సాఫ్ట్‌వేర్ కంపెనీ సేల్స్‌ఫోర్స్ 700 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. ఆ సంస్థ గత ఏడాదిలోనూ పది శాతం సిబ్బందిపై వేటు వేయడంతో దాదాపు 8000 మంది రోడ్డున పడ్డారు. టెక్ పరిశ్రమ పలు సవాళ్లను ఎదుర్కొంటున్న క్రమంలో ఇతర టెక్ కంపెనీల తరహాలోనే దీర్ఘకాలం నిలదొక్కుకునే వ్యూహంతో సేల్స్‌ఫోర్స్ సైతం సిబ్బంది సంఖ్యకు కోత పెట్టింది. మరోవైపు జర్మనీకి చెందిన సాఫ్ట్‌వేర్ దిగ్గజం శాప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎఐపై దృష్టి పెంచడంతో 8000 ఉద్యోగుల భవితవ్యంపై ఆందోళన నెలకొంది. శాప్‌లో ప్రపంచవ్యాప్తంగా 1,08,000 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా.. ఎఐపై దృష్టి పెట్టడంతో దాదాపు 7 శాతం మంది ఉద్యోగులపై ప్రభావం పడనుందని సమాచారం. అలాగే ఆన్‌లైన్ రిటైలర్ ఈబే దాదాపు 1,000 మంది ఉద్యోగుల తొలగింపు లను కూడా ప్రకటించింది. లేఆఫ్స్.ఎఫ్‌వైఐ రిపోర్టుల ప్రకారం.. 2024లో ఇప్పటి వరకు 85 టెక్నాలజీ కంపెనీలు 23,770 మంది ఉద్యోగులను తొలగించాయి.

మతరాజకీయాలను ఓడించాలి

- గణతంత్ర దినోత్సవంలో సీపీఐ నేత చాడ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో మత రాజకీయాలను ఓడించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్ ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని చాడ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాల పేరుతో కులాల కుట్రలు, ప్రాంతీయ విబేధాలతో ప్రజలను చీల్చే పరిపాలన కేంద్రంలో సాగుతున్నదని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చాక మత సామరస్యం దెబ్బతిన్నదని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏండ్లు అవుతున్నదనీ, ప్రాథమిక హక్కులు ఏ మేరకు అమలయ్యాయని ప్రశ్నించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు రాజేంద్రప్రసాద్ ఈ దేశంలో ఉన్న భాషలు, భావాలను ఆకలింపు చేసుకుని లౌకిక వ్యవస్థను నిర్మించారని చెప్పారు. మోడీ హయాంలో లౌకిక వ్యవస్థకే ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం తెచ్చి ఉద్యమాలను నిర్మించేందుకు కంకణబద్దులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. పక్కా ఇండ్లు, ఇండ్లస్థలాలు, రేషన్ కార్డులు, మౌలికసదుపాయాల కల్పనకు కొత్త ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, ప్రజాపక్షం సంపాదకులు కె శ్రీనివాస్ రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎం నర్సింహా, కార్యదర్శి బి వెంకటేశం, ఎస్టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్, అరసం రాష్ట్ర నాయకులు బొమ్మగాని నాగభూషణం, తెలంగాణ గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెదునూరి జ్యోతి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలీఉల్లాఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీకాంత్, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్ ఛాయాదేవి, తెలంగాణ ప్రజానాట్యమండలి అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా వర్కింగ్ ఉమెన్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి ప్రేమ్ పావని తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యకు, మెగాస్టార్‌కు కేసీఆర్ శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రముఖ నటుడు చిరంజీవికి ప్రతిష్టాత్మక పద్మ విభూషణ్ అవార్డులు దక్కడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

దేశం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి.

భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.సర్వసత్తాక, గణతంత్ర దేశంగా ప్రజాస్వామ్య భారత్ ఆవిర్భవించి 75 ఏండ్లవుతున్నదని తెలిపారు. భవిష్యత్తులో మన దేశం అన్ని రంగాల్లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

ఎమ్మెల్సీ ఇచ్చి కాంగ్రెస్ గౌరవించింది

- కోదండరాం గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదు :మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తమ పార్టీ ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ పదవినిచ్చి గౌరవించిందని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తే బీఆర్ఎస్ నేతలు ఎందుకు బాధపడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. శుక్ర వారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర కోసం కాంగ్రెస్ ఎంపీలు పోరాటం అంతా..ఇంతా కాదని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంతా ఒక ఛత్రి కింద ఉండాలనే ఉద్దేశంతోనే కోదండరాంను జేఏసీ చైర్మెన్‌గా ఎన్నుకుందన్నారు. విలువలతో రాజకీయాలను మాట్లాడలేదని చెప్పారు.

సామాజిక రంగాల్లో సమానత్వం కావాలి

- దళిత స్త్రీ శక్తి నేత గెడ్డం ఝాన్సీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజలు కులాలకు, మతాలకు, వర్గాలకు, జండర్‌కు అతీతంగా అందరూ సమానంగా బతకాలంటే ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో సమానత్వం సాధించాలని దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దళిత స్త్రీ శక్తి, డిక్కి ఆధ్వర్యంలో శుక్రవారం'వ్యాపార రంగంలో దళిత, ఆదివాసీ స్త్రీలు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ స్త్రీలు ఆర్థిక స్వాలంబన సాధించినప్పుడే హింస లేనీ, వేదనల్లేని సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. డిక్కి జాతీయ నాయకులు వనజాక్షి మాట్లాడుతూ వ్యాపార రంగంలో రాణించాలంటే విశ్వాసం, నమ్మకంతో పాటు ఇష్టం కూడా ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో డిక్కి రాష్ట్ర అధ్యక్షులు అరుణ, బాలరాజు,పరమేష్, నారాయణ పాల్గొన్నారు.

స్విగ్గీ, ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగుల తొలగింపులు

న్యూఢిల్లీ : స్టార్టప్ సెక్టార్‌లో "ఫండింగ్ వింటర్"గా పిలువబడుతున్న నేపథ్యంలో స్విగ్గీ, ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగుల తొలగింపులను ప్రకటించాయి. ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ.. దాని శ్రామికశక్తిలో దాదాపు 7 శాతం మందిని తగ్గించటానికి సిద్ధంగా ఉంది. అంటే దాదాపు 350 నుంచి 400 మంది ఉద్యోగులు ఈ ప్రభావాన్ని ఎదుర్కోనున్నారు. ఇందులో ప్రధానంగా దాని (స్విగ్గీ) సాంకేతిక బృందాలు, కస్టమర్ కేర్ విభాగంలోని ఒక విభాగం నుంచి ఈ తొలగింపులు ఉండనున్నట్టు తెలుస్తున్నది. ఇలా ఉద్యోగులకు ఉద్వాసన పలకటం స్విగ్గీకి ఇది రెండోసారి. గతేడాది జనవరిలో 380 ఉద్యోగులను సంస్థ తొలగించింది. అలాగే, ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ తన వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 1,000 మంది ఉద్యోగులను (5 శాతం మంది) తొలగిస్తున్నది. ఫ్లిప్‌కార్ట్ ప్రస్తుతం దాని ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) కోసం సిద్ధమవుతున్నది.

ఆల్ట్ న్యూస్ సహవ్యవస్థాపకుడు మహమ్మద్ జుబైర్‌కు తమిళనాడు మత సామరస్య పురస్కారం

చెన్నై: నిజనిర్ధారణ వెబ్‌సైట్ ఆల్ట్ న్యూస్ సహ వ్యవస్థాపకుడు మహ్మద్ జుబైర్‌ను తమిళనాడు ప్రభుత్వం 2024 కొట్టాయ్ అమీర్ కమ్యూనల్ హార్మోనీ అవార్డుతో సత్కరించింది. 'మత సామరస్య పరిరక్షణలో ఆయన అందించిన 'సేవలకు' ఆయనకు అవార్డు లభించింది. అవార్డు కింద రూ. 25,000 నగదు, పతకం, ప్రశంసాపత్రం ఉంటాయి. మత సామరస్యాన్ని పెంపొందించటంలో విశిష్ట సేవలందించినందుకు తమిళ నాడు ముఖ్య మంత్రి ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రానికి చెందిన వ్యక్తికి దీనిని అందజేస్తారు. కాగా, జుబేర్ స్వస్థలం తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా. "సోషల్ మీడియాలో వస్తున్న వార్తల వాస్తవికతను" నిర్ధారించటంలో ప్రతీక్ సిన్హాతో కలిసి జుబైర్ స్థాపించిన ఆల్ట్ న్యూస్ వెబ్‌సైట్ సహకారాన్ని కూడా అవార్డుకు సంబంధించిన సైటేషన్ పేర్కొన్నది. ఈ అవార్డును అందుకోవడం చాలా ఆనందంగా ఉన్నదనీ, ఆల్ట్ న్యూస్ పనికి గుర్తింపు లభించినందుకు చాలా సంతోషంగా ఉన్నదని జుబైర్ అన్నారు.

బొగ్గు గనిలో మంటలు

- ఆరుగురు మృతి.. నలుగురికి గాయాలు
- నాగాలాండ్‌లో ఘటన

కోహిమా : నాగాలాండ్‌లోని బొగ్గు గనిలో మంటలు చెలరేగటంతో ఆరుగురు మైనర్లు మృతి చెందారు. మరో నలుగురు గాయపడ్డారు. వోఖా జిల్లా రుచాన్ గ్రామంలోని బొగ్గు గనిలో ఈ ఘటన చోటు చేసుకున్నది. జనరేటర్‌లో కొంత లీకేజీ కారణంగా మంటలు చెలరేగినట్టు తెలుస్తున్నదని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. " ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. వారిలో నలుగురికి స్వల్ప కాలిన గాయాలయ్యాయి. విషాద ప్రమాదంలో గాయపడిన వారిని తదుపరి వైద్య చికిత్సల కోసం దిమాపూర్‌లోని ఆలివ్ ఆస్పత్రికి తరలించారు" అని అధికారులు తెలిపారు. మరణించిన ఆరుగురు మైనర్లలో ఐదుగురు గోరఖా వర్గానికి చెందినవారు కాగా, ఒకరు ముస్లిం. అందరూ అసోంలోని గోలాఘాట్ జిల్లాకు చెందినవారు. వీరు రాథోల్ మైనర్లుగా పనిచేస్తున్నారు.

జాతీయ జెండాను ఎగురవేసిన సినీ హీరో సుమన్



నవతెలంగాణ-బేగంపేట్

ప్రతీపౌరుడు దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడేలా బాధ్యతలను కలిగి ఉండాలని ప్రముఖ సినీహీరో సుమన్ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం బేగంపేటలోని మోతిలాల్ నెహ్రూనగర్‌లోని పార్కులో మోతిలాల్ నెహ్రూనగర్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి సినీ హీరో సుమన్ అలనాటి నాటి రోజా రమణిలు పాల్గొని మువెన్నల జెండాను ఎగురవేశారు. బ్యాట్మింటన్ టోర్నమెంట్ పోటీలలో విజేతలుగా నిలిచిన పలువురికి ప్రోత్సహిక బహుమతులను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గౌర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చెల్లా సంజయ్. కోశాధికారి చంద్రశేఖర్, కమిటి సభ్యులు విశాల్ సుధాం. జయశ్రీ, నరేష్ బట్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

'పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు మోడీ ప్రభుత్వంలో కోల్పోయాం'

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అనేక పోరాటాలు నిర్వహించి సాధించుకున్న కార్మిక చట్టాలు మోడీ ప్రభుత్వంలో కోల్పోయామని, వాటిని తిరిగి సాధించుకో వడానికి పోరాటాలు తీవ్రతరం చేయాలని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఎస్.బాలరాజ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, రాష్ట్ర నేతలు పి.ప్రేమ్ పావని, ఎం.ప్రవీణ్ కుమార్, కె.యాదగిరి, బి.కిషన్, నళిని తదితరులు పాల్గొన్నారు.

'నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి'

- సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరగడం తప్ప తగ్గడం లేదని, ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిత్యవసర వస్తువుల ధరల తగ్గింపుపై దృష్టి పెట్టాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం కోరారు. 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం నారాయణగూడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కృషి ఫలితంగా భారత రాజ్యాంగం రూపొందించబడిందని గుర్తు చేశారు. రాజ్యాంగం వల్ల దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ లభించాయన్నారు. దేశం, రాష్ట్రాలను పాలించే నాయకులు నిత్యవసర వస్తువుల ధరలు, ఆహార పదార్థాల కల్తీపై దృష్టి పెట్టకపోవడంతో సామాన్య ప్రజల జీవనం గందరగోళంగా మారిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలపై దృష్టి పెట్టి ధరలను తగ్గించాలని, దేశంలో విచ్చలవిడిగా జరుగుతున్న ఆహార పదార్థాల కల్తీపై ఉక్కు పాదం మోపాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.ఝాన్సీ, ఆర్.రామచందర్, ఎం.పాండు నాయక్, ఎం.గోవింద్ నాయక్, జెకె.సాయిచరణ్, భానుప్రసాద్, వరుణ్, బి.సుజాత, సంధ్యారాణి, నాగేంద్రమ్మ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



నవతెలంగాణ-అంబర్‌పేట:

భారత రాజ్యాంగ హక్కులను అందరు కాపాడుకోవాలని, భిన్నత్వంలో ఏకత్వం, భిన్న మతాల ఐక్యత మన దేశ ప్రత్యేకతని డా. జయాసూర్య అన్నారు. నల్లకుంట డివిజన్‌లో స్ట్రీట్ నెం.14లో నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ డిస్టిక్ డీప్యూటీ గవర్నర్ వి. మోహన్ రావు హజరై జాతీయ జెండా ఎగరవేశారు. డాక్టర్ జయాసూర్య , రిటైర్డ్ గజిటేడ్ ఆఫీసర్ భవనీ శంకర్ , రిటైర్డ్ ఆఫీసర్ రాజీవ్ తదితరులు పాల్గొని ఈ సందర్భంగా డాక్టర్ జయాసూర్య మాట్లాడుతూ యువత ముందుకు వచ్చి అన్ని సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని, మహనీయుల త్యాగాల స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో మన రాజ్యాంగం చాలా గొప్పదని అందరం కలిసి రక్షించుకోవాలన్నారు. వి. మోహన్‌రావు మాట్లాడుతూ అందరు ఐక్యమత్యంతో, కలిసిమెలసి జీవించాలన్నారు. కాలనీలో అందరు కలిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకు అందరు కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామకష్టారావు సీఈ రిటైర్డ్, డాక్టర్ అమర్‌నాథ్, వినోద్ నాయుడు, మోహన్ నాయుడు, కృష్ణబాబు, సహాయ కార్యదర్శులు అశ్విన్, హర్ష శ్రీనివాస్‌రావు, వీరయ్య, నాయకులు రమణ, రామ్‌కుమార్, విలాస్‌రావు, అరుణ్‌కుమార్, కిరణ్, వెంకటస్వామి, సురేష్, రఘు, రాజేష్, శివకుమార్, సోమేష్, ఉత్తమ్ , వెనుగోపాల్, ప్రసాద్, సుజిత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

'ఢిల్లీ రిపబ్లిక్ డే పెరేడ్‌కు ఎంపికైన నిజాం కళాశాల విద్యార్థులు'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఢిల్లీ రిపబ్లిక్ డే పెరేడ్ కు నిజాం కళాశాల నుంచి విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ బి.భీమా తెలిపారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిజాం కళాశాలలో ప్రిన్సిపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశ ప్రగతికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక సేవలో పాల్గొంటున్న ఎన్ఎస్ఎస్(నేషనల్ సర్వీస్ స్కీమ్) విద్యార్థులకు అలాగే ఉత్తమ పనితీరు కనబరిచిన పలువురు కళాశాల అధ్యాపకులకు, సిబ్బందికి ఈ సందర్భంగా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఉపేందర్ రెడ్డి, ఇగ్నో కో-ఆర్డినేటర్ డాక్టర్ కలీం, జువాలజీ హెడ్ డాక్టర్ రాధాకృష్ణ, ప్రొఫెసర్ ఆర్తి అగర్వాల్, ఎన్ సీసీ ఎఎల్ఓ ప్రొఫెసర్ గంగాధర్, సిటిఓ డాక్టర్ నవీన్ రెడ్డి, పిఆర్ఓ డాక్టర్ సిహెచ్. పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

'అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచంలో మరెక్కడా లేదు'

భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచంలో మరేక్కడ లేదని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం హిమాయత్ నగర్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అద్భుతమైన రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు బీజేపీ, మరికొన్ని మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తున్నాయని, దీన్ని పూర్తిగా అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఏ ఒక్కరి కోసమో రాయలేదని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా రాశారని, మన రాజ్యాంగాన్ని చూసి ప్రపంచం గర్వపడుతుందని, ఐక్య రాజ్య సమితి అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా గుర్తించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజు, సంజీవ్, యాదగిరి, లత, మణెమ్మ, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

నియోకర్సర్ చేస్తున్న సేవలు అమోఘమైనవి

- సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయ్ కుమార్, నియో కర్సర్ కార్యదర్శి జగదీష్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

నియోకర్సర్ చేస్తున్న సేవలు అమోఘమైనవి, విద్యార్థుల్లో సామాజిక స్పృహ, సామాజిక బాధ్యత పెంపొందించడం లక్ష్యాలుగా నియో కర్సర్ పని చేస్తోందని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయ్ కుమార్, నియో కర్సర్ కార్యదర్శి జగదీష్ కుమార్ అన్నారు. శుక్రవారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నియోకర్సర్ సొసైటీ డైరెక్టర్ బొజ్జ బిక్షమయ్య ఆధ్వర్యంలో సొసైటీ 8వ వార్షికోత్సవ సభ జరిగింది. ఈ సభలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయ్ కుమార్, నియో కర్సర్ కార్యదర్శి జగదీష్ కుమార్, తెలంగాణ రాష్ట్ర డిక్కీ ప్రెసిడెంట్ దాసరి అరుణ, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు సత్యం, సామాజిక కార్యకర్త ఎం శ్రీనివాస్, హాజరయ్యారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు, సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. విద్యార్థిని విద్యార్థులచే సందేశాత్మక పాటలు, డాన్సులు, స్కిట్స్ చేశారు. ఈ సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్. వినయ్ కుమార్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు విద్యార్థుల్లో ఉన్నతమైనటువంటి విలువలు నింపడానికి వారి సామాజిక పరిజ్ఞానం పెంపొందించడంలో నియోకర్సర్ చేస్తున్న సేవలు అమోఘమైనవి అని తెలిపారు. సంస్థ ప్రారంభించినప్పటి నుంచి ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానంలో శిక్షణ అందిస్తూ సేవలందిస్తుందన్నారు. విద్యార్థులందరూ ఉద్యోగాల్లో చేరిన తర్వాత సంస్థను తల్లిదండ్రులను మర్చిపోవద్దని పే బ్యాక్ టు సొసైటీ పాటించాలని తెలిపారు. ఎనిమిదేండ్లలో ఈ కేంద్రం ద్వారా వేలాది మంది లబ్దిపొందారు. దీంతో ఈ కేంద్రం పేదల కంప్యూటర్ సెంటర్‌గా పేరు తెచ్చుకొందని కొనియాడారు. నియో కర్సర్ కార్యదర్శి జగదీష్ కుమార్ మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడిన ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ ఆర్థికంగా వెనుకబడిన ఓసిలోని పేదలకు కంప్యూటర్ విద్య అందని ద్రాక్ష అయిందన్నారు. వీరికి కంప్యూటర్ విద్య అందించటం కోసం 2016లో నియో కర్సర్ సొసైటీ ఆధ్వర్యంలో అని చల్లా కొండయ్య నాలెడ్జి సెంటర్ (జేసీకేకేసీ) ప్రారంభమై నేటికి ఎనిమిదేండ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఎనిమిది సంవత్సరాలలో 13,000 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ ట్రైనింగ్ ఇవ్వటం జరిగింది. 4500 మందికి ఉద్యోగాలు ఇప్పించడం జరిగింది. విద్య, ఉద్యోగం, సామాజికబాధ్యత నేర్పిస్తున్నామన్నారు. గణతంత్ర దినోత్సవం రోజున నియో కర్సర్ సొసైటీ ప్రారంభించి పేదలకు సామాజిక స్పృహ అందించడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించండి

- యువతకు ఎస్ఆర్ శంకర ఐఏఎస్ అకాడమీ అడ్వైజర్, చీఫ్ గార్డెనర్ వై.సత్యనారాయణ పిలుపు
- ఎస్ఆర్ శంకరన్ ఏఎస్ అకాడమీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

భారత రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించండని యువతకు ఎస్ఆర్ శంకర ఐఏఎస్ అకాడమీ అడ్వైజర్, చీఫ్ గార్డెనర్ వై.సత్యనారాయణ పిలుపునిచ్చారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిక్కడపల్లిలోని ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అకాడమీ అడ్వైజర్ , చీఫ్ గార్డెనర్ వై.సత్యనారాయణ హాజరై మాటాడుతూ యువత భారత రాజ్యాంగాన్ని పరి రక్షించడంలో ముందు భాగాన నిలబడాలని పిలుపునిచ్చారు. దేశంలో పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం భారత రాజ్యాంగానికి, మత వ్యవహారాలకు సంబంధించినటువంటి అంశంలో వ్యక్తిగతమైనటువంటి అంశాలను జపిస్తూ ప్రజలను ఆకర్షించడానికి, ఆందోళనకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి విషయల్లో ప్రతి అంశానికి, ప్రశ్నకి సమాధానం మన భారత రాజ్యాంగం పేర్కొన్నదని, ఈ 75 ఏళ్ల కాలంలో మన దేశం సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, లౌకిక దేశంగా వర్ధిల్లుతున్నదంటే కారణం, భారత రాజ్యాంగమేనని తెలిపారు. యువత అలాంటి గొప్ప రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం, నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీ ప్రిన్సిపల్ శ్రీ .కే. సురేందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ కే .సతీష్ కుమార్, కార్యాలయ సిబ్బంది కోట మురళీకృష్ణ, బి రంజిత్ కుమార్, బి.సంధ్యారాణి సుమన్ దలొద్, టీ. రాజలింగం అల్లు వెంకటేష్, విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల ఆశాదీపం భవిష్యత్తు విధాత భారత రాజ్యాంగం

- తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర, రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ముషీరాబాద్

పీడిత ప్రజల ఆశాదీపం భవిష్యత్తు విధాత భారత రాజ్యాంగం అని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర, రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లౌకిక కవి గాయక సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ పీడిత ప్రజల ఆశాదీపం భారత రాజ్యాంగం మని పౌరులకు ప్రాథమిక హక్కులు బాధ్యతలు పరిపాలన పద్ధతులు ప్రజాస్వామ్యం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం సోదరత్వం మానవత్వం పొందుపరిచారన్నారు. అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని ఆహక్కును డబ్బు అనే జబ్బుతో కంపు చేసిన కులం మతం ఆధిపత్యం శక్తులను అదుపు చేసిందని తెలిపారు. ఇంతటి పటిష్టమైన రాజ్యాంగాన్ని పాలకులు రోజు ఒక్కో పేజీ సవరణల పేరుతో చింపేస్తున్నరని మనం మాత్రం భారత రాజ్యాంగంపై అట్టను మాత్రమే చూస్తున్నామన్నారు. భవిష్యత్తు తరాలకు భారత రాజ్యాంగాన్ని అందించాలని 5000 పుస్తకాలు "బాలల కోసం భారత రాజ్యాంగం" పంపిణీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా కవులు తమ కవితలను గాయకులు పాటలు పాడి ఆలోచింప చేసారు. అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి అల్వాల సురేష్, వేణు మాధవ్, వంశీ, ముజాహిదీన్, అశోక్ దుర్గే, డాక్టర్ నాగేశ్వరరావు టీపీఎస్‌కే హైదరాబాద్ సౌత్ కన్వీనర్ జి. నరేష్, మహేష్ దుర్గే, పొన్నం రాజయ్య తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే ముఠా గోపాల్ ను సన్మానించిన బీసీ నాయకులు



నవతెలంగాణ-ముషీరాబాద్

రెండవసారి ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన ముఠా గోపాల్‌ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మాదేశి రాజేందర్ ఆధ్వర్యంలో ముఠా గోపాల్‌ను జాజుల శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మణి మంజరి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు మహేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు జాజుల లింగం, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నాంపల్లి ఏరియా హాస్పిటల్‌లో జాతీయ జెండాకు వందనసమర్పణ చేస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి సునీత, ఆర్.ఎం.ఓ డాక్టర్ రామ, ఆర్ఎంఓ టు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ గిరిధర్, డాక్టర్ అబ్దుల్ రఫ్, డాక్టర్ నజియా, కె.ప్రభాకర్ బాలకేశవులు, నర్సింగ్ సూపరెంటెంట్ పద్మలత, సదానంద, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వైష్ణవి వనస్థలి పాఠశాలలో



మంగలి హాట్ లోని శ్రీ వైష్ణవి వనస్థలి పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ అంకి రెడ్డి, శాంతి లాల్ వ్యాస్ , ప్రిన్సిపల్ వెంకటేష్ అధ్యాపకులు విద్యార్థులు, విద్యార్థులు స్వతంత్ర సమర యోధుల వేషధారణ ఆకర్షణీయం గ నిలిచింది.

బీసీసీఇలో ఘనంగా గణతంత్ర దినోత్సవం..



హనుమాన్ టేక్డి లోని బీసీ సాధికారత సంస్థ (బీసీసీఇ) కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ బీసీ సంఘాల, బీసీ కులాల నాయకులు జండా వందనం చేపట్టారు. ఈకార్యక్రమంలో బీసీసీఇ ఇన్‌చార్జి, రచయిత ఇంద్రవెల్లి రమేష్, సంస్థ ట్రెజరర్ చల్లా వీరేశం, రాంమోహన్ గౌడ్, బీసీ ఫెడరేషన్ నాయకులు బెల్లం దుర్గారావు, ప్రొఫెసర్ బాగయ్య, సి.శంకర్, నరహరి, సుశీల్ కుమార్ యాదవ్, ఎం. శంకర్, రవికుమార్, రాకేష్, బొగ్గు వెంకటేష్, నరసింగరావు, శ్రీధర్, టి.శ్రీనివాస్, మహిళా నేతలు శ్రీలత, అప్సర తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

75వ గణతంత్ర దినోత్సవ పండుగ సందర్భంగా బేగంబజార్ ఛత్రి, మహంకాళి టెంపుల్, చుడి బజార్‌లో కేడి దినేష్ ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామ్ నారాయణ యాదవ్, కేడి దినేష్, గోవింద్ ,టి అనిల్, డాక్టర్ ప్రేమ్ ప్రకాష్ శర్మ శరత్ వర్మ,



దయానంద్ యాదవ్, రామ్ చందర్ పూజారి, సోమశేఖర్ కుర్మా,హెూండాకార్ ఆనంద్, గోపాల్ రావు , ప్రద్యుం శర్మ,ధీరజ్ శర్మ, చిన్న, లడ్డు,ఆయుష్మాన్, గౌతమ్ ఫొండేకర్, తదితరులు పాల్గొన్నారు

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో



నవతెలంగాణ-ముషీరాబాద్

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి చిన్నారులకు ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యుల ఇర్ఫాన్, నేహ, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాద్యులు ఎం. నిర్మల మేరీ, ఉపాధ్యాయులు వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

అదిక్‌మెట్ నాగమయ్యకుంట బస్తీలో



భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా అడిక్ మెట్ నాగమయ్యకుంట బస్తీలో ఎర్రోళ్ల సతీష్ ఆధ్వర్యంలో బీజేవైఎం ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం నవీన్ హాజరై జెండా ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి రాకేష్, సత్యనారాయణ, ఎన్ రాకేష్, నవీన్, వి, రాకేష్, సల్మాన్ ,సాయి,పప్ప తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు



నవతెలంగాణ-అంబర్‌పేట:

ప్రజాస్వామ్యానికి భారతదేశం పుట్టినిల్లని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. అనంతరం బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు గౌతమ్‌రావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్, నాయకులు కృష్ణగౌడ్, వినోద్ యాదవ్, రాఘవరెడ్డి, సూర్య ప్రకాష్ సింగ్, శ్యామ్ రాజ్, రమేష్ యాదవ్, నాగభూషణ్ చారి,యశ్వంత్, మహేష్, మనోజ్ యాదవ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బాగ్‌అంబర్‌పేటలో..



బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని శివం రోడ్డులో అంబర్‌పేట డివిజన్ అధ్యక్షులు ఎడెల్లి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సత్యనారాయణ ఎడెల్లి, .విజయ్ కుమార్, రాజా రెడ్డి పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరించారు.

ప్రజాఏక్త పార్టీ కేంద్ర కార్యాలయంలో



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గౌలిగూడ ప్రజాఏక్త పార్టీ కేంద్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండాను ఆవిష్కరించిన ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, వినోద్, ఓంకార్ గౌడ్, మయూర్, నరేష్ దుత్తాలసాయికుమార్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నీలాపూర్ ర్యాలీ ఆటో స్టాండ్ దగ్గర జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు ఎండి అలీ, సురేష్, శ్యామ్ మల్లేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెహిదీపట్నం

మర్రి నర్సింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-మేడ్చల్

బీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపాలిటీ నాయకుడు మర్రి నర్సింహారెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవా రం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శాలువా కప్పి సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ మర్రి నర్సింహారెడ్డి నిబద్ధత కలిగిన నాయకుడని, ప్రజా శ్రేయస్సు గురించి పరితపించే వ్యక్తి అని కొనియాడారు. మేడ్చల్ పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని చెప్పారు. ఆయన ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహా రెడ్డి, కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు, వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, కౌన్సిలర్లు, నాయకులు సందీప్ గౌడ్, ఎర్ర విజయ్ రావు తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మెరిటోరియస్ అవార్డు అందుకున్న మేడ్చల్ సీఐ బి. నర్సింహా రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను మేడ్చల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బీ. నర్సింహారెడ్డిని మెరిటోరియస్ అవార్డు 2023 సంవత్సరానికి ఎంపిక చేసి శుక్రవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతం చేతుల మీదుగా మెరిటోరియస్ అవార్డుతో పాటు అభినందన పత్రాన్ని అందుకున్నారు.

వివేకానంద పాఠశాలలో గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-ఉప్పల్

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వివేకానంద పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివేకానంద విద్యాపీఠ్ కరస్పాండెంట్ కోడి సుధాకర్, డైరెక్టర్ ఉష విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

బీఎంఆర్ పాఠశాలలో..



నవతెలంగాణ-హైద్రాబాద్

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను బీఎంఆర్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచి దేశభక్తిని అలవర్చుకోవాలని సూచించారు.

ఆటోయూనియన్ ఆధ్వర్యంలో..



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ చౌరస్తాలో ఆటో ప్యాసింజర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి, రాజకుమార్ హాజరై జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కేశవులు, దశరథ్, శ్రీను, వెంకట్, ప్యాసింజర్ ట్రాలీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

కుషాయిగూడ కోర్టులో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కుషాయిగూడ కోర్టులో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ముందుగా న్యాయమూర్తులు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం న్యాయమూర్తులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మధుసూదన్‌రెడ్డి బెలూన్స్‌ను గాల్లోకి వదిలి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి మధుసూదన్ రెడ్డి, ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి రఘునాథ రెడ్డి, ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాము యాదవ్, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పాలన

- కమిషనర్ రోనాల్డ్ రోస్
- జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పథకాల అమలులో ముందజలో ఉంటామని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి పోలీసు వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వివిధ విభాగాల హెచ్.ఓ.డిలతోపాటు ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారని, ఆ పోరాటంలో అసువులు బాసిన వారందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని తెలిపారు. త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర రాజ్యంగా అవతరించిన నేటి రోజున గ్రేటర్ హైదరాబాద్ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. నగర ప్రజలకు అవసరమైన సౌకర్యాల కోసం చేసిన అభివృద్ధి పనులు అందుబాటులోకి తెచ్చామన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సీఎం ప్రజా పాలన అందించాలనే సంకల్పంతో డిసెంబర్ 28 నుంచి జనవరి 6 తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేశారన్నారు. అభయహస్తం దరఖాస్తులతో పాటుగా ఇతర వ్యక్తిగత సమస్యలపై వచ్చిన 5.73 వేల విన్నపాలను కూడా స్వీకరించి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదించామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చడంలో జీహెచ్ఎంసీ అగ్రభాగాన నిలిచిందన్నారు. అనంతరం ఖేల్ రత్న అవార్డులు పొందిన క్రీడాకారులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, వెంకటేష్ దోత్రె, ఉపేందర్ రెడ్డి, యాదగిరిరావు, సరోజ, జయరాజ్ కెనడి, సీసీపీ రాజేంద్రప్రసాద్ నాయక్, హౌసింగ్ ఓ.ఎస్.డీ. సురేష్ కుమార్, సీ.ఈ దేవానంద్, సీ.ఎం. అండ్ హెచ్.ఓ డాక్టర్ పద్మజ, యూ.బీ.డీ ఇంచార్జి అడిషనల్ కమిషనర్ సునంద, జాయింట్ కమిషనర్ మైఖేల్ బోస్, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ఎన్‌డీపీసీ సీ.ఇ.కష్ణ, ఈ.ఈ విద్యాసాగర్, ఏసీపీ సుదర్శన్, వాల్యుయేషన్ ఆఫీసర్ కులకర్ణి, సెక్రటరీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
- పోలీసుల గౌరవ వందనం.. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉందని, మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శామీర్‌పేటలోని కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏడాది కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేశారు. జిల్లాను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్ళి అభివృద్ధిలో ముందుంచేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్ శాలువా, పూల మాలతో సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాటాడుతూ స్వతంత్ర దేశంగా ఆవిర్భవించిన మన భారతావని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం, అభివద్ధి ఫలాలను అన్ని వర్గాలకు అందించడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మహనీయులు రూపొందించిన రాజ్యాంగం ద్వారా 1950 జనవరి 26న, మన దేశాన్ని గణతంత్ర దేశంగా ప్రకటించుకున్న విషయం అందరికీ తెలుసు అన్నారు. దేశ స్వాతంత్రం కోసం జీవితాలను పణంగాపెట్టిన ఎందరో త్యాగధనులకు జోహార్లు అర్పిస్తూ వారి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని వినమ్రంగా తెలుపుకుంటున్నాను అని చెప్పారు.

నిమ్స్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

పంజాగుట్ట నిమ్స్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బీరప్ప మహనీయుల ఫోటోలకు పూల దండలు వేసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిమ్స్ సాధించిన విజయాలు, ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారం, నిమ్స్ ఉద్యోగులు రోగులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ప్రభుత్వం నుంచి, ముఖ్యంగా సీఎం, ఆరోగ్యశాఖ మంత్రి నుంచి అందుతున్న సహకారానికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఉద్యోగుల సేవలను గుర్తిస్తూ వైద్యుల నుంచి క్లాస్ ఫోర్త్ వరకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. గతేడాది లాగే ఈ సారి కూడా ఆరోగ్యశ్రీ సేవలకు ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ ప్రశంసలు రావడానికి ఉద్యోగులు, నర్సింగ్, పారామెడికల్, డాక్టర్స్ ప్రతి ఒక్క ఉద్యోగి సహకారం వల్లనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ, డీన్ లిజా రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ శాంతీ వీరు, సీనియర్ ఫ్యాకల్టీ, సబ్ డీన్ డాక్టర్ సాయి సతీష్, డాక్టర్ నాగేశ్వర రావు, డాక్టర్ గంగాధర్, డ్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ కష్టారెడ్డి, డాక్టర్ లక్ష్మీ భాస్కర్, పారా మెడికల్ సిబ్బంది, నర్సింగ్ స్టాఫ్, సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ వృద్ధాశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదర్శ వృద్ధాశ్రమంలో సత్యకాం న్యూస్ ఛానల్ సీఈవో అరుణ్ కుమార్ త్యాగి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని అంశాలపై ప్రస్తావిస్తూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వృద్ధాశ్రమాన్ని నడుపుతున్న బాల్ రెడ్డితో మాట్లాడుతూ.. మీకు ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. దీంతో వృద్ధాశ్రమ యజమాని బాల్‌రెడ్డి అరుణ్ కుమార్ త్యాగికి ధన్యవాదాలు తెలిపారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించాలని సీఐటీయూ ర్యాలీ



నవతెలంగాణ-కాప్రా

రిపబ్లిక్ డే సందర్భంగా రాజ్యాంగాన్ని పరిరక్షించాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాప్రా, సైనిక్‌పురి, జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి ఈసీఐఎల్ చౌరస్తా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్, అధ్యక్షులు అశోక్, రాష్ట్ర కమిటీ సభ్యులు జి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ హక్కులకు భంగం కలుగుతుందన్నారు. ఫెడరల్ వ్యవస్థను నాశనం చేస్తూ ప్రజాస్వామిక హక్కులను కాల రాస్తున్నారని పేర్కొన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేందుకు స్వాతంత్రానికి ముందు నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్పు చేసి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రాజ్యాంగ పీఠికను చదివి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి గణేష్, బీవీ. సత్యనారాయణ నాయకులు ఉన్ని కృష్ణ, రాజశేఖర్, మణికంఠ జె వెంకటేష్ , టి నరసింహ ఆదాము,బాబురావు, కొండల్ రెడ్డి, సంతోష్, రసూల్ శ్రీనివాస్ మునిస్వామి, మోయిన్ భాష, రవిశంకర్, అబ్దుల్లా, ఉజ్వల్, ఎం శ్రీనివాస్, జయ సతీష్, యాదగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్

నవతెలంగాణ-కాప్రా

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఈసీఐఎల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో రాజ్యాంగాన్ని, విద్యార్థుల భవిష్యత్తును తుంగలో తొక్కే కుట్ర చేస్తుందని ఆరోపించారు. అంబేద్కర్ ఆశయం నెరవేరాలంటే ప్రజాస్వామ్యం వర్ధిల్లాలన్నారు. బీజేపీ ప్రభుత్వం పాఠ్యాంశాలలో మహనీయుల చరిత్రలు తీసివేయడం సమంజసం కాదన్నారు. ప్రశ్నిస్తున్న కవులు, రచయితలు, ప్రజాస్వామికవాదులపై దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాప్రా మండల అధ్యక్ష కార్యదర్శులు టి.అరుణ్, శ్యామ్ రావు, నాయకులు అనీల్, మనీష్, నిఖిల్, శ్రీనివాస్, లక్ష్మణ్, రాజు, కార్తీక్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగానికి భిన్నంగా బీజేపీ విధానాలు

- సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీ.ఎస్.బోస్
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండావిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

కేంద్ర ప్రభుత్వ విధానాలు రాజ్యాంగానికి భిన్నంగా ఉన్నాయని, ఉపాధి కల్పనే ప్రధాన ధ్యేయంగా పాలకుల పరిపాలన ఉండాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీ.ఎస్. బోస్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్ వద్ద జాతీయ జెండాను సీపీఐ కాప్రా మండల కార్యవర్గ సభ్యులు ఎం. నర్సింహ ఎగురవేశారు. హెచ్‌బీ కాలనీ ప్రధాన కూడలి వద్ద బోస్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వీ.ఎస్. బోస్ మాట్లాడుతూ దేశానికి గణతంత్రం సిద్ధించి 75 ఏండ్లు గడుస్తున్నా పాలకుల విధానాల్లో మార్పు రాలేదని ఆరోపించారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచేలా ప్రధాని నరేంద్ర మోడీ పోకడలు ఉన్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీని సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ నియోజకవర్గ నేతలు స్వామి దాస్, జాన్, కుమార్, ఫరూక్, శివ, అహ్మద్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

చక్రిపురం కాలనీలో..



చక్రిపురం కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొగిలి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, కొండారెడ్డి, అశోక్, అర్జున్, సంతోష్‌గుప్తా, జగన్మోహన్ రెడ్డి, మురళీ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి బస్టాప్ కూరగాయల మార్కెట్ ఎదురుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణం నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పండాల శివకుమార్ గౌడ్, పనగట్ల చక్రపాణి, చిత్తుల కిషోర్, పంజాల బాబు, వాసుదేవ ముదిరాజ్, బ్రహ్మ చారి, జి. కృష్ణ కుమార్, యాదయ్య చల్లా వెంకటేష్, దినేష్, గణేష్, రాజు, నందు, చల్లా వెంకటరమణ, బన్నాపురం నాగరాజు, లడ్డు, భాస్కర్, జెనార్దన్, బుడంపల్లి వెంకటేష్, సారా శ్రీధర్, శ్రీకాంత్, క్రాంతి, శ్రీనివాస్ రెడ్డి, ఉల్లిగడ్డ వెంకటేష్, బాబు, బ్యాంక్ రాజు, సుధాకర్,చల్లా శ్రీనివాస్, సాకేత్, సత్యనారాయణ, మహేష్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

నాచారంలో జెండావిష్కరించిన శాంతి



నాచారంలోని పలు కాలనీలలో గణతంత్ర దినోత్సవ జెండా ఎగురవేసిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్.

జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి



75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మల్లాపూర్ క్రాస్ రోడ్స్, ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించా రు. మల్లాపూర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి వివిధ కాలనీల్లో, కాలనీ సంక్షేమ సంఘాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన పత్తికుమార్



గణతంత్ర వేడుకల సందర్భంగా కాప్రా డివిజన్‌లో సాయిబాబానగర్, మల్లికార్జున్ నగర్, వంపుగూడ కాలనీల్లో మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, కాప్రా డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నాగ శేషు, శ్రీనివాస్ గౌడ్, గణేష్, విజయ్, రాజుగౌడ్, వెంకటేష్ గౌడ్, కిరణ్, నవీన్, ఆరీఫ్, అల్ఫాన్స్, సుధాకర్ పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో రాజ్యాంగ విశిష్టతపై సదస్సు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన 'రాజ్యాంగ విశిష్టత' అనే సదస్సులో ఈసీఐఎల్ రిటైర్డ్ ఏజీఎం వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ..భారతదేశానికి సర్వసత్తాక, గణతంత్ర రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత అంబేద్కర్‌కు దక్కిందని చెప్పారు. నాటి పరిస్థితిల్లో దేశంలోని 95 శాతం ప్రజలకు చదువుకునే హక్కులేదన్నారు. అగ్రవర్ణాలకు చదువు, సంపదపై హక్కు ఉండేదని తెలిపారు. శుద్రులను, దళితులను, గిరిజనులను వీటన్నిటికీ దూరం పెట్టారని గుర్తు చేశారు. అంబేద్కర్ ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలని రాజ్యాంగంలో పొందుపర్చారని చెప్పారు. నేటి పాలకులు రాజ్యాంగానికి తూట్లు పొడిచి మనువాదాన్ని తీసుకొచ్చే ప్రయ త్నం చేస్తున్నారని ఆరోపించారు. దానికి వ్యతిరేకంగా పోరాడాల న్నారు. భారత నాస్తిక సమాజం నాయకులు రషీద్ ద్రవిడ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రజలకు రాజ్యాంగం అనే ఆయుధం ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం పాషా, శారద ప్రసంగించా రు. ఈ సమావేశానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించగా శివన్నారాయణ, రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్, శ్రీమన్నారాయణ, రవి, ప్రసాద్ బాబు, గణేష్, శ్రీనివాస్, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ

9

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

శనివారం | జనవరి 27, 2024 | www.navatelangana.com



75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మింట్ కాంపౌండ్‌లోని టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీని ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ స్టేట్ మీడియా సెక్రటరీ కె.శ్రీనివాస్ గౌడ్, స్టేట్ అదనపు సెక్రటరీ ఏ.శ్రీనివాస్, కరీముద్దిన్, అభిలాష్ గౌడ్, సత్యమూర్తి, నరేందర్, రామ్ రెడ్డి, రషీద్, ఇమ్రాన్, శివశంకర్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వయంకృషితో ఎదిగిన మెగాస్టార్ చిరంజీవి

- మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జయ కుమార్ గుప్తా

నవతెలంగాణ - కూకట్ పల్లి



చిన్నతనం నుంచి కష్టపడితే ఎంత పెద్ద విజయాన్నైనా అలవోకగా సాధించగలమని పద్మ విభూషణ్ మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి నిరూపిస్తూ, విజయానికి చిహ్నంగా కోట్లాదిమందికి ఆదర్శంగా నిలిచారని, జగద్గిరిగుట్ట మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లకొండ జయ కుమార్ గుప్తా అన్నారు. చిరంజీవిని పద్మ విభూషణ్ అవార్డుకు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసి సత్కరించడం అభిమానులు అందరకి పండుగరోజు అని అన్నారు. కృషితో నాస్తి దుర్భిక్షం అన్న పదానికి చిరంజీవి నిలువెత్తు నిదర్శనం అని నిరూపించారన్నారు. రానున్న రోజుల్లో సినీ రంగంతో పాటుగా సేవా రంగంలో మరిన్ని అవార్డులను రివార్డులను సొంతం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ పద్మ విభూషణ్ పొందిన చిరంజీవికి శుభాకాంక్షలు తెలియజేశారు.

మేధావుల ఆలోచన నుంచి భారత రాజ్యాంగం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద
- పలు ప్రాంతాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ 131 డివిజన్ గణేష్ నగర్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బానిసత్వం, అసమానతల నుండి భారతదేశాన్ని విముక్తి పరచాలని ఎందరో మేధావుల ఆలోచన నుంచి రూపొందించిందే భారత రాజ్యాంగమన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి, వారి హక్కుల సాధన కోసం అందరూ త్యాగ మూర్తుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఫలాలు అన్నారు. మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింహారెడ్డి, కాలనీవాసులు యాదగిరి, దుర్గారావు, రత్నాకర్ రావు, లింగం, మురళి గౌడ్, భాస్కర్, మనం శ్రీను, చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.



సుభాష్ నగర్ 130 డివిజన్‌లో గల వివిధ బస్తీలలో కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. హేమలత సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, శివ గౌడ్, విజయ్, రాజుగౌడ్ జహంగీర్, నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలను మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ వి.నరసింహ, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ చెవ్వ కష్ణ పాల్గొని జెండా ఎగరవేశారు.చిన్నారులు దేశభక్తితో కూడిన నత్య ప్రదర్శనలు చూసి వారిలోని దేశభక్తిని మెచ్చుకున్నారు క్రమశిక్షణకు దేశభక్తికి మారుపేరైన భారతదేశం ఔన్నత్యాన్ని చాటే విధంగా విద్యార్థులు ఎదగాలని వారు సూచించారు టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి.కోటి రెడ్డి ,అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సూర రవిచంద్ర రెడ్డి, టి.దీప్తి రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



మహాత్ముల ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సుభాష్ నగర్ లోని వివేకానంద విద్యా మందిర్ పాఠశాల ఆవరణలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కరెస్పాండెంట్ ఎం సునీత, వైస్ ప్రిన్సిపాల్ లత తదితరులు పాల్గొన్నారు



ఎందరో మహనీయుల పోరాటంతో భారతావనికి స్వాతంత్ర్యం వచ్చిందని జేసీఎస్ సంస్థల అధినేత మున్నంగి కిరణ్ రెడ్డి అన్నారు. సుభాష్ నగర్ లోని హ్యాపీ లెర్నింగ్ ప్లే స్కూల్లో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాల డైరెక్టర్ హరిదేవ్ సింగ్, అమత్ సింగ్, పల్లాసింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట : నేటితరం విద్యార్థులు మహనీయుల అడుగుజాడల్లో నడవాలని బాపూజీ హై స్కూల్ చైర్మెన్ కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు అన్నారు. శుక్రవారం వెంకటేశ్వర నగర్ లోని బాపూజీ హై స్కూల్ గ్రౌండ్స్ లో మువ్వన్నెల జెండాను ఉపాధ్యాయులు,విద్యార్థులు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు దిక్సూచి నేటి విద్యార్థులేనని తెలిపారు.అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరింపజేశాయి. ఉపాధ్యాయులు,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేటి విద్యార్థుల పైనే రేపటి దేశ భవిత ఆధారపడి ఉందని ఆ దిశగా విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్



కొలుకుల జగన్ అన్నారు. డివిజన్ పరిధి మగ్దూంనగర్ లోని చైతన్య విద్యా నికేతన్ హై స్కూల్ లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఆయనతోపాటు మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు, ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, పాఠశాల చైర్మన్,కరెస్పాండెంట్ శివరాత్రి యాదగిరితో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు.గత సంవత్సరం డిసెంబర్ 20 వ తేదీన జరిగిన మండల స్థాయిలో కబడ్డీ పోటీలో రన్నర్స్ ట్రోఫీని గెలుచుకున్న విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి ట్రోఫీని అందజేశారు. అనంతరం విద్యార్థులు



ప్రదర్శించిన పలు రకాల విన్యాసాలు,వారి తల్లిదండ్రుల తోపాటు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ శివరాత్రి సాయితేజ, డైరెక్టర్లు శివరాత్రి మంగాదేవి, డాక్టర్ శివరాత్రి శతివిద్య, శివరాత్రి నిఖిల్, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దుండిగల్ : మైసమ్మ గూడలోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా కళాశాల చైర్మన్ టి. బాల రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా,కె.శ్రీలత గణతంత్ర దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల సెక్రటరీ టి.వి రెడ్డి



మాట్లాడుతూ రాజ్యాంగం వాటి విలువలు గురించి వివరించారు. అడ్మినిస్ట్రేటర్ అనురాగ్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎలా ఉండాలి అనేది గురించి వివరించారు. అనంతరం రోజమ్మ హాల్లో విద్యార్థులు అధ్యాపకులు దేశభక్తి ఆటపాటలు నత్యాలతో ఆకట్టుకున్నారు.కళాశాల చైర్మెన్ టి.బాల రెడ్డి, సెక్రటరీ టి.వి రెడ్డి , ప్రిన్సిపాల్ డా.కె.శ్రీలత, అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, పీఆర్‌ఓ రవి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట : రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి, రంగారెడ్డి నగర్ లోగల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సీనియర్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నిజాముద్దీన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ మైనారిటీ విభాగం రాష్ట్ర చైర్మెన్ మొహమ్మద్ అర్షద్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అజీముద్దీన్, మహమ్మద్ గౌస్, హుస్సేన్,సర్దార్,సోహెల్, మక్సుద్, శివ కుమార్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-దుండిగల్

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రగతి యూత్ అసోసియేషన్ 4వ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగాకార్పొరేటర్ సత్యవాణి హాజరై ప్రారంభించారు. ప్రగతినగర్ బతుకమ్మ ఘాట్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి 3వ డివిజన్ కార్పొరేటర్ వెంకట్రామయ్య, 4వ డివిజన్ కార్పొరేటర్ శ్రీరాములు, , 22వ డివిజన్ కార్పొరేటర్ సుజాత పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఉస్మానియా హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం నిరుపేదలకు చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీవీఏ అధ్యక్షుడు రాజేష్, ఉపాధ్యక్షుడు జీవన్, కార్యదర్శి ధనుష్, కోశాధికారి ప్రియాంక, యూత్ సభ్యులు ప్రవీణ్, రత్నసాగర్ , కార్తీక్, రవి, మార్క్స్, ప్రమోద్, విప్లవ, అభినయ్, గాయత్రి, ఐశ్వర్య, భగత్, పత్వి , రక్షిత్, వంశీ, రామ్ చరణ్, మహేశ్వర్, రమ్య తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరించిన పారిశుధ్య కార్మికురాలు

నవతెలంగాణ - కూకట్ పల్లి


ప్రకాశ్ నగర్‌లో పారిశుధ్య కార్మికురాలితో జాతీయ జెండా ఆవిష్కరింపజేసి కార్మికురాలిని గౌరవించుకున్నారు. చేగురి మహేందర్ ఏర్పాటు చేసిన గణతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా పారిశుధ్య కార్మికురాలు లక్ష్మి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి వెల్నెస్ క్లబ్స్ సభ్యులు, ప్రకాష్ నగర్ వాసులు నరస్ రాజు, దుర్గా రాజ్, ప్రకాశ్, బచ్చలి రవి, బాను, మహేష్ అరిఫ్, కైఫ్ తదితరులు పాల్గొన్నారు.



ఓల్డ్ బోయిన్ పల్లిలో గణతంత్ర వేడుకలు

నవతెలంగాణ - బాలానగర్

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో శుక్రవారం పార్టీ కార్యాలయంలో, జీహెచ్ఎంసీ వార్డ్ ఆఫీస్, ఆర్ఆర్ నగర్, సమతా నగర్. ఎంకేఆర్ స్కూల్ పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై తివర్ణ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రే జంగయ్య, బల్వంత్ రెడ్డి, మాక్కల నర్సింగరావు, ఏనుగుల తిరుపతి, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ బాయ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.



మదర్ ఆఫ్ డెమోక్రసీ థీమ్‌తో రెసోనెన్స్ విద్యార్థినుల మానవహారం

నవతెలంగాణ-దుండిగల్

రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను దుండిగల్ క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'మదర్ ఆఫ్ డెమోక్రసీ' థీమ్ తో విద్యార్థినులు భారతదేశ మ్యాప్ ఆకారంలో మానవహారంగా ఏర్పడ్డారు. ఇది అతిపెద్ద మానవహారం. 75 మీటర్ల పొడవు గల భారతదేశ జెండాతో కవాతు నిర్వహించారు. ఈ కవాతులో విద్యార్థులతో పాటు ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయం వ్యవస్థాపకులు, మోటివేషనల్ స్పీకర్ భారతీయం సత్యవాణి, రెసోనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయం సత్యవాణి మాట్లాడుతూ 75 మీటర్ల భారత జెండాతో కవాతు చేస్తూ వినూత్న రీతిలో గణతంత్ర దినోత్సవాన్ని జరిపిన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం 2024 థీములు.. 'వికాస్ భారత్' (అభివద్ధి చెందిన భారతదేశం), 'భారత్- లోక్ తంత్ర కి మాతక' (భారతదేశం - ప్రజాస్వామ్యానికి తల్లి) ఈ గణతంత్ర దినోత్సవ పెరేడ్‌లో మహిళా కేంద్రీకత - త్రి - సేవలను చేర్చడం ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని సూచిస్తుందని తెలిపారు.

'మహిళలు వారిలోని ప్రతిభను వెలికి తీయాలి'



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళలు వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు పొందుతారని బీఆర్ఎస్ రంగారెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు, ఆదర్శనగర్ హౌసింగ్ బిల్డింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య అన్నారు. డివిజన్ పరిధి ఆదర్శనగర్‌లోని సొసైటీ కార్యాలయ ఆవరణలో సొసైటీ సభ్యులు,కాలనీవాసులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగేళి ముగ్గుల పోటీలతో పాటు పలు క్రీడలకు సంబంధించి విజేతలుగా నిలిచిన వారికి సొసైటీ గ్రౌండ్స్ లో బహుమతులు ఆయనతోపాటు సొసైటీ సభ్యులు అందజేశారు. సొసైటీ డైరెక్టర్లు ఎం.దుర్గా, వి.అంజనేయులు, కె.నాగ భూషణం, నాగదేశి రవికుమార్, పివిఎల్.నాంచారమ్మ, ఎన్.చంద్ర శేఖర్, స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షులు కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు నాగేష్, కార్యదర్శి నారాయణ గౌడ్, మహిళా నాయకురాళ్ళు దుర్గభవాని, జనాభాయి, నాయకులు కొండా శ్రీనివాస్, జె.శ్రీనివాస్, శ్రీధర్, వాసు పాల్గొన్నారు

పాఠ్యపుస్తకాలలో రాజ్యాంగ పీఠికను చేర్చాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

నవతెలంగాణ-బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని రాజుకాలని బుసీడబ్ల్యూ అడ్డాలో భవన నిర్మాణ కార్మికులు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ విలువలు, లక్ష్యాలు విద్యార్థులకు, ప్రజలకు చైతన్యం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. పాఠ్య పుస్తకాలలో రాజ్యాంగ పీఠికను చేర్చాలని డిమాండ్ చేశారు. దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్నారు. ఫిబ్రవరి 16న గ్రామీణ (భారత్ బంద్) బంద్‌ను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీడబ్ల్యు యూనియన్ అధ్యక్షుడు బి.ఆనంద్, నాయకులు లాజర్, మోహన్ రావు, మాణిక్యం, యోగేష్, మన్నెం వెంకటేశ్వర్లు, కె.ప్రసాద్,ఎస్ కె. భాష, రాజు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- సీఐటీయూ మండల కన్వీనర్ లక్ష్మణ్


నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



భారత రాజ్యాంగాన్ని లౌకికత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం షాపూర్ నగర్ సీఐటీయూ కార్యాలయం దగ్గర, షాపూర్ నగర్ మార్కెట్ ఆటో స్టాండ్ దగ్గర రైతు బజార్ ముందు సెంట్రింగ్ యూనియన్ అడ్డా దగ్గర, జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత లోడింగ్ అన్ లోడింగ్ హమాలీ యూనియన్ అడ్డా దగ్గర జాతీయ జెండాలను ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతున్నదన్నారు. బి.ఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరాలంటే ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అన్నారు. బీజేపీ ప్రభుత్వం పాఠ్యాంశాలలో మహనీయుల చరిత్రలు తీసివేయడం సమంజసం కాదన్నారు .స్వాతంత్ర ఉద్యమంలో పాత్ర లేనటువంటి వారి చరిత్రలను స్వాతంత్ర ఉద్యమకారులుగా వక్రీకరించి పాఠ్యాంశంలో చూపించడం సిగ్గుచేటన్నారు. ప్రశ్నిస్తున్న కవులు రచయితలు ప్రజా స్వామిక వాదుల పైన జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన కర్తవ్యం ప్రతీ ఒక్క పౌరుడు తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జి. వెంకన్న , పి.అంజయ్య, ఈ. దేవదానం, ఆర్. స్వాతి, మల్లారెడ్డి, ఖలీల్ శ్రీనివాస్, కృష్ణ, కరుణాకర్, భాష అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .



అల్లాపూర్ డివిజన్ గణేశ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.

కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు వివిధ ప్రాంతాల లో జెండా ఆవిష్కరించి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకంక్షలు తెలిపారు .

కూకట్ పల్లి నియోజకవర్గ వివిధ డివిజన్లలో కాంగ్రెస్ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు లు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్దార్ నగర్ అల్లాపూర్ డివిజన్‌కు చెందిన 100 మంది ముస్లిం కుటుంబాలకు చెందిన సోదరులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ,బి బ్లాక్ ప్రెసెంట్ తూము వేణు, తూమ సంతోష్, వివిధ డివిజన్ ప్రెసిడెంట్‌లు రమేష్, ప్రవీణ్, నరసింహ యాదవ్, కష్ణ రాజ్ పుత్, మధు గౌడ్, మల్లికార్జున యాదవ్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



జేఎన్‌టీయూలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ




జేఎన్‌టీయూ ఆవరణలో గణ తంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకల్లో యూనివర్సిటీ రిజిస్టర్ డా. మంజూరు హుసేన్ రెక్టర్, డా. గోవర్ధన్ కాలేజీ యూనివర్సిటీ చెందిన పలువురు ప్రొఫెసర్లు అధికారులు, అన్ని డిపార్ట్మెంట్ ల టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగస్తులు పలువురు పొరుగు సేవ ఉద్యోగులు పాల్గొన్నారు. పతకావిష్కరణ అనంతరం యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డా.కట్టా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలల్లో యూనివర్సిటీ అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని, అనేక సందర్భాల్లో మనం చాలా ముందు ఉన్నామన్నారు.

సీపీఐ(ఎం) కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నేరేడ్ మెట్



మల్కాజిగిరి సీపీఐ(ఎం), సీఐటీయూ కార్యాలయంలో గుంటి లక్ష్మణ్ అధ్యక్షతన జాతీయ జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించినట్టు సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు తెలియజేశారు. జాతీయ జెండాను సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శి ఎం.కపా సాగర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మనువాదం పేరుతో కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ మతోన్మాదం పేరుతో పాలన కొనసాగిస్తున్నదని విమర్శిం చారు. ఇది భారత రాజ్యాంగానికి విరుద్ధమ న్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ(ఎం) సీనియర్ నాయ కుడు పి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలు చేస్తూ మనువాదాన్ని ముందుకు తీసుకొచ్చి ఆధునిక భారతదేశంలో ఆదిమ సమాజం వైపు తీసుకెళుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ నాయ కులు బి. కొండల్, మూడవత్ కృష్ణమ్మ, డీవైఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, కేవీపీఎస్ నాయకులు గుంటి లక్ష్మణ్,ట్రేడ్ యూనియన్ సీనియర్ నాయకులు సూర్య కుమార్, ప్రదీప్ దాస్ గుప్తా భవన నిర్మాణ. కార్మికులు భూమయ్య, సీతారాం నాయక్, రాజు, గణేష్, వెంకటేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్‌లోని ఐసీసీసీ బిల్డింగ్‌లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సీపీ జే.పరిమళ, డీసీపీలు పుష్ప, సురేందర్ రెడ్డి,రాథేష్ మురళి,శ్వేతతోపాటు ఎస్.సుధారాణి, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

విజ్ఞాన భారతి హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



మల్లాపూర్‌లోని శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీ విజ్ఞాన భారతి హై స్కూల్‌లో శుక్రవారం గణ తంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా రకరకాల దేశభక్తి గేయాలు, నృత్యాలతో విద్యార్థులు అలరించారు. 70 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించి అందరినీ అబ్బుర పరిచారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ పద్దిటి బుచ్చిరెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నది.

వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బసవతారకంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బంజారాహిల్స్



బంజారాహిల్స్‌లో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిలో 75వ గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్టు బోర్డు సభ్యులు, జెయస్ఆర్ ప్రసాద్ జెండాను ఎగురవేసి చిన్న పిల్లల చేత ఆలపించిన గీతాలాపన వందనాన్ని స్వీక రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు నెహ్రూ, వల్లభ్‌భాయి పటేల్, సుభాష్ చంద్ర బోస్, అంబేద్కర్ వంటి నాయకుల త్యాగల ఫలి తమే మనకు స్వాతంత్ర్యవం వచ్చిందన్నారు. అనంతరం వారుచేసిన సేవలను కొనియాడారు.ఎన్ని భేదాలున్నా అందరికీ సమాన హక్కులు కలిపించిన రాజ్యాంగం ఏర్ప డడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీఈఓ కె.కృష్ణయ్య, ఎండి,డా. టీయస్.రావు, ఎంఎస్, డా.ఫణికోటేశ్వరరావు, ఆసో సియేట్ డైరెక్టర్, అకడమిక్స్ యాడ్‌లైఫ్, డా.కల్పనా రఘునాద్, హెడ్, సోషల్ వర్కర్స్ విభాగం, హరితలతో పాటూ పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, నర్సింగ్ కళాశాల, స్కూలు విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆస్టర్ ప్రైమ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

డివిజన్ పరిధిలో ఆస్టర్‌ప్రైమ్‌లో ఆస్పత్రిలో ఘనంగా 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుక లను ఘనంగా నిర్వహించారు. అమీర్‌పేట ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో (ఛీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీ సెస్) డా.షేక్ సర్దార్, జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ ఆస్టర్ డీఎం హెల్త్ కేర్‌లో భాగమైన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి నగరంలోని ప్రజలకు అత్యున్నత శ్రేణివైద్య సేవలను అందించడంలో ఎంతో ముందంజలో ఉందని వివరించారు. రోగులకు ఆధునిక చికిత్సను అందించే సమయంలో వారి పట్ల ఎంతో ప్రేమ, ఆదరణతో కూడిన సేవలను అందించడమే లక్ష్యంగా సిబ్బంది సాగాలని సూచించారు. ఆస్పత్రిలో మరిన్ని సదు పాయాలను, సేవలను అందుబాటులోనికి తీసుకొచ్చి సంస్థను హైదరా బాదులో అగ్రగామి ఈ ఆస్పత్రిని నిలబెడుతామనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కార్యక్రమంలో ఆస్టర్ డియం హెల్త్ కేర్ వ్యవస్థాపకుడు డా ఆజాద్ మూపెన్ సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో, ఫైనాన్స్ విభాగాధిపతి, ప్రశాంత్, మేనేజర్,హెచ్ ఆర్,వై సుధ, ఛీప్ సెక్యూరిటీ ఆఫీ సర్, నజీర్‌ఖాన్, పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

గద్దర్ విగ్రహావిష్కరణకు అడ్డంకులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- ఓయూ విద్యార్థి సంఘాలు

నవతెలంగాణ-ఓయూ



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రపురం మండలం తెల్లా పూర్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేస్తున్న ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహావిష్కరణకు అడ్డంకులు సృష్టిస్తున్న హెచ్ఎండిఏ, పోలీసు పోలీసులపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకొని విగ్రహా విష్కరణ జరిగే విధంగా చూడాలని ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ విద్యార్థి సంఘాలు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న భూమిలో ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని. ఆ తీర్మానం మేరకు గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయటానికి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఆ క్రమంలో కొంతమంది గద్దర్ అంటే గిట్టని వ్యక్తులు హెచ్ఎండిఏ అధికారులు, పోలీసులు గద్దర్ విగ్రహావిష్క రణను అడ్డుకుంటున్నారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని విగ్రహావిష్కరణను జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మీడియా సమా వేశంలో విద్యార్థి సంఘాల నాయకులు నెల్లిసత్య, నామ సైదులు, లెనిన్, దివాకర్, నాగేందర్, సునీల్, రాఘవేందర్, బసవరాజు, వెంకటేష్, రణదిర్, వీరన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తి గీతాలతో మారుమోగిన లష్కర్ పురవీధులు



నవతెలంగాణ-బేగంపేట

భారత్ మాతాకీ జై, ఈస్ట్ అర్ వెస్ట్ ఇండియా ఈజ్ బెస్ట్, జై శ్రీ రామ్ అనే నినాదాలతో, దేశ భక్తి గీతాలతో లష్కర్ పురవీధులు మారుమ్రోగాయి. సికింద్రాబాద్ కొత్త ఎల్లయ్య హై స్కూల్, మక్తల ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం 900 అడుగుల భారీ మువ్వన్నెల పతాకాన్ని ర్యాలీగా ఊరేగించారు. ఈ కార్యక్రమాన్ని మాజీమంత్రి, సనత్ నగర్ శాసన సభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. వివిధ వేశధారణల్లో ఉన్న చిన్నారులను పలక రించి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, అత్తెల్లి మల్లిఖార్జున గౌడ్, మక్తల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జలందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పలువురు తదితర వేషాలతో చిన్నారులు జాతీయ సమైక్యత, సమగ్రత, ఆధ్యాత్మిక చింతనలను ప్రతిభింబించారు.

పోలీసులు పౌర సేవకు పునరంకితం కావాలి





- శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేయాలి : సీపీ సుధీర్ బాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో

శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీ సుధీర్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందికి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.సీపీ మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ పరిషత్ సభ్యులు భారత రాజ్యాంగానికి సంపూర్ణతను తీసుకురావడంలో పోషించిన పాత్రను గుర్తుచేశారు. దేశ స్వాతంత్ర్య విశిష్టతను వివరించి, స్వాతంత్ర్య సమరయోధుల కృషిని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చెమట, రక్తంతో సాకారమైన స్వతంత్ర దేశం, గణతంత్ర దేశంగా చక్కటి పరిపాలనతో అభివృద్ధి చెందడంలో రాజ్యాంగం ప్రముఖ పాత్ర పోషిస్తుందని కమిషనర్ తెలిపారు. దేశంలో అన్ని రకాల వివక్షలూ రూపుమాపి, ప్రజలందరికీ సమానంగా హక్కులు కల్పించి, విభిన్న ప్రాంతాల, సంస్కృతుల ప్రజలను ఏకతాటిపైకి తెచ్చిన గొప్పదనం భారత రాజ్యాంగానిదే అని కమిషనర్ పేర్కొన్నారు. వెనకపడిన తరగతుల ప్రజలకు, వివిధ రకాలుగా వివక్షకు, అణచివేతకు గురయిన వర్గాలను అభివద్ధి పథంలోకి తీసుకురావడంలో రాజ్యాంగం పోషిస్తున్న పాత్రను సీపీ గుర్తు చేశారు. పోలీసులు అందరూ కలసికట్టుగా ఒక కుటుంబంలా పని చేయాలని సిబ్బందిని ఉద్దేశించి సీపీ సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమిష్టి కృషితోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించడంలో రాచకొండ పోలీసులు చేస్తున్న కృషిని అభినందించి, ప్రజలకు సేవ చేసేందుకు సిబ్బంది పునరంకితం కావాలని సూచించారు. తమ బాధ్యతలు నిర్వర్తిస్తూ స్వాతంత్ర్య సమరయోధులు, పోలీసు అమరవీరుల అమర త్యాగాలను స్మరించుకోవాలని సిబ్బందికి సీపీ సూచించారు. ఈ వేడుకల్లో రాచకొండ పోలీస్ కమిషనరేట్ సీపీ జీ. సుధీర్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిర, అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ రెడ్డితోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్ పరిధిలో 75వగణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని బంజారాహిల్స్ డివిజన్ బీటీ నగర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవి ష్కరించిన ఆవిష్కరించారు.



బంజారాహిల్స్ కమలాపురీ కాలనీలో ఇండియన్ బ్లూమ్స్‌హై స్కూల్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలనూ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వ్యవస్థాపకులు ప్రిన్సిపల్ కరస్పాండెంట్ నారాయణ ఆధ్వర్యంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి గీతలాపనాతో వందనం చేశారు.ఆటల పోటీల్లో సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్



ఉద్యమకారుడు, ఆర్టీసీ కార్మిక నాయకుడు డాక్టర్ బొట్టు ప్రభాకర్ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్ర వారం జూబ్లీబస్టాండ్ ఆవరణలో, మారేడ్‌పల్లి. భూషరెడ్డిలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. మిఠాయిలను పంపిణీ చేశారు.



గణతంత్ర దినోత్సవం సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ న్యూబోయినపల్లి, కడక్పుర, బోయినపల్లి చౌరస్తా, నేతాజీనగర్ పెద్దతోకట్ట, చిన్న తోకట్ట, బాపూజీనగర్ పలు బస్తీలు కాలనీలలో, పలు డివిజన్లలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరి ంచారు. అనంతరం చిన్నారులకు చాక్లెట్లు, బిస్కుట్స్‌ను పంపిణీ చేశారు
నవతెలంగాణ-కంటోన్మెంట్



గణతంత్ర దినోత్సవం సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం, హనుమాన్ నగర్, తార్నాక డివిజన్‌లోని పలు ప్రాంతాలలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి , బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతెశోభన్‌రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వారితోపాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్ట సీపీఐ(ఎం) కార్యాలయం ఎదుట..



అడ్డగుట్టలో 75వ, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సీపీఎం పార్టీ కార్యా లయం ఎదుట, సీపీఎం నాయకులు అజయ్‌బాబు గోపాల్‌లు హాజరై జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం దేశం, సంపద, వనరులను కొంతమందికి అప్పనంగా కట్టబెడుతున్నదన్నారు. పేదల ఆస్తు లు కాజేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని వెంటనే ఇంటికి పంపితే తప్పతప్ప ప్రజలను మేలు జరిగే పరిస్థితి లేదన్నారు. అవినీతి లేని రాజ్యం ఏర్పడాలని సీపీఎం పార్టీ కోరుతున్నదని, అది ప్రజా పోరాటం వల్ల సాధ్యమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



అన్ని వర్గాలకు సమన్యాయం జరిగినప్పుడే దేశానికి స్వాతంత్రం లభించిన నిజమైన సార్థకత లభిస్తుందని సికింద్రాబాద్ ఎంఎల్ఏ, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్‌లో 75వ, గణతంత్ర దిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సితా ఫలమండీలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ జాతీయ పతకాన్ని ఆవిష్క రించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ సామల హేమ, యువ నేత రామేశ్వర్ గౌడ్ తో పాటు సితాఫల మండీ ఆస్పత్రి వైద్యాధికారులు, బీఆర్ఎస్‌నేతలు పాల్గొన్నారు.
నవతెలంగాణ-ఓయూ



బంజారాహిల్స్‌రోడ్ నంబర్ 12లోని అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాన్ని ఆయన ఆవిష్కరించి, ఏసీబీ కార్యాలయంలో పని చేస్తున్న అధికారులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్



యూసుఫ్‌గూడా బస్తీలోలో గణతంత్ర వేడుకను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు.



శ్రీకృష్ణనగర్ బి-బ్లాక్ కాలనీ ఆంటీ టిఫిన్ సెంటర్లలో నంద కిషోర్ ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవాన్ని నిర్వమించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, నవీన్ యాదవ్. జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.
నవతెలంగాణ-జూబ్లీహిల్స్



రాంగోపాల్‌పేట డివిజన్‌లో రాజస్థాన్ సేవసంఘటన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సేవ సంఘటన్ అధ్యక్షులు హరికిషన్ బంగ్, జగదీష్ ధరక్, జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ హెహామ్ ముందర, రామ్ కిషన్ ముదాని, గోపాల్ బందేవా గోవింద్ మడి సండే తదితరులు జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.
నవతెలంగాణ-బేగంపేట





జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని వెంగళరావు నగర్ డివిజన్ మధురానగర్‌లోని అయ్యప్ప గ్రౌండ్‌లో, గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నవీన్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్‌లోని ప్రభుత్వ పాఠశా లలో స్థానిక నాయకులతో పాల్గొని ఎన్‌సీసీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.
నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఆర్టీఏ ఆఫీస్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జేటీసీ మాట్లాడుతూ ఎందరో మహానీయులు చేసిన త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం లభించినదని, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన రూపొందించిన భారత రాజ్యాంగం జనవరి 26, 1950 అమలులోకి వచ్చిన నాటి నుంచి మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు వినియోగదారులకు సేవలు అందించే విషయంలో నిబద్ధతతో వ్యవహరించాలని జేటీసీ కోరారు.

రాజ్యంగంపై అవగాహన అవసరం



ఈఎస్‌సీఐలో గణతంత్ర దినోత్సవ వేడుక

నవతెలంగాణ-సిటీబ్యూరో

75వ గణతంత్ర దినోత్సవాన్ని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్‌సీఐ)లో ఘనంగా నిర్వహించారు. గచ్చిబౌలీలోని ఈఎస్‌సీఐలో డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఎస్.లక్ష్మీకాంతరావు సభకు ఘనస్వాగతం పలికారు. డాక్టర్ రామేశ్వర్‌రావు మాట్లాడారు. ప్రతి ఒక్కరు రాజ్యంగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. భారత రాజ్యాంగం యొక్క ముసాయిదా రూపకల్పనతో పాటు దాన్ని ఆమోదించడంలో భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఛైర్మన్‌గా కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు.ప్రతి పౌరుడుదేశానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాజ్యాంగంలోపౌరులహక్కులు, బాధ్యతలు తెలుసుకో వాలన్నారు. అది మన దేశపురోగతికి దోహదపడుతుం దన్నారు. వేడుకల్లో భాగంగా, ఈఎస్‌సీఐలో అత్యాధునిక సౌకర్యాలతో నూతనంగా పునరుద్ధరించిన కంప్యూటర్ ల్యాబ్ కమ్ క్లాస్‌రూమ్‌ను డైరెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చిన్నారులకు చాక్లెట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమాలో పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ స్కూల్ ప్రిన్సి

'టీఎస్‌పీడీసీఎల్'లో గణతంత్ర దితోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కారక్రమానికి సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. సంస్థ ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎండీ మాట్లాడుతూ.. నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటూ విద్యుత్ వినియోగదారులకు మరింతగా మెరుగైన సేవలు అందించేలా ప్రతి ఒక్కరూ పట్టుదలతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్‌లు టి.శ్రీనివాస్, జె.శ్రీనివాస రెడ్డి, కె.రాములు, జి.పర్వతం, మదన్ మోహన్ రావు, ఎస్.స్వామి రెడ్డి, జి.గోపాల్, శ్యామ్ బాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





బాలాపూర్ మండలం జిల్లెలగూడలోని గాయత్రి నగర్‌లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం | జనవరి 27, 2024 | www.navatelangana.com



వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓల్డ్ రామంతాపూర్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వర్‌రావు, వల్ల బాబురావుతోపాటు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

కలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకులు



- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ కలెక్టరేట్‌లో బుధవారం 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అంతకుముందు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని అధికారులకు, ఉద్యోగుల కు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మధుర నగర్‌లోని శిశు విహార్ చిన్నారులు, చిల్డ్రన్ హోమ్ చిన్నారులు, జామై ఉస్మానియా హై స్కూల్, విశాల బజార్ హై స్కూల్, మలక్‌పేట్ హై స్కూల్, మెహబూబియా హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శిం చిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింప జేశాయి. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించి న జిల్లా అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ హబ్‌తో అల్మా కాలేజ్ భాగస్వామ్యం

- కేవలం ఇలా వెళ్లేవారి కోసం ప్రత్యేక కోర్సులు
- మిషిగన్‌లోని ప్రముఖ విద్యాసంస్థ ఆఫర్లు
- ప్రకటించిన అల్మా వైస్ ప్రెసిడెంట్ విక్టర్ ఫించ్

నవతెలంగాణ-సిటీబ్యూరో



యూనివర్సిటీ హబ్‌తో తాము ప్రత్యేక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్టు అమెరికా లోని ప్రసిద్ధ ప్రయివేటు విద్యా సంస్థ అయిన అల్మా కాలేజ్ ప్రకటిం చింది. అల్మా కాలేజ్ వివిధ రంగాల్లో వైవిధ్యమైన అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తుంది. యూనివర్సిటీ హబ్ భాగస్వామ్యాన్ని ప్రకటిస్తున్న సందర్భంగా అల్మా కాలేజ్ ప్రవేశాల విభాగం వైస్ ప్రెసిడెంట్ విక్టర్ ఫించ్ మాట్లాడుతూ 'అల్మా కాలేజ్‌లో విద్యార్థులు ఆర్ట్స్, సైన్సెస్, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ లాంటి వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను అన్వేషించుకోవచ్చు. సమగ్ర విద్య అందించాలన్న సంస్థ నిబద్ధత వల్ల తరగతి గదికే విద్యార్థులు పరిమితం కారు. విద్యార్థి సంస్థలు, క్లబ్బులు, ఆకర్షణీయమైన కార్యకలాపాలతో నిండిన చైతన్యవంతమైన క్యాంపస్ జీవితాన్ని ఇది పెంపొందిస్తుంది' అని చెప్పారు. ప్రతిష్టాత్మకమైన అమెరికా సంస్థల్లో లక్షమంది విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవడంలో విజయ వంతమైన ట్రాక్ రికార్డును ప్రస్తావిస్తూ.. అల్మా కాలేజ్‌లో ప్రవేశాల ప్రక్రియపై యూనివర్సిటీ హబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ అనిల్ పల్లా విశ్వాసం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ హబ్ సేవలన్నీ పూర్తిగా ఉచితమేనని డాక్టర్ పల్లా తెలిపారు. విశ్వవిద్యాలయ ఎంపిక, ప్రయాణ ఏర్పాట్లు, మాస్టర్స్ డిగ్రీ చేయడం వరకు ప్రతి అడుగులోనూ తమ సంస్థ పూర్తి మద్దతు విద్యార్థులకు ఉంటుందన్నారు. అల్మా కాలేజ్‌తో ప్రత్యేక భాగస్వామ్యం ఔత్సాహిక విద్యార్థులకు ప్రతిష్టాత్మక సంస్థలో ప్రవేశం పొందడానికి అసాధారణ అవకాశాన్ని అందిస్తుందని వివరిం చారు. అల్మా కాలేజ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, డీన్ ఆఫ్ గ్రాడ్యుయేట్ స్టడీస్ టిమ్ పిన్నో, యూనివర్సిటీ హబ్ ప్రతినిధి రవిప్రకాష్ మాట్లాడారు.

IN THE COURT OF THE HON'BLE XXIV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
L.A.O.P. No. 2248 OF 2014

BETWEEN:
Special Dy. Collector, Land Acquisition Officer GHMC, Hyderabad ... Petitioner
AND
Nawab Mir Barkat Ali Khan Bahadur @ Prince Mukarram Jah Bahadur ... Respondent

To,
Nawab Mir Barkat Ali Khan Bahadur @ Prince Mukarram Jah Bahadur S/o. Late Price Azam Jah Bahadur, aged; 79 years,rep. by his SPA Holder Mir Hasan Ali, S/o. Mir Hussain Ali, Aged: 67 years, R/o. Plot No.31, H.No.8-2-684/3/K/31, Kaushik Society, Road No.12, Banjara Hills, Hyderabad.

Please take notice that the above named Petitioner referred your application to Hon'ble Court against the respondent for acquisition of her property under road widening purpose, and the said case stands posted to 08-02-2024 for you appearance either in person or through counsel on 08-02-2024 at 10:30 a.m. before the Hon'ble XXIV Addl. Chief Judge, CCC, Hyderabad, Hon'ble Court, otherwise the matter will be decided exparte in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
M/s **D. Jagdeeshwar Rao**
(Govt. Pleader)



టీచర్ల క్రికెట్ టోర్నమెంట్ విజేత హెచ్‌పీఎం జట్టు

- క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముబిన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలోని జాహనుమా బాయ్స్ టౌన్ క్రికెట్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవాల వేడుకలను పురస్కరించి శుక్రవారం హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టీచర్ల క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌లను బహదూరపూర ఎమ్మెల్యే ముబిన్ ప్రారంభించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్లంతా క్రికెట్ టోర్నమెంట్ ఆడడం ఎంతో బాగుందని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఆరు జట్లు(హెచ్‌పీఎం, ఎంఎంసీసీ, హెచ్‌టీసీటీ, ఐసీసీ, టీసీఎల్, ఆర్‌సీసీ) మధ్య పోటీలు జరిగాయి. ఇందులో హెచ్‌పీఎం, ఎంఎంసీసీ జట్లు ఫైనల్‌కు చేరగా.. హెచ్‌పీఎం జట్టు విజేతగా నిలిచింది. మొదటగా బ్యాటింగ్ ఆడిన ఎంఎంసీసీ జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 122 పరుగులు నమోదు చేయగా.. హెచ్‌పీఎం జట్టు 15 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 125 పరుగులు నమోదు చేసి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎస్. రవి(హెచ్‌పీఎం), బెస్ట్ బౌలర్‌గా విట్టల్(హెచ్‌పీఎం), బెస్ట్ బ్యాట్స్‌మెన్, ప్లేయర్ ఆఫ్ టోర్నమెంట్‌గా మాజీద్ ఇక్బాల్(ఐసీసీ) నిలిచారు.



ఖైరతాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ట్రాన్స్‌పోర్ట్ భవన్‌లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణాశాఖ కమిషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాష్ విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జేటీసీలతో కలిసి డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగమూర్తుల ఆదర్శాలను, విలువలను గౌరవించడం, వాటిని అచరించడం మన కర్తవ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేటీసీలు జె.పాండురంగ నాయక్, జె.మమతా ప్రసాద్, సి.రమేష్, ఆర్టీవో ఎల్.రాంచందర్, ఎంవీఐలు శ్రీనుబాబు, సాయికృష్ణ, మల్లిఖార్జున్‌రెడ్డి, ఏఎంవీఐలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కేసు నమోదు

- ప్లాట్లు కబ్జా చేశారని ఐటీసీ పోలీసు స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు
- అక్రమ కేసు బనాయించారు : ఎమ్మెల్యే పల్లా

నవతెలంగాణ-ఘట్కేసర్

ప్లాట్ల కబ్జాకు పాల్పడ్డారంటూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు అతడి భార్య, మరో వ్యక్తి మధుకర్‌రెడ్డిలపై ఫిర్యాదు రావడంతో పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. సీఐ బీ. రాజువర్మ తెలిపిన వివరాల ప్రకారం..పీర్జాదిగూడ కార్పొరేషన్, బుద్దానగర్‌కు చెందిన ముచ్చర్ల రాధికతో పాటు మరో 8 మందికి ఘట్కేసర్ మండలం, వెంకటాపూర్ రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 796లో 150 గజాల చొప్పున ప్లాట్లు ఉన్నాయి. అయితే వారు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు అతని భార్య, అలాగే గాయత్రి ఎడ్యుకేషన్ సొసైటీ ప్రతినిధి మధుకర్‌రెడ్డిలు రాధిక ప్లాటుతో పాటు మరో 8 మంది ప్లాట్లను కబ్జా చేసి ప్రహరిగోడను నిర్మించినట్టు పోచారం ఐటీసీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పలు సెక్షన్లపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

ఆధారాలు లేకుండా అక్రమ కేసు బనాయింపు : పల్లా రాజేశ్వర్ రెడ్డి

ఎటువంటి ఆధారాలు లేకుండా తనపై, తన భార్య పై అక్రమ కేసు బనాయించారని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. తాను కాని, తన భార్య కాని భూముల గురించి ఏనాడూ ఎవరితో గొడవ పడలేదు..బెదిరించలేదు..ఆక్రమించలేదు అన్నారు. కేసు పెట్టేటప్పుడు సంఘటన ఎక్కడ జరిగింది..ఎప్పుడు జరిగింది..ఎవరు ఉన్నారు.. ఆధారాలు ఏమిటనేవి కనీస బాధ్యతగా చూడకుండా కేసు నమోదు చేయడం సరి కాదన్నారు. ఒకవేళ భూమికి సంబంధించిన సమస్య అయితే సివిల్ కోర్టుకు వెళ్లాలని అన్నారు. ఎవరు ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. చట్టం న్యాయం మీద నమ్మకం ఉంది అని అన్నారు. అన్ని రకాల పోరాటం కొనసాగుతుందన్నారు.

IN THE COURT OF THE HON'BLE III. ADDL. JUNIOR CIVIL JUDGE CUM EXCISE MAGISTRATE. AT: SANGAREDDY.
O.S.No. 460 of 2023

Between:
Smt. Pasala Harathi Reptd by P.Vijay Kumar. .. Plaintiff.
AND
Smt. Thumma Chinnamma &another. .. Defendants.

NOTICE

To.
1. Smt. Thumma Chinnamma, Authorized Manager of JMJ REDDYS CONSULTANCY PVT. LTD., R/o. Flat No.5024, H.No.3-5-9, 44 5 th Floor, KUBERA TOWERS, Narayanguda,Himayathnagar, Hyderabad – 500029.
2. Abhishek Reddy, Authorized Agent of JMJ REDDYS CONSULTANCY PVT. LTD.,R/o. Flat No.5024, H.No.3-5-9, 44 5 th Floor, KUBERA TOWERS, Narayanguda,Himayathnagar, Hyderabad – 500029.

Please take notice that plaintiff Smt. Pasala Bala Sravani, W/o. Pasala Vijay Kumar, Reptd by: GPA Holder namely Pasala Vijay Kumar, S/o. Pasala George, R/o.H.No.4-116, Reddypalem Village, Hathnoora Mandal, Sangareddy have filed a suit against you No.1 & 2 for recovery of an amount Rs: 3,00,000/-on the file of Hon'ble III.Addl. Junior Civil Judge Cum Excise J.F.C.M at Sangareddy and the same was posted to Dated: 31-01-2024 for your appearance, therefore you are hereby directed to appear on the above said date at about 10-30 AM before the above mentioned court either in person or through an Advocate, otherwise the matter will be decided against you as per the record available before the court.

//BY ORDER OF THE COURT //
Mohd. Mahboo Ali, Advocate,
Office at # 5-2-64 Jalal Bagh, Advocate, Behind Dist. Court, Main Road, Sangareddy. Sangareddy Cell.No.9394699989.

బహిరంగ ప్రకటన
ఎవరికైతే చెందునో వారికి

మేము సర్వజనులకు దిగువ ప్రకటన ఇవ్వదలిచేమనగా, మా క్లయింట్స్ (1) శ్రీమతి స్నేహ మాదాసు, భర్త. శ్రీ లక్ష్మి కుమార్ చలమల్ల మరియు (2) శ్రీ లక్ష్మి కుమార్ చలమల్ల తండ్రి. శ్రీ వెంకటేశులు చలమల్ల వారిని తదుపరి మా క్లయింట్స్ అనబడును, ఇరువురి నివాసం: పెట్ బషీరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ.

పైనతె మా క్లయింట్స్.15210/ఎంపి2/పిఎల్‌జి/హెచ్ఎండిఎ/2007 తేది:31.01.2022 ఆధారంగా హెచ్ఎండిఏ యొక్క ఫైనల్ లేఅవుట్ ప్రొసీడింగ్స్ ద్వారా కవరుచేయబడిన దేవరయాంజల్ గ్రామం, తూముకుంట మున్సిపాలిటీ, శామీర్‌పేట్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ వద్దగల సర్వే నం.లు 606, 607,625, 626, 627 & 628 లోగల విస్తీర్ణం 393.92 చ.గ.లు తో "జె.బి.గంగస్తాన్" ఫేజ్-2గా పేరుగల ప్రాజెక్ట్‌లో ఖాళీ ప్లాట్ నం.34 (బిఎల్‌టిఏస్-2123101350) లో ల్యాండ్ కొనదలచారు. పిమ్మట షెడ్యూలులో స్పష్టంగా వివరించబడినది దానిని తదుపరి "షెడ్యూలు ఆస్తి"గా పేర్కొనబడుతుంది. దానిని శ్రీ లోకినేని అనిరుధ్ తండ్రి శ్రీ ఎల్. మనోహర్ రావు, వయసు:సుమారు 40 సంవ., వృత్తి: వ్యాపారం, నివాసం: ఫ్లాట్ నం.1, సరస్వతి నగర్ కాలనీ, లోతుకుంట, అల్వాల్, సికింద్రాబాద్-500015 నుండి కొనుగోలుచేయదలచారు మరియు ఈ విషయంలో, సదరు శ్రీ లోకినేని అనిరుధ్‌తో తేది: 20.12.2023 నాటి సేల్ అగ్రిమెంట్ చేసుకొన్నారు.

మా క్లైంయింట్ చేత "షెడ్యూలు ఆస్తి" కొనుగోలుచేయు ప్రతిపాదిత లావాదేవీలలో ఎవరికైనా షెడ్యూలుఆస్తి అంతటిలో లేదా ఏదేని భాగంలో ఏదేని అభ్యంతరాలు, క్లెయింలు లేదా ఏవేని హక్కులు, టైటిల్ లేదా ఆసక్తి కలిగియున్నచో, వారు షెడ్యూలు ఆస్తిపై వారి అభ్యంతరాలు మరియు హక్కుల క్లెయింలు, టైటిల్ లేదా ఆసక్తియొక్క మద్దతు పత్రాలు మరియు మెటీరియల్ చూపుటతోసహా ఈ పెర్టినెంట్ నోటీసు ప్రచురిత ఏడు (7)రోజులలోగా మాకు తెలియజేయ వలెను. ఒక వేళ సదరు ఈ ప్రకటన యొక్క సదరు ఏడు(7)రోజులలోగా ఏదేని అభ్యంతరాలు లేదా క్లెయింలు స్వీకరించబడనిచో, సదరు శ్రీ లోకినేని అనిరుధ్ నుండి షెడ్యూలు ఆస్తి కొనుటతో తదుపరి చర్య మరియు వర్తించు క్లెయిమ్స్ లేదా థర్డ్-పార్టీ హక్కులు ఏదేని వ్యక్తి నుండి లేవని భావించి ముందుకుసాగుతారు.

షెడ్యూలు ఆస్తి

15210/ఎంపి2/పిఎల్‌జి/హెచ్ఎండిఎ/2007తేది: 31.01.2022 ఆధారంగా హెచ్ఎండిఏ యొక్క ఫైనల్ లేఅవుట్ ప్రొసీడింగ్స్ ద్వారా కవరుచేయబడిన తూముకుంట మున్సిపాలిటీ, శామీర్‌పేట్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ వారి పరిధిలో దేవరయాంజాల్ గ్రామం, సర్వే నం.లు 606, 607, 625, 626, 627 & 628 లోగల "జె.బి. గంగస్తాన్" ఫేజ్-2 పేరు మరియు స్టైల్ ప్రాజెక్ట్‌లో ఖాళీ ప్లాట్ నం. 34 (బిఎల్‌టిఏస్-2123101350) లో 393.92చ.గ.లు లేదా 329.31చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో ల్యాండ్ మొత్తం. సరిహద్దులు: ఉత్తరం:ప్లాట్ నం.33; దక్షిణం: పొరుగువారి ల్యాండ్; తూర్పు: ప్లాట్ నం.42; పడమర: 40' వెడల్పు రోడ్డు.

మెసర్స్ చావలి రామానంద్, ఆర్.గోపినాథ్
న్యాయవాదులు, 17-1-388/44,రోడ్ నం.14, శ్రీ లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్,హైదరాబాద్-500059. ఫోన్:+919440054416(మొబైల్)04029704416(ల్యాండ్‌లైన్)
ఇ-మెయిల్:ramanandchavali@live.com

సికింద్రాబాద్ కోర్టులో గణతంత్ర దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ కోర్టులో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఫస్ట్ అడిషనల్ చీఫ్ జడ్జ్ జె జీవన్ కుమార్ , ఎం జాన్సన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత పూజా కార్యక్రమం నిర్వహించిన తర్వాత జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఫస్ట్ అడిషనల్ చీఫ్ జడ్జి కే.స్వప్న రాణి, థర్డ్ సీనియర్ సివిల్ జడ్జి జి. హిమబిందు 11, జూనియర్ సివిల్ జడ్జి నిర్మల ప్రశాంతి కల్పనా జయంతి, కే కిరణ్ కుమార్ తో పాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎల్బీనగర్ కోర్టులో గణతంత్ర వేడుకలు



రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ కోర్టు లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శశిధర్ రెడ్డి బాబాసాహెబ్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ ఫోటోల ముందు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. తర్వాత పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాక ఆవిష్కరణలో శశిధర్ రెడ్డితో పాటు న్యాయమూర్తులు అందరూ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డిస్టిక్ జడ్జి శశిధర్ రెడ్డి, ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు డికొండ రవీందర్ , ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మాధవరెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్‌లో గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓల్డ్ నేరేడ్‌మెట్ అంబేద్కర్ భవన్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముందు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌సీఆర్‌పీ సొసైటీ అధ్యక్షులు పీఎస్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గంగాధరి కృష్ణ , ఎలిమెల జ్ఞానేశ్వర్, జీఎం రమేష్ బాబు, రమేష్, బస్తీ వాసులు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేశారు.

సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సంబురాలు





నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సీపీఐ, ఏఐటీయూసీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమితి తరఫున షాపూర్ నగర్, ఐడీపీఎల్, జగద్గిరిగుట్ట, మక్దుం నగర్,గుబురుగుట్ట ,ఆస్బెస్టాస్ కాలనీ, హెచ్ఏంటీలలో త్రివర్ణపతకాలను ఎగరేశారు. జీడిమెట్ల హమాలి అడ్డ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు , ఐడీపీఎల్ వద్ద ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి ,షాపూర్ నగర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, జగద్గిరిగుట్ట,మక్దుంనగర్‌లో సీపీఐ నియోజక`వర్గ కార్యదర్శి ఉమా మహేష్, హెచ్ఏంటీ వద్ద ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్, జగద్గిరిగుట్ట ఆటో అడ్డ వద్ద ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్‌లు పాల్గొన్నారు. అలాగే సీపీఐ మండల సహాయ కార్యదర్శులు దుర్గయ్య, రాము,ఏఐటీయూసీ అధ్యక్ష,కార్యదర్శి స్వామి, శ్రీనివాస్, మునిసిపల్ అధ్యక్షుడు రాములు, శాఖ కార్యదర్శులు సహదేవ్ రెడ్డి, సుధాకర్, జార్జ్,కార్యవర్గ సభ్యులు కృష్ణ,జగత్రెడ్డి, ఖయుమ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

ఐడీఏ డీపీ పల్లి,ఏజీఎల్ గాగిల్లాపూర్ 11 కె.వి ఫీడర్ మరమ్మత్తుల, విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం ఉదయం 10.00గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు దుర్గా కాలనీ, పోచంపల్లి విలేజ్,సారెగూడెం,మాధవరావు కాలనీ, సాయిబాబా కాలనీ,మల్లన్న దేవాలయం,క్యాలెండర్ లేఅవుట్,ఆల్కహాలిక్ మెటల్ కంపెనీ,మార్స్ కంపెనీ, హెచ్పి పెట్రోల్ బంక్ ఏరియా, ఎమ్ఎల్ఆర్ కళాశాల, ప్రాంతాలలో... అలాగే 11 కె.వి కషి కాలనీ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 2-00 గంటల నుంచి సాయంత్రం 4-00 గంటల వరకు కషి కాలనీ,సూరారం పరిసర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని డిపిపల్లి విద్యుత్ శాఖ ఏఈ సురేందర్ రెడ్డి తెలిపారు. ప్రజలు అంతరాయానికి సహకరించాలని కోరారు.

ఐడీఏ బహదూర్ పల్లి సబ్‌స్టేషన్ 33/11 కెవి ఫీడర్‌లో మరమ్మత్తుల విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం ఉదయం 10.00గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు సాయినాథ్ సొసైటీ ,బహదూర్ పల్లి, గాయత్రీ నగర్, సీఎల్ ఇంజనీరింగ్ ఎక్స్‌ప్రెడ్ కంపెనీ, రాయలోక షోరూం, స్వవింగ్ సెటర్ ప్రయివేటు కంపెనీ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు అంతరాయానికి సహకరించాలని బౌరంపేట్ విద్యుత్ శాఖ ఏఈ బి.సాయి కిరణ్ కోరారు.

హెలెన్ కెల్లర్స్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్ మెట్

నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని హెలెన్ కెల్లర్స్ ఇన్‌స్టిట్యూట్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆ పాఠశాల ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హెలెన్ కెల్లర్స్ ఇన్‌స్టిట్యూట్, విద్యా సంస్థల ఫౌండర్, చైర్మెన్ లయన్ ఉమ్మర్ ఖాన్, విశిష్ట అతిథిగా డా రావనస్ విచ్చేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి లయన్ ఉమ్మర్ ఖాన్ జాతీయ జెండాను ఎగుర వేశారు. చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్ర మం అలరించింది.



కొంపల్లి మున్సిపాలిటీలోని ఉమా మహేశ్వర కాలనీలో స్థానిక స్థానిక కాంగ్రెస్ నాయకులు జెమ్మి దేవేందర్ తదితరులతోకాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. నవతెలంగాణ-దుండిగల్

IN THE COURT OF THE HON'BLE III. ADDL. JUNIOR CIVIL JUDGE CUM EXCISE MAGISTRATE. AT: SANGAREDDY.
O.S.No. 461 of 2023

Between:
Smt. P. Bala Sravani Reptd by P.Vijay Kumar. .. Plaintiff.
AND
Smt. Thumma Chinnamma &another. .. Defendants.

NOTICE

To.
1. Smt. Thumma Chinnamma, Authorized Manager of JMJ REDDYS CONSULTANCY PVT. LTD., R/o. Flat No.5024, H.No.3-5-9, 44 5 th Floor, KUBERA TOWERS, Narayanguda,Himayathnagar, Hyderabad – 500029.
2. Abhishek Reddy, Authorized Agent of JMJ REDDYS CONSULTANCY PVT. LTD.,R/o. Flat No.5024, H.No.3-5-9, 44 5 th Floor, KUBERA TOWERS, Narayanguda,Himayathnagar, Hyderabad – 500029.

Please take notice that plaintiff Smt. Pasala Bala Sravani, W/o. Pasala Vijay Kumar, Reptd by: GPA Holder namely Pasala Vijay Kumar, S/o. Pasala George, R/o.H.No.4-116, Reddypalem Village, Hathnoora Mandal, Sangareddy have filed a suit against you No.1 & 2 for recovery of an amount Rs: 4,50,000/-on the file of Hon'ble III.Addl. Junior Civil Judge Cum Excise J.F.C.M at Sangareddy and the same was posted to Dated: 31-01-2024 for your appearance, therefore you are hereby directed to appear on the above said date at about 10-30 AM before the above mentioned court either in person or through an Advocate, otherwise the matter will be decided against you as per the record available before the court.

//BY ORDER OF THE COURT //
Mohd. Mahboo Ali, Advocate,
Office at # 5-2-64 Jalal Bagh, Advocate, Behind Dist. Court, Main Road, Sangareddy. Sangareddy Cell.No.9394699989.

IN THE COURT OF SENIOR CIVIL JUDGE CHEVELLA, R.R.DIST AT: CHEVELLA.
I.A.NO.245 OF 2020 IN O.S.NO. 143 OF 2012.

Between:
Smt.M.Manjula ...PETITIONER/ PLAINTIFF.
Vs.
H. Pandu Ranga Reddy and others. ...RESPONDENTS /DEFENDANTS.

To,
(R-5) Jupally Infrastructures, Rep. by its Partner Sri.J.Amruth, S/o.J. Vittal Kumar, R/o.K.P.R.Colony, Poppalguda village, Rajendra Nagar Mandal, R.R.Dist,
Sir,

Please take Notice that the above-named Petitioner/Plaintiff has initiated the above Final Decree proceedings in I.A.No.245 of 2020 in OS No. 143 of 2012 before the Senior Civil Judge Chevella by virtue of preliminary Decree dated **11-8-2017** passed by the Hon'ble Court, in respect of suit Schedule described Agricultural lands bearing Sy.No.46/A/2 adm.Ac.0-10 guntas, Sy.No.55 adm.Ac.0-24 guntas (comprising Sy.No.55/A adm.Ac.0-08 guntas, Sy.No.55/AA adm.Ac.0-08 guntas and Sy.No.55/E adm. Ac.0-08 guntas), Sy.No.56 adm. Ac.0-27 guntas (comprising Sy.No.56/A/1 adm.Ac.0-14 guntas and Sy.No.56/A/3 adm.Ac.0-13 guntas), Sy.No.59/A/1 adm.Ac.0-04 guntas, Sy.No.140/A/1 adm.Ac.0-23 guntas and Sy.No.141/A/3 adm. Ac.0-01 guntas total Adm.Ac.2-09 gũntas situated Allawada village, Chevella Mandal, R.R.Dist.In the said proceedings, you are arrayed as Respondent No.5 and the above case is posted **on 30-1-2024** for your appearance.

Therefore make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court **at 10.30.A.M.on 30-1-2024.** Otherwise the matter will be decided in exparte.

(BY ORDER OF THE COURT)
K.Sanjeeva Reddy Advocate.
COUNSEL FOR PETITIONER/PLAINTIFF
H.No.7-2-320/P, Padmasri Hills, Bandiaguda Jagir Village, Under Bandlaguda Jagir Municipal Corporation, Ranga Reddy District, Telanagana State - 500 036. Phone No: 98495 23948.

PUBLIC NOTICE

The General public hereby informed that my client **Sri Medipally Sudharshan, S/o. Medipally Chandrappa,** R/o. H.No. 8-5-131/1/3, Durga Nagar, Mailardevpally, GHMC Rajendranagar Circle, Ranga Reddy District, has entered into Agreement of sale for purchase of bearing Open land on Plot No.3 Part & 4 Part, in Survey No. 13 & 13/EE, admeasuring 135.33 Sq Yards or 113.15 Sq. Mtrs, situated at Jalpally Village, Balapur Mandal, Ranga Reddy dist with it's owner and possessor Mrs. Renu Sree, W/o Raghavendra Kumar, R/o. H.No. 8-8-57, TNGO's, Mailardevpally, GHMC Rajendranagar Circle, Ranga Reddy Districtd, she was acquired the said property from Bidekani Madhu S/o Late Bidakani Galappa represented by his GPA Holder Dharmarpu Apparao S/o Gurumurthy, through a registered Regd Sale deed bearing document No.15409/2021 dated.02-12-2021. My client already paid substantial sale consideration to it's owner. My client intending to complete the sale transaction and also he will obtain Registered Sale Deed from it's owner in respect of said property. If any person or persons have any objections, claims, rights, share and interest in respect of above mentioned property, they may contact under signed within 7 (seven) days with relevant documentary evidences, otherwise my client shall complete sale transaction thereafter no claims will be entertained.

B.SIDDAIAH Advocate,
H.No.5-4-38/2,Bavani Colony, Premavathipet, Rajendranagar, Hyderabad-500030. Ph. 8790416823.

IN THE COURT OF THE HON'BLE XI ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD
E.P.NO.184 OF 2017 IN O.S.NO. 59 OF 2007

Between:
Smt.Anuradha Gupta &Others ...Decree holders
AND
M/s.Kummarasetti Constructions Pvt.Ltd. & Others ...Judgement Debtors

To
Mr.K.Srinivas Rao S/o.Sri K.Krishna Murthy Aged 45 years, Occ: Business, R/o.Plot No.28, Presently residing in Premises No.8-1-405/A/28, Dream Valley, Shaikpet, Hyderabad.

The Decree Holders have filed E.P.No.184 of 2017 on the file of Hon'ble XI Additional Chief Judge, City Civil Court, at Hyderabad against you for execution and registration of Sale Deed in respect of the following E.P.Schedule of Property. The Decree Holders have filed Draft Sale Deed before the Hon'ble Court. The E.P. is posted **on 28-02-2024** for your appearance and objections if any, in respect of Draft Sale Deed. You are therefore required to appear and state objections if any, in respect of Draft Sale Deed in person or through a duly appointed advocate before The Hon'ble XI Additional Chief Judge, City Civil Court, at Hyderabad **on 28-02-2024 at 10:30 AM**, failing which the Hon'ble Court shall proceed to execute the Sale Deed in respect of the E.P. Schedule Property.

//ISSUED UNDER ORDER OF THE COURT//
S/d
M.NARSIMHA REDDY Advocate
M/s.Ganu &Co., Advocates
#201-202, 3-5-874/A Vipanchi Estate, Hyderguda, Hyderabad 500 029

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శనివారం | జనవరి 27, 2024 | www.navatelangana.com



గణతంత్ర దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శశాంక చేతుల మీదుగా శుక్రవారం విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన హయత్ నగర్ ఎక్సైజ్ ఇనిస్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డి, మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి ఉన్నారు. నవతెలంగాణ- హయత్‌నగర్

హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హెూటల్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేను, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి, ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ- బడంగ్ పేట్



ఆకాశంలో రెపరెపలాడిన జాతీయ జెండా



ఓజోన్ హాస్పిటల్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన సీఓఓ శ్రీనివాస్ రావు, డైరెక్టర్ మధుసూధన్ రెడ్డి, డాక్టర్ మనోహర్ రెడ్డి, డాక్టర్ సురేష్ హాస్పిటల్ సిబ్బంది..



తొర్రూర్ వార్డు కార్యాలయంలో జెండా ఎగురేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి..
నవతెలంగాణ-తుర్కయంజాల్



నవతెలంగాణ - చాంద్రాయణగుట్ట
గౌలిపుర డివిజన్‌లో జెండా ఎగురేసిన డివిజన్ అధ్యక్షులు సీఎం ప్రవీణ్ రాజు, నియోజక వర్గం ఇంచార్జి శ్యామ సుందర్ రెడ్డి.



నవతెలంగాణ- బడంగ్‌పేట్
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని జెండా ఆవిష్కరణలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ సుమన్ రావు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు..



నాగోల్‌లోని సుప్రజ హాస్పిటల్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎండీ సిగా విజయ్ కుమార్ గౌడ్ డాక్టర్లు, సిబ్బంది తదితరులు..

నవతెలంగాణ - ధూల్ పేట్
నెహ్రూ జూ లాజికల్ పార్క్‌లో జెండా ఆవిష్కరించి, విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేసిన క్యురేటర్ యస్.హిరేమంత్, ఉద్యోగ సిబ్బంది..





చైతన్యపురి ఎలైట్ పారా మెడికల్ కాలేజీలో జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్మెన్ ఎండీ మౌలానా, కరస్పాండెంట్ ఎం.డి జాంగిర్ భాష, కాలేజీ విద్యార్థులు తదితరులు..



జీవన్ హాస్పిటల్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన వై. రమేశ్ బాబు డాక్టర్ బి.దుర్గా భవాని హాస్పిటల్ సిబ్బంది తదితరులు..



నవతెలంగాణ - సంతోష్ నగర్
ఎల్బీనగర్ నియోజకవర్గం దుర్గాభవాని నగర్ కమిటీ హాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుతోట వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి నిశికాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి గుడిదేవుని రాజేందర్ గౌడ్, కోశాధికారి బి.హెచ్.నాగేశ్వర్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పన్నాల ఓంరెడ్డి, న్యాయ సలహాదారు వద్యాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



నవతెలంగాణ-బడంగ్ పేట్
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో ఉన్న మైనారిటీ గురుకులంలో జెండా ఎగురేసిన కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి, ప్రిన్సిపాల్ పి.సంజీవ రెడ్డి తదితరులు..



నవతెలంగాణ - ధూల్ పేట్
చాంద్రాయణగుట్ట నర్కి పూల్ బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో జెండా ఎగురేసిన జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న, చార్మినార్ జోన్ జాయింట్ కమిషనర్ శైలజ, ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ సీపీ శ్యామ్ కుమార్, డిప్యూటీ కమిషనర్లు తదితరులు. .



నవతెలంగాణ-బడంగ్ పేట్
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇనిస్పెక్టర్ వెంకట్ రెడ్డి, పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఇనిస్పెక్టర్ సత్యనారాయణలు జాతీయ జెండా ఎగురవేశారు.



జెండా ఎగురేసిన సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి
నవతెలంగాణ - సంతోష్ నగర్



నవతెలంగాణ- సంతోష్ నగర్
చంపాపేట్ బ్రాంచ్ నారాయణ ఈ టెక్నో పాఠశాలలో జరిగిన వేడుకలలో ఏజీఎం హేమెంబర్, జీఎం గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రోహిణి, అకాడమిక్ డీన్ మల్లేష్, ఎచాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ భాగ్య లక్ష్మి, ఎకిడ్ల వైస్ ప్రిన్సిపాల్ బిందు గీత విద్యార్థులు..



నవతెలంగాణ - ధూల్ పేట్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ ప్రధాన కార్యాలయంలో పతాకావిష్కరణలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కే. వేణుగోపాల్ రావు, సంస్థ అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, మేనేజర్ ఎం ఎ.మొయిజ్, సూపరింటెండెంట్ ప్రసాద్ రావు, రాధా కృష్ణ తదితరులు..



నవతెలంగాణ - ధూల్ పేట్
పాతబస్తీ జాహనుమాలోని సెయింట్ బాయ్స్ టౌన్ హై స్కూల్‌లోని జెండా ఆవిష్కరణలో విద్యార్థులు, అధ్యాపక బృందం..



నవతెలంగాణ - ఎల్బీనగర్
మహాత్మ గాంధీ లా కళాశాలలో జాతీయ జెండాను ఎగురేసిన వైస్ ప్రిన్సిపాల్ పి సత్యం, డాక్టర్ శ్రీ లక్ష్మి , స్వాతి, శైలజ ,అనిత , కుమార్ , డాక్టర్ .మల్లా రెడ్డి, ఫాకల్టీ మెంబెర్స్ స్టూడెంట్స్ చీఫ్ గెస్ట్‌గా చైర్మన్ గంగుల గవర్ధన్ రెడ్డి తదితరులు..



నవతెలంగాణ - చైతన్యపురి
ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో జెండా ఎగురేసిన కళాశాల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, విద్యార్థులు ..



నవతెలంగాణ- ఎల్బీనగర్
శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి చేనేత కార్మిక సంఘం భగత్ సింగ్ నగర్ సరూర్ నగర్ డివిజన్‌లో సంఘ అధ్యక్షుడు కుంట్ల ఆంజనేయులు నేత జెండా ఆవిష్కరించారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి, వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు రాయబండి పాండు రంగాచారి ప్రసంగించారు.



నవతెలంగాణ- నాగోల్
భవన నిర్మాణ కార్మికుల సంఘం సీఐటీయూ నాగోల్ డివిజన్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎండి లతీఫ్, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జీ మనోహర్, భవన నిర్మాణ కార్మికుల సంఘం రంగారెడ్డి జిల్లా కోశాధికారి గోకమల్ల చైతన్య తదితరులు..



ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణి కాలనీలో గిరిజన సమాఖ్య భవన్ వద్ద డివిజన్ కార్యదర్శి షేక్.మహమూద్ ఆధ్వర్యంలో సీపీఐ సీనియర్ నాయకులు ఆర్. శంకర్ నాయక్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అంజయ్య, హరీనాయక్, సక్రీ దశరథ్ నాయక్, రాజునాయక్, పాండునాయక్, ఆటోయూనియన్ హైదరాబాద్ కార్యదర్శి జంగయ్య, జమీర్, సల్మాన్, మహేష్ తదితరులు పాల్గొనారు.
నవతెలంగాణ- సంతోష్ నగర్



నవతెలంగాణ - చైతన్యపురి
ఆర్కేపురంలోని గ్రీన్ హిల్స్ కాలనీలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద శర్మ తదితరులు జెండా ఎగురవేశారు.



నవతెలంగాణ-తుర్కయంజాల్
తొర్రూర్‌లోని సహకార సంఘంలో జెండా ఎగురేసిన రంగారెడ్డి జిల్లా మాజీ రైతు బంధు చైర్మన్, సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, సహకార సంఘం ఉపాధ్యక్షుడు కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు..



నవతెలంగాణ -నాగోల్
నారాయణగూడ, కుబేర టవర్స్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్, ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఐవీఎఫ్ చైర్మన్ అడ్వైసరి బోర్డ్ సెంట్రల్ కమిటీ న్యూఢిల్లీ గంజి రాజమౌళి గుప్తా తదితరులు పాల్గొన్నారు.



వీ3 న్యూస్ ప్రధాన కార్యాలయంలో వీ3 న్యూస్ చైర్మన్ డాక్టర్ లయన్ కాచం సత్యనారాయణ గుప్త, డైరెక్టర్ సాయి, సిబ్బంది జాతీయ జెండాను ఆవిష్కరించారు.
నవతెలంగాణ - చైతన్యపురి



నవతెలంగాణ - చాంద్రాయణ గుట్ట
రవీంద్ర నాయక్ నగర్ కాలనీ బంజారా వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఎగురేసిన నాయకులు లచ్చిరామ్, రంజిత్ నాయక్ ,రాంసింగ్ నాయక్, రామ్ కుమార్.



గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ డాక్టర్ అవార్డును హైదరాబాద్ కలెక్టర్ చేతుల మీదుగా అందుకుంటున్న డాక్టర్ నరేష్.



నవతెలంగాణ - హస్తినాపురం
హస్తినాపురం డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీలో జెండా ఎగురేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ బాణోత్ సుజాతా నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జెల మధు సూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీనివాస్ నాయక్ తదితరులు..



డివిజన్‌లో పలు కాలనీలు, స్కూల్లో , వార్డ్ కార్యాలయంలో జెండా ఎగురేసిన ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ శ్వేత మధుకర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, సైదాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ రాఘువేంద్ర, తదితర అధికారులు.
నవతెలంగాణ - సంతోషనగర్



నవతెలంగాణ-తుర్కయంజాల్
తుర్కయంజాల్‌లోని కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఎగురేసిన తుర్కయంజాల్ సహకార సంఘ అధ్యక్షులు హైదరాబాద్ డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, సంఘ ఉపాధ్యక్షుడు కొత్త రాంరెడ్డి, పాలకవర్గ సభ్యులు ..



నవతెలంగాణ - చాంద్రాయణగుట్ట
పాతనగర ఛత్రినాక మిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో జెండా ఎగురేసిన కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్, సంఘం సభ్యులు..



నవతెలంగాణ- నాగోల్
నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ డివిజన్లోని బీజేపీ పార్టీ కార్యాలయం తోపాటురాక్ టౌన్‌లో జాతీయ జెండా ఎగురవేశారు.



నవతెలంగాణ- బడంగ్ పేట్
ఎంవీయస్సార్ కళాశాలలో మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ నూతన చైర్మన్ పీవీఆర్ కశ్యప్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ యంవీ వాసుదేవరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.కనకదుర్గ, డీన్‌లు, హెచ్ఓడీలు పాల్గొన్నారు.



హయత్ నగర్ మెగా సీటీ స్కూల్లో..

హార్మోన్ల పనితీరు మెరుగవ్వాలంటే...


నెలసరి క్రమం తప్పడం, అలసట, అధికబరువు, ముఖంపై మొటిమలు, అవాంఛిత రోమాలు... ఇలా చెబుతూపోతే హార్మోన్ల అసమతుల్యతకు సూచికలు చాలానే కనిపిస్తాయి. అయితే వీటిని సహజంగా సమన్వయం చేయాలంటే... పిండిపదార్థాలు, మాంసకృత్తులు, మంచి కొవ్వులు కలగలిసిన పోషకాహారాన్ని తీసుకోవాలి. అదేంటంటే..

- హార్మోన్ల పనితీరు సక్రమంగా ఉండాలంటే... సరైన పరిమాణంలో ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి అందాలి.
- రోజూ చెంచా చొప్పున ఇంట్లో తయారు చేసిన వెన్న/ నెయ్యిని తీసుకోండి. ఇందులోని ఎ, డి, ఇ, కె2 విటమిన్లు, మొక్కల ఆధారిత కొవ్వులుండే అవకాడో, ఆలివ్ నూనెల్నీ భాగం చేసుకోవాలి.
- గుడ్డులోని తెల్లసొనలను కనీసం రోజూ రెండు తినాలి.
- నాలుగైదు వాల్ నట్స్ తీసుకోవాలి. వీటిల్లోని ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు, ఖనిజ లవణాలు సహజంగా హార్మోన్ల పనితీరుని మెరుగుపరుస్తాయి. చర్మం, జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి.
- గుమ్మడి, అవిసె, పొద్దు తిరుగుడు గింజలతో పాటు నువ్వులను రోజూ తినడం వల్ల హార్మోన్ల పనితీరు మెరుగ్గా ఉంటుంది.
- అలానే ఆహారంలో అన్ని రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు చేర్చుకోండి. అప్పుడే మీ బరువు అదుపులోకి వస్తుంది. పోషకాల లేమిని అధిగమించొచ్చు.
- హార్మోన్ల మెటబాలిజానికి కాలేయానిదే ప్రధాన పాత్ర. రోజూ గ్రీన్ టీ తాగడం వల్ల ఇది డీటాక్స్ అవుతుంది. ఒత్తిడి అదుపులో ఉంటుంది.
- ఇక జీర్ణవ్యవస్థ పనితీరూ హార్మోన్ల సమన్వయానికి కీలకమే. అందుకు మేలుచేసే బ్యాక్టీరియా మోతాదు ఒంట్లో పెరగాలి. దీని కోసం తప్పనిసరిగా పెరుగు, మజ్జిగ, ఇడ్లీ, దోశ తీసుకోండి.



భార్యాభర్తలు ఒకరి మాటకు ఒకరు విలువివ్వాలి. ఒకరినొకరు గౌరవించుకోవాలి. అలా కాకుండా ఇంట్లో ఒకరి మాటే చెల్లాలి అనుకోవడం సరైన పద్ధతి కాదు. అది భార్య అయినా భర్త అయినా ఒకరి నొకరు గౌరవించుకుంటేనే సంసారం సాఫీగా సాగుతుంది. అలా కాకుండా భర్త చెప్పింది వినడమే భార్య పనిలా ఉంటే అది సరైన సంసారం కాదు. అలా వినకపోతే ఆమె మంచి భార్య అనిపించుకునే హక్కు కోల్పోయినట్టుగా నేటి పురుషాధిక్య సమాజం భావిస్తుంది. భర్త ఏం చెప్పినా మారు మాట్లాడకుండా ఉండాలంటారు. కనీసం ఆమె అభిప్రాయం వినడానికి కూడా ప్రయత్నించరు. అలాంటి ఓ సమస్యతో బాధపడుతున్న ఓ మహిళ జీవితమే ఈ వారం ఐద్వా అదాలత్...

అతని మాటే శాసనమా..?



ఐద్వా అదాలత్
సెల్: 9490098024

నీరజ్, నీలిమాలది ప్రేమ వివాహం. వారి పెండ్లయి ఇప్పటికి 12 ఏండ్లు అవుతుంది. నీరజ్ చిన్న వ్యాపారం చేస్తున్నాడు. నీలిమా ఓ బట్టల షాపు చూసుకుంటుంది. అది ఇంటికి దగ్గరలోనే ఉంటుంది. వారికి ఓ పాప ఉంది. బాబును దత్తత తీసుకున్నారు. ఆర్థికంగా ఎలాంటి సమస్యలూ లేవు. నీరజ్‌కు ఓర్పు తక్కువ. ఏ పనైనా త్వరగా పూర్తి కావాలని అనుకుం టాడు. ఆయన పిలవగానే నీరజ ఏ పనిలో ఉన్నా సరే వెంటనే వచ్చి సమాధానం చెప్పాలి. ఉదయం అతను నిద్ర లేచే సరికి ఇంట్లో పనులు మొత్తం అయిపోవాలి. అతను లేవగానే కాఫీ ఇవ్వాలి. ఇల్లు మొత్తం నీట్‌గా ఉండాలి. అలా లేకపోతే అరుస్తాడు. ఈ మధ్య కొట్టడం కూడా మొదలు పెట్టాడు. దాంతో ఆమె ఇల్లు వదిలి వెళ్ళిపోయింది. అతను న్యాయం చేయమంటూ ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చాడు.

మేడమ్ 'నా భార్య అసలు నా మాట వినడం లేదు, మధ్యాహ్నం వచ్చే సరికి నాకు వంట కూడా చేసి పెట్టదు. నేను ఇంటికి వచ్చిన తర్వాత కూడా ఇంటికి రాదు. ఆమె వచ్చే సరికి రాత్రి 9 అవుతుంది. నేను 8 గంటలకే వచ్చేస్తాను. ఆమె వచ్చి వంట చేసి పెట్టేసరికి రాత్రి 10 అవుతుంది. మేము అప్పుడు తినాలి. పండగలు వస్తే మరీ ఆలస్యంగా వస్తుంది. ఎన్నిసార్లు చెప్పినా నా మాట పట్టించుకోదు. అందుకే రెండు దెబ్బలు వేశాను. దాంతో ఆమె ఇంట్లో నుండి వెళ్ళిపోయింది. ఇప్పుడు నాకు విడాకులు కావాలంటే నోటీసు పంపించింది' అంటూ చెప్పుకొచ్చాడు.

మేము నీలిమకు ఫోన్ చేసి పిలిపించి మాట్లాడితే "మేడమ్ మేము నాలుగేండ్లు ప్రేమించి పెండ్లి చేసుకున్నాం. పెండ్లయిన రెండేండ్ల వరకు పిల్లలు పుట్టలేదు. దాంతో ఒక బాబును దత్తత తీసుకున్నాం. బాబు వచ్చిన తర్వాత మాకు పాప పుట్టింది. ఇప్పుడు మేము ఇద్దరినీ చూసుకుంటున్నాం. ఆయన చిన్న వ్యాపారం చేస్తారు. నేను చిన్న బట్టల షాపు పెట్టుకున్నాను. షాపు బాగా నడుస్తుంది. నాకు సాయంగా ఇంకా నలుగురు మనుషులను కూడా పెట్టుకున్నాను. దానితో పాటు ఈ మధ్య గాజుల షాపు కూడా పెట్టాను. రెండూ బాగా నడుస్తున్నాయి. పండగలు వచ్చినప్పుడు చాలా రద్దీగా ఉంటుంది. మాకు తినడానికి కూడా టైం ఉండదు. అలాంటి టైంలోనే కదా సంపాదించుకునేది.

నేను ఉదయం 5 గంటలకు లేచి ఇంట్లో పనులన్నీ పూర్తి చేసుకుంటాను. ఆ తర్వాతే షాపుకు వెళతాను. నీరజ్ ఇంట్లో ఒక్క పని కూడా చేయడు. పైగా ఆయన లేచే సరికి ఇంట్లో పనులు మొత్తం పూర్తి కావాలి. ఆయన బెడ్ దగ్గరకే కాఫీ అందించాలి. ఇల్లు మొత్తం నీట్‌గా ఉండాలి అంటాడు. పనమ్మాయిని పెట్టుకుందాం అంటే వినడు. నేను షాపు చూసుకోవాలి, ఇల్లూ చూసుకోవాలి. తనని సాయం చేయమని అడిగితే నాకు సలహాలు ఇచ్చే దానివయ్యావా అంటాడు. మా అత్తయ్య వాళ్ళు కూడా అంతే, పండగలకు వచ్చినప్పుడన్నా పిల్లల్ని చూసుకుంటారా అంటే అదీ లేదు. పైగా అది చేసి పెట్టలేదు, ఇది చేసి పెట్టలేదు అని గొడవ చేస్తారు. పిల్లలు స్కూల్ నుండి రాగానే ట్యూషన్‌కి వెళతారు. వాళ్ళు ట్యూషన్ నుండి రాగానే తినేసి షాపులో నాతో పాటు కూర్చొని మూసేసిన తర్వాత ఇంటికి వస్తారు. హెూంవర్క్ ఏమైనా ఉంటే అక్కడే చేసుకుంటారు. లేకపోతే పడుకుంటారు.

నీరజ్ నా కంటే త్వరగా ఇంటికి వచ్చినా పిల్లలను కూడా చూసుకోడు. నేను తొమ్మిది గంటలకు వచ్చి రొట్టెలు చేసి ఇస్తే తింటాడు. టీవీ చూస్తూ కూర్చుంటాడు. నేను మాత్రం ఉదయానికి కావల్సిన కూరగాయలు కట్ చేయడం, గిన్నెలు కడగడం చేసి పడుకుంటాను. రాత్రి 11 అవుతుంది. ఉదయం వండిన అన్నం నీరజ్ తినడు. అందుకే మధ్యాహ్నం ఆయన కోసం మళ్ళీ వండుతాను. పండగలప్పుడు షాపులో రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఒక రోజు నేను అన్నం వండటం లేటయ్యింది. అప్పటికి నేను రైస్ కుక్కర్‌లో బియ్యం కడిగి పెట్టాను. ఆయనకు ఫోన్ చేసి షాపులో కష్టమర్లు ఉన్నారు, కాస్త లేట్ అయితే కుక్కర్ స్విచ్ ఆన్ చేయండి అని చెప్పాను. దాంతో ఆయన షాపుకు వచ్చి అందరి ముందే నన్ను కొట్టాడు.

ఇంట్లో ఎలాగో నా మాటకు విలువ లేదు. షాపుకు వచ్చి కూడా అలా ప్రవర్తిస్తే ఎలా మీరే చెప్పండి? పైగా ఆయన 'ఇది నీకు నేను పెట్టించిన షాపు, దీన్ని చూసు కునే కదా నువ్వు ఇలా చేస్తు న్నావు. దీన్ని వదిలిపెట్టి వెళ్ళిపో' అన్నాడు. పిల్లలు కూడా అక్కడే ఉన్నారు. నాకు ఏమాత్రం విలువ ఇవ్వని మనిషితో ఎలా ఉండాలో మీరే చెప్పండి. 'పదే పదే నీవు నాకు వద్దు' అంటున్నాడు. ఇప్పుడు మీ దగ్గరకు వచ్చాడు. నేను ఎలాంటి నోటీసు పంపించ లేదు. ఇంటికి రమ్మని పిలిస్తే నేను రాను అని చెప్పాను. ఇప్పటికి నాలుగైదు సార్లు ఇలాగే చేశాడు. ఆయనకు ఇష్టం వచ్చినట్టు, ఆయన చెప్పినట్టుగా నేను ఉండాలి. నాకు ఆ ఇంట్లో ఏ మాత్రం విలువ లేదు. కనీసం నన్ను ఇంట్లో ఒక మాట కూడా మాట్లాడనివ్వడు. నేను ఆయనకు పనులు చేసి పెట్టే యంత్రాన్ని మాత్రమే. ఇప్పుడు మీరే నాకు న్యాయం చేయండి' అంటూ నీలిమా కన్నీరు పెట్టుకుంది.

దాంతో మేము నీరజ్‌తో 'మీ భార్య మీ కోసం ఇంత కష్టపడుతుంటే మీరు ఆమెకు విలువ లేకుండా చేస్తున్నారు. ఆమెను ఓ మనిషిగా కూడా చూడడం లేదు. ఇంత సంపాదిస్తున్నారు ఇంట్లో ఓ పనమ్మాయిని పెట్టుకుంటే ఏమవుతుంది. పైగా మీరు కూడా ఒక్క పనిలో సాయం చేయరు. ఇది సరైన పద్ధతి కాదు. పగలంతా కష్టపడి మళ్ళీ ఇంటి పని మొత్తం చేసుకుంటూ ఆమె ఎంత అలసి పోతుందో ఆలోచించండి. అయినా ఆమె అన్నీ ఓపిగ్గా చేసుకుపోతుంది. నీకు ఇదేం పట్టడం లేదు. నీ మాటే చెల్లాలని అనడం కరెక్ట్ కాదు. ఇంకోసారి నీలిమపై చేయి చేసుకున్నా, ఇష్టం వచ్చినట్టు మాట్లాడినా పరిస్థితి వేరేగా ఉంటుంది' అని హెచ్చరించాము.

నీరజతో 'నీ భర్తకు ఒక అవకాశం ఇచ్చి చూద్దాం. అప్పటికీ అతనిలో మార్పు రాకపోతే నీ ఇష్టం వచ్చిన నిర్ణయం తీసుకో. దానికి మేము కూడా సపోర్ట్ చేస్తాం' అని చెప్పాము.



నీరజ్ కూడా మారతాననే చెప్పాడు. మూడు వారాల తర్వాత వచ్చి 'మేడమ్ నేను ఆమెపై మీకు కంప్లయింట్ ఇస్తే మీరే నాకు బుద్ధి చెప్పారు. నేను చేసిన తప్పు ఏమిటో నాకు తెలిసి వచ్చేలా చేశారు. ఇప్పుడు మేము చాలా సంతోషంగా ఉన్నాము. ఇంట్లో ఓ పనమ్మాయిని పెట్టుకున్నాం. నేను కూడా అవసరమై నప్పుడు నీరజకు సాయం చేస్తున్నాను. మా షాపును ఇంకా డెవలెప్ చేసుకుంటాము. ఇకపై పండగలపుడు నేను కూడా నీలిమకు షాపులో సాయంగా ఉంటాను' అని చెప్పి వెళ్ళిపోయాడు.

> 'మేడమ్ నేను ఆమెపై మీకు కంప్లయింట్ ఇస్తే మీరే నాకు బుద్ధి చెప్పారు. నేను చేసిన తప్పు ఏమిటో నాకు తెలిసి వచ్చేలా చేశారు. ఇప్పుడు మేము చాలా సంతోషంగా ఉన్నాము. ఇంట్లో ఓ పనమ్మాయిని పెట్టుకున్నాం. నేను కూడా అవసరమై నప్పుడు నీరజకు సాయం చేస్తున్నాను. మా షాపును ఇంకా డెవలెప్ చేసుకుంటాము. ఇకపై పండగలపుడు నేను కూడా నీలిమకు షాపులో సాయంగా ఉంటాను'

- వై. వరలక్ష్మి, 9948794051

మాతృత్వం మాధుర్యాన్ని పొందాలని ప్రతి స్త్రీ కోరుకుంటుంది. ఆ కోరిక ఒక్కటే ఉంటే చాలదు... గర్భం దాల్చిన దగ్గర నుంచి ఎవరికి వారు స్వీయ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. గర్భాన్ని స్త్రీ కంటికి రెప్పలా కాపాడుకోవాలి. ఎంత జాగ్రత్త వహిస్తే సుఖ ప్రసవానికి అన్ని అవకాశాలు ఉంటాయి. పుట్టే బిడ్డ కూడా ఆరోగ్యంగా పుడుతుంది. అందుకోసం గర్భవతులు ముఖ్యంగా పాటించ వలసినవి, ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అంశాలు కొన్ని ఉంటాయి. అవేంటంటే...



గర్భిణుల కోసం...

- గర్భం ధరించిన తర్వాత బరువైన వస్తువులు మోయకూడదు. ఆరోగ్యానికి తగిన విశ్రాంతి తీసుకోవాలి.
- పుట్టబోయే బిడ్డ పూర్తి ఆరోగ్యంతో ఉండటానికి పౌష్టికాహారం, పాలు, పండ్లు వంటివి తప్పనిసరి తీసుకోవాలి.
- ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదిస్తూ వారు చెప్పిన మందులను క్రమం తప్పకుండా వాడాలి
- నెలలు నిండిన స్త్రీలు ఎక్కువగా ప్రయాణాలు చేయడం అంత శ్రేయస్కరం కాదు. ఒక వేళ తప్పనసరి పరిస్థితుల్లో చేయవలసి వస్తే కుదుపులు లేకుండా జాగ్రత్త వహిస్తూ ప్రయాణించాలి.
- వత్తిడి, భయానికి లోను కాకుండా చూసుకోవాలి.
- హైహీల్స్ వాడే అలవాటు ఉంటే నెలలు నిండే సమయంలో వాటికి దూరంగా ఉండటం శ్రేయస్కరం. వీటి వల్ల అదుపుతప్పి పడిపోయే ప్రమాదం ఉంటుంది. ఇది కడుపులోని బిడ్డకు ప్రమాదం.
- సుఖ ప్రసవం కోసం తేలికపాటి వ్యాయామాలు చెయ్యాలి.
- నిద్రపోయేటపుడు ఎడమ వైపు తిరిగి పడుకోవడం శ్రేయస్కరం.
- అలాగే ప్రసవం అయిన తర్వాత పుట్టిన బిడ్డకు తల్లి చనుబాలు ఇవ్వడమే ఉత్తమం. తల్లి పాల వల్ల బిడ్డలో రోగ నిరోధకశక్తి పెరుగుతుంది.

నియంతృత్వానికి చరమగీతం

(మొదటిపేజీ తరువాయి)

రూపొందిస్తోంది. గత పాలకుల నిర్వాకంతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారినా, గాడి తప్పిన వ్యవస్థలన్నింటినీ, సంస్కరించే ప్రయత్నం చేస్తున్నాం. అభివద్ధిలో తెలంగాణ ప్రపంచంతో పోటీ పడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పట్టుదలతో ముందుకు సాగుతోంది.గడచిన పదేళ్ల పాలకుల వైఫల్య ఫలితంగా యువతకు ఉపాధి, ఉద్యోగాల విషయంలో పూర్తి నిర్లక్ష్యం జరిగింది. తెలంగాణ ఉద్యమ సారథులైన యువత విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్దయగా, నిర్లక్ష్యంగా వ్యవహరించింది. టీఎస్పీఎస్సీ కొత్తగా పాలక మండలిని ఎంపిక చేశాం. తద్వార ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ ప్రక్రియ మొదలవుతుంది. ఈ విషయంలో యువత ఎలాంటి అనుమానాలు, అపోహలకు లోను కావాల్సిన అవసరం లేదని తమిళిసై ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. .

రైతులకిచ్చిన హామీలను అమలు పరుస్తాం

రైతుల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది. వరంగల్ డిక్లరేషన్ అమలుకు కార్యచరణతో పాటు, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయడానికి కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే చిన్న సన్నకారు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ చేశాం. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నాయి. రైతులకు ఇచ్చిన మాట నూటికి నూరు శాతం నిలబెట్టుకుంటామని మరొక్కసారి హామీ ఇస్తున్నామని ఆమె తెలిపారు.

రికార్డు స్థాయిలో పెట్టుబడులు

రాష్ట్రానికి ఈ సారీ పెట్టుబడుల వరద కొనసాగింది. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో ఎన్నడూ లేని విధంగా రూ.40,232 కోట్ల మేర ఒప్పందాలు కుదుర్చుకోవడం తెలంగాణ పురోగమనానికి సంకేతం. ఈ ప్రయత్నం రాష్ట్రంలో పారిశ్రామిక వద్ధికి... తద్వారా ఉపాధి అవకాశాల కల్పనకు ఉపకరిస్తుందని విశ్వసిస్తున్నట్టు తెలిపారు.

ప్రజాస్వామ్య పునరుద్ధణ జరిగింది

తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్ధరణ జరిగింది. గత ప్రభుత్వం ఏనాడు సామాన్యులకు అందుబాటులో లేదు. కష్టమొస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి. పేదల కన్నీళ్లు తుడిచే నాధుడు లేని పాలన గతంలో చూశాం. మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ప్రతి మంగళ, శుక్రవారాలు ప్రజావాణి పేరుతో సమస్యలు వినేందుకు మంత్రులు అందుబాటులో ఉంటున్నారు. సచివాలయంలో సామాన్యులు సైతం వచ్చి ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వచ్చింది.ప్రజావాణి కార్యక్రమాన్ని కేవలం హైదరాబాదుకే పరిమితం చేయకుండా క్షేత్ర స్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అంబేద్కర్ స్ఫూర్తితో పేద, బడుగు, బలహీన వర్గాలు, గిరిజనులు, మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా పాలన దిశగా ఈ సర్కార్ అడుగులు వేస్తోంది. ఇదే స్ఫూర్తితో ఇక ముందు కూడా పాలన సాగాలని గవర్నర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. రాజ్యాంగం కేవలం న్యాయవాదుల పత్రం కాదు, అది జీవితానికి వాహనం లాంటిది. దాని స్ఫూర్తి అందరికి ఆదర్శమనే అంబేద్కర్ చెప్పిన మాటలతో ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవి,గుప్తా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అనుకూలంగా గవర్నర్

మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య ఉన్న అవగాహన బట్టబయలైందని తెలిపారు. "రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్నారనే కారణంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిఫారసు చేసిన అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా నియమించడానికి గవర్నర్ నిరాకరించారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా ఓ రాజకీయ పార్టీ అధ్యక్షుడినే సిఫారసు చేస్తే ఆమోదించారు. ఇది ద్వంద్వ నీతి కాదా?" అనిఎక్స్ వేదికంగా హరీష్ విమర్శలు గుప్పించారు.

బీజేపీ విధానాలపై సమరశంఖం

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె- గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని నినాదాలు చేశారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అమలైనా లాభం రాదని, మద్దతు ధరకు చట్టం తేవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించాలన్నారు. ప్రభుత్వ బ్యాంకుల నుంచి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ద్వారా రైతులకు రుణాలు ఇవ్వాలని కోరారు.

ఖమ్మం కాల్వొడ్డు నుంచి జెడ్పీసెంటర్ వరకు ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయ రంగం సంక్షోభానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల వైఖరే కారణమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం మీద ఆధారపడే రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు సంక్షోభంలో ఉన్నారని, వ్యవసాయాన్ని ఆధారం చేసుకుని వ్యాపారం చేస్తున్న వాళ్ల లాభాల్లో ఉన్నారని తెలిపారు. ఏటా పదివేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, అవి పాలకులు చేస్తున్న హత్యలని ఆరోపించారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తామని ఎన్నికల ముందు మోడీ చెప్పి అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదన్నారు.

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రాల్లో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బైక్ ర్యాలీలు తీశారు. సంగారెడ్డిలోని ఐబీవ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ట్రాక్టర్లు, బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనతంరం చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద సభ జరిపారు.

కార్మిక రైతు ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. రైతు చట్టాలపై కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో ట్రాక్టర్, బైక్ ర్యాలీ నిర్వహించారు. నకిరేకల్ పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. చిట్యాల మండల కేంద్రంలో రైతు సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ట్రాక్టర్, మోటార్ సైకిల్ ర్యాలీ తీశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో టాక్టర్స్, బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో, కోదాడ పట్టణంలో ట్రాక్టర్స్, ఆటో, మోటార్ సైకిళ్ల ర్యాలీ తీశారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెలో, గ్రామీణ బంద్‌లో కార్మిక, కర్షక ఐక్యత చాటి కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని నేతలు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ట్రాక్టర్లు, ఆటోలు, బైక్‌లతో ర్యాలీ తీశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు.

మద్యం మత్తులో రాష్ట్రం

(మొదటిపేజీ తరువాయి)

అమ్ముతుండగా, బెల్ట్ షాపుల్లో మాత్రం 24 గంటల పాటు అమ్ముతున్నారు.



ఏరులై పారుతున్న నకిలీ మద్యం

రాష్ట్రంలో నకిలీ మద్యం విచ్చల విడిగా వివిధ బ్రాండ్ల పేరుతో సొంతగా తయారు చేయడంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి అమ్మకాలు సాగిస్తున్నారు. అనధికారిక వ్యక్తులతో పాటు లైసెన్స్ పొందిన లిక్కర్ షాపు యజమానులు సైతం భారీ లాభాల కోసం ఈ బాట పడుతున్నారు. ఫలితంగా ఏది నకిలీదో ఏది అసలైనదో అర్థంకాక మద్యం ప్రియులు మోసపోతున్నారు. 2022 క్యాలెండర్ ఇయర్‌లో నకిలీ మద్యం, దేశీదారుకు సంబంధించి 579 కేసులు నమోదు కాగా 2023లో 1,874 చేరుకుని మూడు రెట్లు పెరిగాయి. 11,396 లీటర్ల మద్యాన్ని 2022లో అబ్కారీ అధికారులు పట్టుకోగా 2023లో 30,296 లీటర్ల లిక్కర్‌ను పట్టుకున్నారు.

ఆగని గుడుంబా విక్రయాలు

రాష్ట్రంలో గుడుంబా విక్రయాలు ఆగడం లేదు. ఎక్సైజ్ శాఖ ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నా చాపకింద నీరులా సాగుతూనే ఉంది. తండాలు, పల్లెలు, ప్రధాన నగరాల్లోని మురికి వాడలు, బస్తీలు మొదలగు కొన్ని ప్రత్యేకమైన ప్రాంతాలు వీటికి గుడుంబాకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. చిన్న చిన్న పాకెట్లలో నింపి యధేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. ఫలితంగా ఏటేటా కేసులు పెరుగుతూనే ఉన్నాయి. 2022 ఏడాదిలో 9,998 గుడుంబా కేసులు నమోదు కాగా 2023లో 22,274కు చేరుకున్నాయి. 50,239 లీటర్ల గుడుంబాను 2022లో అబ్కారీ శాఖ అధికారులు పట్టుకోగా 2023లో 1,38,039 లీటర్ల గుడుంబాను సీజ్ చేశారు.

మా వాళ్లలో కనిపించని అర్హతలు కోదండరాంలో కనిపించాయా?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న దాసోజు శ్రవణ్, సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న కుర్రా సత్యనారాయణలో కనిపించని అర్హతలు టీజేఎస్ అధ్యక్షునిగా ఉన్న కోదండరాంలో ఏం కనిపించాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర గవర్నర్ తమిళిసైని ప్రశ్నించారు. ఒక పార్టీకి అధ్యక్షునిగా ఉన్న కోదండరాంను ఎమ్మెల్సీగా ఎలా నామినేట్ చేస్తారంటూ ఆయన వ్యాఖ్యానించారు. గవర్నర్ పక్షపాతంగా వ్యవహరిస్తున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. ప్రజలిచ్చే జీతంతో గవర్నర్ పని చేస్తున్నారనే విషయాన్ని ఆమె గుర్తించాలని హితవు పలికారు. గవర్నర్ రేవంత్ రెడ్డికి బాధ్యులు కారు.. ప్రజలకు బాధ్యులనే విషయాన్ని మర్చిపోరాదని సూచించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాసోజు శ్రవణ్, సత్యనారాయణకు రాజకీయ సంబంధాలున్నాయనే కారణంతో వారి ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని గుర్తుచేశారు. కాని అదే రాజకీయ సంబంధాలున్న కోదండరాం అభ్యర్థిత్వాన్ని మాత్రం ఆమోదించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఫెవికాల్ బంధానికి ఇదే ప్రత్యక్ష నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని విమర్శించారు. ప్రజల తరపున ఎన్నికైన సర్పంచుల పదవీ కాలాన్ని పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే తప్ప ప్రత్యేక ఇన్‌ఛార్జీలను నియమించవద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అహంకారం, వెకిలి వ్యవహారాలు సరికావని అన్నారు. ఆయన ఇంకా ప్రతిపక్ష నాయకుని తరహాలోనే మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు సంయమనంతో, ఓపికతో వ్యవహరించాలని సూచించారు. కాంగ్రెస్‌కు చేతనైతే ఎన్నికల్లో 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ రకరకాల ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి చర్యలను తిప్పికొట్టాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.

మాజీ హెూంమంత్రి మహమూద అలికి అస్వస్థత

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న మాజీ హెూంమంత్రి మహమూద్ అలి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఆయన జెండావిష్కరణ సమయంలో తూలి కింద పడిపోయారు. అక్కడున్న నాయకులు, కార్యకర్తలు ఆయన్ను వెంటనే ఆస్పత్రికి తరలించారు. సాయంత్రానికి ఆయన ఆరోగ్యం కుదుటపడ్డట్టు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్‌గా మహేందర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

(మొదటిపేజీ తరువాయి)

సభ్యులు ఆర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ బండి లింగారెడ్డి, కారం రవీందర్‌రెడ్డి అదేనెల 13న రాజీనామాలు చేసిన విషయం తెలిసిందే. వాటిని ఈనెల 10న గవర్నర్ ఆమోదించారు. ఈనెల 19న మరో సభ్యురాలు సుమిత్రా ఆనంద్ తనోబా రాజీనామా చేశారు. గత ప్రభుత్వం నియమించిన కోట్ల అరుణకుమారి మాత్రమే సభ్యురాలిగా కొనసాగుతున్నారు. ఆమెతో కలిపి టీఎస్‌పీఎస్సీలో ఆరుగురు సభ్యులున్నారు. ఇంకా నలుగురు సభ్యులను నియమించడానికి అవకాశమున్నది. కాగా ఇద్దరు సభ్యులు అమీర్ ఉల్లాఖాన్, యరబాది రామ్మోహన్‌రావు ప్రమాణస్వీకారం చేయాల్సి ఉన్నది.

ఇండియా బ్లాక్‌తోనే ఉన్నాం..

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులతో కుస్వాహా అన్నారు. 'నిన్నటి మాదిరిగానే ఈ రోజు కూడా ముఖ్యమంత్రిని కలిసాను. అలాగే చక్కర్లు కొడుతున్న పుకారుల్లో ఎలాంటి నిజం లేదు. అలాగే పార్టీ ఎమ్మెల్యేలను పాట్నాకు రమ్మని కోరినట్లుగా వచ్చిన పుకార్లను కూడా మేం తిరస్కరిస్తున్నాం' అని కుస్వాహా తెలిపారు. శుక్రవారం రిపబ్లిక్ పరేడ్‌లో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ దూరంగా, దూరంగా కూర్చోవడాన్ని కుస్వాహా తెలిగ్గా తీసుకున్నారు. ఇండియా బ్లాక్‌తో కలిసే ఉన్నామని అన్నారు. 'అయితే వేదికలోని కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలు, సీట్ల సర్దుబాటుపై ఆత్మ విమర్శ చేసుకోవాలని మేం కోరుకుంటున్నాం. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికలపై దృష్టి పెట్టేందుకు వీలుగా సీట్ల పంపకాల ఒప్పందాన్ని త్వరగా ఖరారు చేయాలని మా నాయకులు నితీష్ కుమార్ చాలా కాలంగా ప్రస్తావిస్తున్నారు' అని కుస్వాహా పేర్కొన్నారు. అలాగే, ఇండియా వేదికలో సీట్ల పంపకంలో జాప్యం గురించి విలేకరులు ప్రశ్నించగా, 'బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏను ఇలాంటి ప్రశ్నలు ఎవ్వరూ ఎందుకు అడగరు?' అని ప్రశ్నించారు.

తెలంగాణ బలం, గళం వినిపించండి

(మొదటిపేజీ తరువాయి)

విషయాలు చర్చించామని, కేసీఆర్ అనేక విషయాలను చర్చించినట్టు వారు తెలిపారు. ప్రజల పక్షాన ఉండి పోరాటం సాగిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తోందని ఎంపీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, కవిత, దయాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని అంశాలను లేవనెత్తుతాం
- నామా నాగేశ్వర్

తెలంగాణకు సంబంధించిన అన్ని అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. కేంద్రం నుంచి తెలంగాణాకు రావాల్సిన వాటాలు, కృష్ణా బేసిన్‌లో జరుగుతున్న పెండింగ్ అంశాలు, రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న అన్ని విషయాలనూ లేవనెత్తుతాం.

తెలంగాణ గళం వినిపిస్తాం
- రంజిత్ రెడ్డి, దయాకర్

పార్లమెంట్ పార్టీ మీటింగ్‌లో రాబోయే ప్రెసిడెన్సియల్ అడ్రస్, ఓట్ ఆన్ ఎకౌంటు అంశాలపై చర్చించాం. పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించేది బీఆర్ఎస్ ఎంపీలే. తెలంగాణ సత్ఫలితాలపై దిశా నిర్దేశం చేయడం జరిగింది. విభజన చట్టంలో పొందుపరిచిన విషయాలపై చర్చించాలి. బీసీ జనగణన, ఎస్సీ వర్గీకరణ, ప్రజల పక్షాన ఉండి ప్రజల కోసం మాట్లాడాలని కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు.

మండలిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్మెన్ గుత్తా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసన మండలిలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ రంగాల్లో పద్మ అవార్డులు పొందిన తెలుగు వారికి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్‌తో పాటు పలువురు ఎమ్మెల్సీలు, మండలి కార్యదర్శి నర్సించార్యులు, సలహాదారులు ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు .

తన్మయ్ ట్రిపుల్ సెంచరీ

160 బంతుల్లోనే 323 పరుగులు



హైదరాబాద్ : హైదరాబాద్ ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (**323** బ్యాటింగ్, **160** బంతుల్లో **33** ఫోర్లు, **21** సిక్స్‌లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్‌లో పసికూన అరుణాచల్ ప్రదేశ్ బౌలర్లను ఊచకోత కోశాడు. రెడ్‌బాల్ ఫార్మాట్‌లో టీ**20** తరహా విధ్వంసం సృష్టించాడు. కెప్టెన్ రాహుల్ సింగ్ (**185**, **105** బంతుల్లో **26** ఫోర్లు, **3** సిక్స్‌లు) సైతం శివమెత్తాడు. ఈ ఇద్దరూ తొలి వికెట్‌కు **40.2** ఓవర్లలోనే **449** పరుగుల రికార్డు తొలి వికెట్ భాగస్వామ్యం నమోదు చేశారు. అభిరాత్ రెడ్డి (**19** బ్యాటింగ్), తన్మయ్ అజేయంగా నిలిచారు. తొలుత అరుణాచల్ ప్రదేశ్ **39.2** ఓవర్లలో **172** పరుగులకే కుప్పకూలింది. హైదరాబాద్ బౌలర్లలో చామ మిలింద్ (**3/36**), కార్తికేయ కక్ (**3/28**), తనయ్ త్యాగరాజన్ (**2/53**) రాణించారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ **357** పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

జకోవిచ్‌కు షాక్

సెమీస్‌లో సిన్నర్ చేతిలో ఓటమి
ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా) : ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌లో అతిపెద్ద సంచలనం నమోదైంది. డిఫెండింగ్ చాంపియన్, **24** గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల మొనగాడు నొవాక్ జకోవిచ్‌కు సెమీఫైనల్లో భంగపాటు ఎదురైంది. పురుషుల సింగిల్స్‌లో వరల్డ్ నం.**1**, టాప్ సీడ్ సెర్బియా యోధుడు నాలుగు సెట్ల సమరంలో పరాజయం చెందాడు. **3** గంటల **22** నిమిషాల పాటు సాగిన సెమీఫైనల్ సమరంలో జకోవిచ్ అనూహ్య ఓటమి చవిచూశాడు. **6-1, 6-2, 6-7(6-8), 6-3**తో ఇటలీ ఆటగాడు జానిక్ సిన్నర్ (4వ సీడ్) అసమాన విజయం సాధించాడు. సెమీఫైనల్స్ వరకు ఏకపక్ష విజయాలు సాధించిన జకోవిచ్‌కు ఫైనల్లో బెర్త్ లాంఛనమే అనిపించింది. కానీ జానిక్ సిన్నర్ సెమీస్‌లో చిచ్చరపిడుగులా చెలరేగాడు. తొలి రెండు సెట్లను **6-1, 6-2**తో నెగ్గిన సిన్నర్‌కు మూడో సెట్లో గట్టి పోటీ ఎదురైంది. మూడో సెట్‌ను టైబ్రేకర్‌లో జకోవిచ్ దక్కించుకున్నాడు. నాల్గో సెట్‌ను సైతం సిన్నర్ **6-3**తో సొంతం చేసుకోవటంతో కెరీర్ **25**వ గ్రాండ్‌స్లామ్‌పై కన్నేసిన జకోవిచ్ ఆశలు ఆవిరయ్యాయి. జకోవిచ్ **7** ఏస్‌లు కొట్టగా, సిన్నర్ **9** ఏస్‌లు కొట్టాడు. జకోవిచ్ ఒక్క బ్రేక్ పాయింట్ సాధించలేదు. సిన్నర్ మాత్రం జకోవిచ్ సర్వ్‌ను ఐదు సార్లు బ్రేక్ చేశాడు. పాయింట్ల పరంగా **128-98**తో జానిక్ సిన్నర్ స్పష్టమైన ఆధిపత్యం చూపించాడు. మెన్స్ సింగిల్స్ మరో సెమీఫైనల్లో డానిల్ మెద్వదేవ్ విజయం సాధించాడు. ఐదు సెట్ల పాటు సాగిన మ్యాచ్‌లో డానిల్ మెద్వదేవ్ (రష్యా) **5-7, 3-6, 7-6(7-4), 7-6(7-5), 6-3**తో అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)పై పైచేయి సాధించాడు. ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో తొలి రెండు సెట్లు జ్వెరెవ్ సొంతం చేసుకున్నాడు. తర్వాతి రెండు సెట్లను టైబ్రేకర్‌లో సాధించిన జ్వెరెవ్.. నిర్ణయాత్మక ఐదో సెట్‌లో తన మార్క్ చూపించాడు. ఆదివారం జరిగే మెన్స్ సింగిల్స్ ఫైనల్లో మూడో సీడ్ డానిల్ మెద్వదేవ్‌తో నాల్గో సీడ్ జానిక్ సిన్నర్ తలపడనున్నాడు.







ఉప్పల్ టెస్టులో ఆతిథ్య భారత్ పట్టు బిగించింది. కెఎల్ రాహుల్ (86), రవీంద్ర జడేజా (81 బ్యాటింగ్), యశస్వి జైస్వాల్ (80) అర్థ సెంచరీలతో కదం తొక్కటంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ భారీ స్కోరు దిశగా సాగుతోంది. రెండో రోజు ఆటలో 302 పరుగులు చేసింది. టాప్ ఆర్డర్‌లో జైస్వాల్, మిడిల్ ఆర్డర్‌లో కెఎల్ రాహుల్, లోయర్ ఆర్డర్‌లో రవీంద్ర జడేజా దంచికొట్టారు. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో టీమ్ ఇండియా ప్రస్తుతం 175 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇంగ్లాండ్ స్పిన్నర్లు మాయ చేయలేకపోయారు. రెండో రోజు ఆటలో 87 ఓవర్లలో ఆరు వికెట్లు మాత్రమే పడగొట్టారు. నేడు ఉదయం సెషన్లో వీలైనన్ని ఎక్కువ పరుగులు సాధించి..ఇంగ్లాండ్‌పై మరింత ఒత్తిడి పెంచే వ్యూహంలో రోహిత్‌సేన ఉంది!.

పట్టు బిగించారు

రాహుల్, జడేజా అర్ధ సెంచరీలు | రాణించిన తెలుగు తేజం భరత్

● భారత్ తొలి ఇన్నింగ్స్ 421/7 ● ప్రస్తుత ఆధిక్యం 175 పరుగులు

భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టు రెండో రోజు





నవతెలంగాణ-హైదరాబాద్

కెఎల్ రాహుల్ (**86**, **123** బంతుల్లో 8 ఫోర్లు, **2** సిక్స్‌లు), రవీంద్ర జడేజా (**81** బ్యాటింగ్, **155** బంతుల్లో **7** ఫోర్లు, **2** సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో చెలరేగారు. కెఎల్ రాహుల్ ఇంగ్లాండ్ పేసర్, స్పిన్నర్లను చెడుగుడు ఆడుకోగా.. రవీంద్ర జడేజా ఆల్‌రౌండ్ ప్రదర్శన చేశాడు. తెలుగు తేజం శ్రీకర్ భరత్ (**41**, **81** బంతుల్లో **3** ఫోర్లు) సైతం ఆకట్టుకునే ఇన్నింగ్స్ నమోదు చేశాడు. అక్షర్ పటేల్ (35 బ్యాటింగ్, **62** బంతుల్లో **5** ఫోర్లు, **1** సిక్స్) రెండో రోజు ఆటకు అదిరే ముగింపు అందించాడు. బ్యాటర్లు అందరూ రాణించటంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ భారీ స్కోరు దిశగా సాగుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి **110** ఓవర్లలో **7** వికెట్లకు **421** పరుగులు చేసింది. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో **246** పరుగులకు కుప్పకూలగా.. భారత్ ప్రస్తుతానికి తొలి ఇన్నింగ్స్‌లో **175** పరుగుల భారీ ఆధిక్యంలో నిలిచింది. ఇంగ్లాండ్ బౌలర్లలో టామ్ హార్లీ, జో రూట్ రెండేసి వికెట్లు పడగొట్టగా.. జాక్ లీచ్, రెహాన్ అహ్మద్ చెరో వికెట్ ఖాతాలో వేసుకున్నారు. ఏకైక పేసర్ మార్క్‌వుడ్‌కు వికెట్ దక్కలేదు.

రాహుల్ జోరు : భారత్ 222/3

ఓవర్‌నైట్ స్కోరు **119/1**తో రెండో రోజు బ్యాటింగ్ మొదలుపెట్టిన టీమ్ ఇండియాకు తొలి గంట ఆట కలిసి రాలేదు. అజేయ అర్ధ సెంచరీతో ధనాధన్ దూకుడు మీదున్న యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (**80**) ఎంతోసేపు నిలువలేదు. పార్ట్‌టైమ్ స్పిన్నర్ జో రూట్‌కు రిటర్న్ క్యాచ్‌తో పెవిలియన్‌కు చేరాడు. మరో ఎండ్‌లో శుభ్‌మన్ గిల్ (**23**) సైతం నిరాశపరిచాడు. తొలి రోజు ఆటలోనే నెమ్మదిగా ఆడిన శుభ్‌మన్.. రెండో రోజు ఉదయం వికెట్ కోల్పోయాడు. దీంతో డ్రింక్స్ విరామం లోపే టీమ్ ఇండియా ఇద్దరు బ్యాటర్లను కోల్పోయింది. కానీ కెఎల్ రాహుల్ (**86**) దూకుడుతో భారత్ మళ్లీ జోరందుకుంది. వేగంగా పరుగులు సాధించిన రాహుల్.. ఆరు ఫోర్లతో **72** బంతుల్లోనే అర్ధ సెంచరీ నమోదు చేశాడు. మరో ఎండ్‌లో శ్రేయస్ అయ్యర్ (**35**, **63** బంతుల్లో **3** ఫోర్లు, **1** సిక్స్) చక్కటి సహకారం అందించాడు. దీంతో లంచ్ విరామ సమయానికి భారత్ మంచి స్థితిలో నిలిచింది. **222** పరుగులు చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌కు చేరువైంది. ఇంగ్లాండ్ సైతం తొలి సెషన్లో వరుస వికెట్లతో రేసులోకి వచ్చే ప్రయత్నం చేసింది. **27** ఓవర్లలో భారత్ **103** పరుగులు చేసింది.

జడేజా మెరుపుల్ : భారత్ 309/5

లంచ్ విరామం అనంతరం పరుగుల వేగం నెమ్మదించింది. శ్రేయస్ అయ్యర్ (**35**) మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో జోరు చూపించాడు. క్రీజులో కుదురుకున్నట్టే కనిపించిన శ్రేయస్ అయ్యర్.. రెహాన్ అహ్మద్‌కు వికెట్ కోల్పోయాడు. రాహుల్, అయ్యర్ **106** బంతుల్లో **64** పరుగులు జోడించారు. సెంచరీకి చేరువైన తరుణంలో రాహుల్ వికెట్ చేజార్చుకున్నాడు. ఇక్కడి నుంచి రవీంద్ర జడేజా జోరు మొదలైంది. రెహాన్ అహ్మద్ ఓవర్లో స్లిప్స్‌లో క్యాచ్ అవుటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న జడేజా.. రెండు సిక్సర్లు, ఎనిమిది ఫోర్లు బాదాడు. **84** బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించిన జడేజా.. తనదైన శైలిలో సెలబ్రేట్ చేసుకున్నాడు. జడేజాకు జతకలిసిన శ్రీకర్ భరత్ (**41**) ఆకట్టుకున్నాడు. జడేజాతో కలిసి **141** బంతుల్లో **68** పరుగులు జోడించిన భరత్ అర్ధ సెంచరీ ముంగిట పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఇంగ్లాండ్ స్పిన్నర్లు పరుగుల వేగానికి అడ్డుకట్ట వేసినా.. వికెట్ల వేటలో అంచనాలు అందుకోలేకపోయారు. రెండో సెషన్లో **26** ఓవర్లలో ఇంగ్లాండ్ **2** వికెట్లు పడగొట్టగా.. భారత్ **87** పరుగులు చేసింది.

ఆధిక్యం అందింది : భారత్ 421/7

టీ బ్రేక్ తర్వాత టీమ్ ఇండియా స్కోరు బోర్డు మళ్లీ వేగం పుంజుకుంది. **34** ఓవర్లలో ఇంగ్లాండ్‌కు రెండు వికెట్లే దక్కాయి. కానీ భారత్ **112** పరుగులు పిండుకుంది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో **175** పరుగుల ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. జడేజాతో సమన్వయ లోపంతో రవిచంద్రన్ అశ్విన్ (**1**) రనౌట్‌గా నిష్క్రమించాడు. భారత బ్యాటింగ్ లైనప్‌లో సింగిల్ డిజిట్ స్కోరుకు పరిమితమైన ఏకైక ఆటగాడు అశ్వినే. అక్షర్ పటేల్ (**35** బ్యాటింగ్) ఆఖరు మూడు బంతులను బౌండరీ లైన్ దాటించి అదిరే ముగింపు అందించాడు. ఓ ఫోర్, సిక్సర్, ఫోర్‌తో దంచికొట్టాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ అజేయంగా నిలిచారు. ఇంగ్లాండ్ స్పిన్నర్లు టామ్ హార్లీ, జో రూట్‌లు రెండు వికెట్లు పడగొట్టారు. జాక్ లీచ్, రెహాన్ అహ్మద్ చెరో వికెట్ తీసుకున్నారు. పేసర్ మార్క్‌వుడ్ **13** ఓవర్లు వేసినా వికెట్ దక్కలేదు.

లీచ్‌కు గాయం?!

ఉప్పల్ పిచ్ స్పిన్‌కు అనుకూలిస్తోంది. తొలి రోజే భారత స్పిన్నర్ల వికెట్ల జాతర సాగించారు. ఇంగ్లాండ్ జట్టులో ముగ్గురు స్పెషలిస్ట్ స్పిన్నర్, ఓ పార్ట్‌టైమ్ స్పిన్నర్ ఉన్నారు. దీంతో ఇంగ్లాండ్ సైతం గట్టిగానే మాయ చేస్తుందనే అంచనాలు ఉన్నాయి. కానీ ఇంగ్లాండ్ స్పిన్నర్లు వికెట్ల వేటలో విఫలమయ్యారు. **3.82** రన్‌రేట్‌తో భారత్ పరుగులు చేసింది. ఇక జట్టులో సీనియర్ స్పిన్నర్ జాక్ లీచ్ తొలి రెండు సెషన్లలో ఎక్కువగా బౌలింగ్ చేయలేదు. అరంగేట్ర స్పిన్నర్ టామ్ హార్లీ టీ విరామం వరకు అధిక ఓవర్లు వేశాడు. టామ్ **5.24** ఎకానమీతో పరుగులు ధారాళంగా ఇచ్చుకున్నాడు. రెహాన్ అహ్మద్ **4.56** ఎకానమీతో బ్యాటర్ల ముందు తేలిపోయాడు. జాక్ లీచ్ **2.16** ఎకానమీతో బ్యాటర్లపై ఒత్తిడి పెంచాడు. కానీ మరో ఎండ్‌లో ఒత్తిడిని రెట్టింపు చేసే స్పిన్నర్ కరువయ్యాడు. దీంతో భారత బ్యాటర్లు స్వేచ్ఛగా పరుగులు పిండుకున్నారు. జాక్ లీచ్‌కు కాకుండా టామ్ హార్లీకి ఎక్కువ ఓవర్లు ఇవ్వటంపై రెండో రోజు ఆట అనంతరం ఇంగ్లాండ్ శిబిరం నుంచి వివరణ వచ్చింది. ఫీల్డింగ్ చేస్తుండగా జాక్ లీచ్ మోకాలికి గాయం కావటంతోనే తొలి రెండు సెషన్లలో ఎక్కువగా బంతి అందుకోలేదని తెలిసింది.

స్కోరు వివరాలు

ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ : 246/10

భారత్ తొలి ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ (సి,బి) రూట్ **80**, రోహిత్ శర్మ (సి) స్టోక్స్ (బి) జాక్ లీచ్ **24**, శుభ్‌మన్ గిల్ (సి) డకెట్ (బి) హార్లీ **23**, కెఎల్ రాహుల్ (సి) రెహాన్ అహ్మద్ (బి) హార్లీ **86**, శ్రేయస్ అయ్యర్ (సి) హార్లీ (బి) రెహాన్ అహ్మద్ **35**, రవీంద్ర జడేజా బ్యాటింగ్ **81**, శ్రీకర్ భరత్ (ఎల్బీ) రూట్ **41**, రవిచంద్రన్ అశ్విన్ రనౌట్ **1**, అక్షర్ పటేల్ బ్యాటింగ్ **35**, ఎక్స్‌ట్రాలు : **15**, **మొత్తం : (110 ఓవర్లలో 7 వికెట్లకు) 421.**

వికెట్ల పతనం : 1-80, 2-123, 3-159, 4-223, 5-288, 6-356, 7-358.

బౌలింగ్ : మార్క్‌వుడ్ **13-0-43-0**, టామ్ హార్లీ **25-0-131-2**, జాక్ లీచ్ **25-6-54-1**, రెహాన్ అహ్మద్ **23-3-105-1**, జో రూట్ **24-2-77-2.**

తెలుగు చిత్ర పరిశ్రమకి చిరంజీవి మూడో కన్ను..

కథానాయకుడు, సమాజ సేవకుడు చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం విదితమే. ఆయనతో పాటు ఈ ఏడాది మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుని సైతం పద్మ విభూషణ్ వరించింది. ఈ ఇద్దరు పద్మ విభూషణులు శుక్రవారం ఆత్మీయంగా కలవడం విశేషం.
వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, 'తెలుగు చిత్ర పరిశ్రమకు ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు రెండు నేత్రాలు అయితే చిరంజీవి మూడో నేత్రం. ఆయన త్రినేత్రుడు. చిరంజీవి పద్మ విభూషణ్‌కి పూర్తిగా అర్హులు. సరైన సమయంలో భారత ప్రభుత్వం ఆయనకు సముచిత గౌరవం ఇచ్చింది' అని అన్నారు. 'చాలా విషయాల్లో నేను వెంకయ్య నాయుడుని స్ఫూర్తిగా తీసుకుంటా. ఆయన్ను పద్మ విభూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం సత్కరించడం, గౌరవించడం నాకు చాలా సంతోషంగా ఉంది' అని అన్నారు.



వెంకయ్యనాయుడు, చిరంజీవి

ఈ పురస్కారాన్ని ఊహించలేదు : చిరు

శుక్రవారం చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. జెండా వందనం చేసిన అనంతరం చిరంజీవి మాట్లాడుతూ, 'ఈ రిపబ్లిక్ డే నా వరకు ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. అందుకు కారణం.. నా 45 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో నేను ఈ సినీ కళామతల్లికి సేవ చేసుకున్నాను. అలాగే కళాకారులకు సామాజిక బాధ్యత కూడా ఉంది అనేదాన్ని నా బాధ్యతగా భావించాను. నేను చేసిన ఈ సేవలను గుర్తించి 2006లో నాకు పద్మ భూషణ్ అవార్డునిచ్చారు. అదే చాలా ఎక్కువ ప్రోత్సాహానిచ్చింది. అయితే పద్మవిభూషణ్ అవార్డును నేను ఊహించలేదు. 2024లో నా కళ, సామాజిక సేవలను గుర్తించి పద్మవిభూషణ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించటం అనేది ఎంతో సంతోషాన్నిస్తుంది. అభిమానుల ప్రోత్సాహం ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు.
దేశ వ్యాప్తంగా సినిమా రంగానికి సంబంధించి చిరంజీవితోపాటు అలనాటి మేటి నటి వైజయంతి మాలకు పద్మవిభూషణ్ లభించగా, నటుడు విజయకాంత్‌కు మారణానంతరం పద్మ భూషణ్ వరించడం విశేషం. అలాగే బాలీవుడ్ స్టార్ మిథున్ చక్రవర్తికి పద్మభూషణ్, నేపథ్య గాయని ఉషా ఉతుప్‌కి కూడా పద్మ భూషణ్ పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.





విజయకాంత్, వైజయంతి మాల





మిథున్ చక్రవర్తి, ఉషా ఉతుఫ్

నవచిత్రం

డబుల్ ధమాకా..



రవితేజ

ఈగల్

రవితేజ, కార్తీక్ ఘట్టమనేని కాంబినేషన్‌లో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 9న రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. రవితేజ పుట్టినరోజు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా మేకర్స్ రాకింగ్ నెంబర్ 'ఈగల్స్ ఆన్ హిజ్ వే'ను విడుదల చేశారు.దావ్ జాంద్ స్కోర్ చేసిన ఈ పాట రవితేజ పోషించిన సహదేవ్ అకా ఈగల్ పాత్ర తాలూకా వైల్డ్ నేచర్‌ని తెలియజేస్తుంది. ఈ ఎలక్ట్రిఫైయింగ్ ట్రాక్‌లో ఇంగ్లీష్ లిరిక్స్ రాసిన జార్జినా మాథ్యూ, స్వయంగా వోకల్స్‌ని కూడా అందించారు. ఈ థీమ్ నెంబర్ ఈగిల్‌కి తగిన ఎలివేషన్‌లను ఇచ్చింది. విజువల్స్ రవితేజని కిల్లర్ అవతార్‌లో చూపిస్తున్నాయి. ఒరిజినల్ విజువల్స్‌తో సినిమాలో ఈ పాటను చూసినప్పుడు ఇంపాక్ట్ మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ సినిమాలో రవితేజ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తుండగా, కావ్య థాపర్ మరో కథానాయిక. టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.




మిస్టర్ బచ్చన్

శుక్రవారం గణతంత్ర దినోత్సవంతో పాటు రవితేజ పుట్టినరోజు. ఈ ప్రత్యేక సందర్భంలో రవితేజగా కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఈ సినిమా నుంచి రవితేజను వింటేజ్ మాస్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ యాక్షన్ సీక్వెన్స్‌లో గూండాలు నేలపై పడివుండటం మనం చూడవచ్చు. రవితేజ తదితరులు పాల్గొంటున్న కొత్త షెడ్యూల్ కరైకూడిలో జరుగుతోంది. నామ్‌తో సునా హోగా అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. పనోరమా స్టూడియోస్, టి-సిరీస్ సంయుక్తం ప్రజెంట్ చేస్తున్నాయి.

ఎఫ్‌ఎన్‌సీసీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక



ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ (ఎఫ్‌ఎన్‌సీసీ)లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుక ఆద్యంతం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎఫ్‌ఎన్‌సీసీ ప్రెసిడెంట్ జి.ఆదిశేషగిరి రావు జెండా ఆవిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎఫ్‌ఎన్‌సీసీ దేశంలోనే ఒక ప్రతిష్టాత్మకమైన క్లబ్‌గా దినదినాభివృద్ధి చెందుతున్నట్లు కొనియాడారు. సెక్రటరీ ముళ్ళపూడి మోహన్, వైస్ ప్రెసిడెంట్ టి.రంగారావు, కమిటీ మెంబర్ కాజా సూర్యనారాయణ, ఫార్మర్ ప్రెసిడెంట్ డాక్టర్ కేఎల్ నారాయణ, ఫార్మర్ సెక్రెటరీ సోమరాజు, ఫార్మర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్ రావు రిపబ్లిక్ డేని పురస్కరించుకుని తమ సందేశాలను అందించారు.
అలాగే భారత మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ఎం. వెంకయ్య నాయుడుకి పద్మ విభూషణ్ వచ్చిన సందర్భంగా ఎఫ్‌ఎన్‌సీసీ ప్రెసిడెంట్ జి.ఆదిశేషగిరిరావు, వైస్ ప్రెసిడెంట్ టి.రంగారావు, సెక్రటరీ ముళ్ళపూడి మోహన్, జాయింట్ సెక్రెటరీ వి.వి.ఎస్.ఎస్.పెద్దిరాజు, ట్రెజరర్ బి. రాజశేఖర్ రెడ్డి, కమిటీ మెంబర్స్ కాజా సూర్యనారాయణ, జే. బాలరాజు, ఏ. గోపాలరావు వెంకయ్య నాయుడుని కలిసి అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



నితిన్

రాబిన్‌హుడ్‌గా నితిన్

నితిన్, వెంకీ కుడుముల, మైత్రీ మూవీ మేకర్స్ కాంబోలో భారీ స్థాయిలో రూపొందిస్తున్న ప్రాజెక్ట్ కోసం రెండోసారి చేతులు కలిపారు. బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ అనౌన్స్ మెంట్ రోజునుంచే అందరి దృష్టిని ఆకర్షించింది. రిపబ్లిక్ డే సందర్భంగా టైటిల్ రివీల్ గ్లింప్స్‌ని మేకర్స్ విడుదల చేశారు.
ఈ చిత్రానికి 'రాబిన్‌హుడ్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఇండియన్స్ అందరినీ తన సోదరులు, సోదరీమణులుగా భావించి, వారి నుండి డబ్బు దొంగిలించడానికి తనకు అన్ని హక్కులు ఉన్నాయని చెప్పే నితిన్ పాత్రను పరిచయం చేస్తూ రివిల్ చేసిన టైటిల్ గ్లింప్స్ చాలా ఆసక్తికరంగా ఉంది. 'డబ్బు చాలా చెడ్డది... రూపాయి రూపాయి నువ్ ఏం చేస్తావ్ అంటే... అన్నదమ్ముల మధ్య అక్క చెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతాను అంటది.. అన్నట్టే చేసింది... దేశం అంతా కుటుంబం నాది... ఆస్తులు న్నోళ్లంతా నా అన్నదమ్ములు... ఆభరణాలేసుకున్నోళ్లంతా నా అక్క చెల్లెళ్ళు...అవసరం కొద్ది వాళ్ళ జేబుల్లో చేతులు పెడితే... ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు... అయినా నేను హర్ట్ అవ్వలేదు... ఎందుకంటే అయినవాళ్ల దగ్గర డబ్బులు తీయడం నా హక్కు...మై బేసిక్ రైట్. బికాజ్ ఇండియా ఈజ్ మై కంట్రీ. ఆల్ ఇండియన్స్ ఆర్ మై బ్రదర్స్ అండ్ సిస్టర్స్' ఈ హ్యూమర్స్ డైలాగ్‌తో నితిన్ తనను తాను పరిచయం చేసుకోవడం చాలా ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. దర్శకుడు వెంకీ కుడుముల సీరియస్ సన్నివేశాన్ని తనదైన శైలిలో వినోదాత్మకంగా చిత్రీకరించారు. కాన్సెప్ట్ వీడియో ఖచ్చితంగా ఒక యూనిక్ ఆలోచన. నితిన్‌ను సరికొత్త పాత్రలో ప్రజెంట్ చేశారు. నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ నటీనటులు, అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్

సిద్ధు జొన్నలగడ్డ "డిజె టిల్లు" సినిమాతో 'టిల్లు'గా ప్రేక్షకులపై పెద్ద ప్రభావాన్ని చూపారు. బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతగానో అలరించి, కల్ట్ బ్లాక్‌బస్టర్‌గా టాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందింది.
ఈ సినిమా సీక్వెల్ ప్రకటన వచ్చినప్పటి నుండి 'టిల్లు స్క్వేర్' సీక్వెల్‌లో సిద్ధు జొన్నలగడ్డను మరోసారి బిగ్ స్క్రీన్‌పై 'టిల్లు'గా చూడటానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.
ఈ విషయాన్ని రుజువు చేస్తూ, టిల్ స్క్వేర్ కోసం రామ్ మిరియాల స్వరపరిచిన ఆల్బమ్‌లోని 'టికెట్టే కొనకుండా', 'రాధిక' వంటి పాటలు ఇప్పటికే వైరల్ చార్ట్‌బస్టర్‌లుగా మారాయి. కొన్ని అనుకోని పరిస్థితుల కారణంగా ఫిబ్రవరి 9న అనుకున్న విడుదలను వాయిదా వేయవలసి వచ్చింది. ఇప్పుడు మేకర్స్ వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని ఈ చిత్రాన్ని మార్చి 29న విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ సినిమా అభిమానులను మాత్రమే కాకుండా అందరి ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకాన్ని మేకర్స్ వ్యక్తం చేశారు. 'టిల్లు ఫ్రాంచైజీ' నుంచి వస్తున్న మరో మెమరబుల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుందని, ఈ మూవీలో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాలో సిద్ధు, అనుపమాల కెమిస్ట్రీ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తుందని చిత్ర బృందం సైతం అంటోంది. ఈ చిత్రానికి మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తుండగా, సాయి ప్రకాష్ ఉమ్మడిసింగు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎడిటర్ నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటింగ్ చేస్తున్నారు.



అనుపమా పరమేశ్వరన్, సిద్ధు జొన్నలగడ్డ

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.